RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:118 హైదరాబాద్, ఆదివారం, 3 నవంబర్ 2024 పేజీలు: 12 వెల: 1.00

## ఏ భాజపా పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు..

# మోదీ విమర్శలకు రేవంత్ రిప్లై

హైదరాబాద్: ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు. "అధికారంలోకి వచ్చిన 2 రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల నదుపాయాన్ని అమల్లోకి తీసుకొచ్చాం. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు రూ.3433 కోట్లు ఆదా అయింది. ఏడాది కాకముందే దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ అమలు చేశాం. 22 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. ఇందులో భాగంగా కేవలం 25 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు జమ చేశాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాం.

భాజపా పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ ధరలు అధికంగా ఉన్నాయి. తెలంగాణలో రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఇప్పటివరకు 43 లక్షల మందికి సిలిండర్ పథకం ద్వారా లబ్ధి చేకూరింది. అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం. గ్రూప్స్ పరీక్షలను రెగ్యులర్‌గా నిర్వహిస్తున్నాం. 11 నెలల్లోనే 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపట్టాం. నియామకాల్లో ఏ భాజపా పాలిత రాష్ట్రంతో పోల్చినా మాదే రికార్డు. హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. మూసీ పునరుజ్జీవానికి నడుం బిగించాం. కబ్జాకు గురైన నీటి వనరులను సంరక్షిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ కోసం మాస్టర్ ప్లాన్ ఖరారు చేస్తున్నాం. స్కిల్ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నాం." అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

అసలేం జరిగిందంటే..

ఆర్థికంగా ఆచరణ సాధ్యమైన హామీలు మాత్రమే ఇవ్వాలని తమ పార్టీ నాయకులకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించిన నేపథ్యంలో ప్రధాని మోదీ తనదైన శైలిలో స్పందించారు. బూటకపు హామీలతో కాంగ్రెస్ చాలాచోట్ల ప్రజల ముందు దోషిగా నిలబడిందని, అందుకే వాస్తవాలను ఆ పార్టీ ఇపుడిపుడే గ్రహిస్తోందని శుక్రవారం ప్రధాని వరుస ట్వీట్లతో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణల్లో అభివృద్ధి కుంటుపడి, ఆర్థిక పరిస్థితి దిగజారిందని ప్రధాని విమర్శించారు. అంతర్గత రాజకీయాలు, దోపిడీలో బిజీగా ఉన్న కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే



అమలులో ఉన్న పథకాలను సైతం ఉపసంహరించుకొంటున్నట్లు ఆరోపించారు. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదని, తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీ అమలు కోసం రైతులు ఎదురుచూస్తున్నారని మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఉత్తుత్తి హామీల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని కోరారు. ఈ విమర్శల నేపథ్యంలో శనివారం తాజాగా రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

## మళ్లీ పేట్రేగిన కెనడా..

# తీవ్రంగా ఖండించిన భారత్

దిల్లీ: భారత్‌తో దౌత్యసంబంధాలు క్షీణిస్తున్నా కెనడా వైఖరి మారడం లేదు. మరోసారి పేట్రేగిపోయింది. ఆ దేశ మంత్రి ఒకరు కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అసంబద్ధ ఆరోపణలు చేశారు. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించి తీవ్ర నిరసన వ్యక్తంచేసింది. కెనడాలో ఖలిస్థానీ సానుభూతిపరులపై దాడుల వెనక భారత పాత్ర ఉందంటూ ఆ దేశ మంత్రి ఒకరు ఆరోపణలు చేశారు. అవి అసంబద్ధమైనవని, నిరాధారమైనవని భారత్ కొట్టిపారేసింది.

"ఈ వ్యవహారంలో కెనడా అధికారికి సమన్లు జారీ చేశాం. ఇటీవల అట్టావాలో పబ్లిక్ సేఫ్టీ అండ్ నేషనల్ సెక్యూరిటీకి సంబంధించిన స్టాండింగ్ కమిటీ ముందు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై కెనడా డిప్యూటీ మంత్రి డేవిడ్ మోరిసన్ నిరాధారణమైన ఆరోపణలు చేశారు. దానిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశాం. అలాంటి బాధ్యతారాహిత్యమైన ప్రవర్తన దౌత్యపరమైన సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది" అని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. ఇదిలా ఉంటే.. మోరిసన్ వ్యాఖ్యలపై అమెరికా స్పందించింది. ఆ ఆరోపణలు ఆందోళనకరమని, దీనిపై తాము కెనడా ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపింది.

ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గతేడాది



చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవల నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సంజయ్ వర్మ సహా ఆ దేశంలోని మన దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించింది. అదే సమయంలో దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించిన విషయం తెలిసిందే.

## అనంతనాగ్ ఎన్‌కౌంటర్‌లో

# ఇద్దరు ఉగ్రవాదుల కాల్చివేత

అనంతనాగ్: ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్‌లో భాగంగా అనంతనాగ్ లోని లార్నూ ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులను బలగాలు శనివారంనాడు మట్టుబెట్టాయి. అనంతనాగ్ ఆర్మీ జవాన్ హిలాల్ అహ్మద్ భట్ హత్య ఘటనలో ఈ ఇద్దరు ఉగ్రవాదులకు ప్రమేయం ఉన్నట్టు గుర్తించారు. భట్ గత అక్టోబర్ మొదటి వారంలో అపహరణకు గరయ్యాడు. ఆ తర్వాత బుల్లెట్లతో ఛిద్రమైన అతని మృతదేహాన్ని బలగాలు కనుగొన్నాయి.



కాగా, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన గాలింపు చర్యల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్టు ఇండియన్ ఆర్మీ ధ్రువీకరించింది. హల్కాన్ గలిలో ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందడంతో బలగాలు గాలింపు ముమ్మరం చేశాయని, ఇది గమనించిన ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో బలగాలు తీవ్రంగా ప్రతిఘటించాయని తెలిపింది. ఇద్దరు ఉగ్రవాదులను సమర్ధవంతంగా మన బలగాలు మట్టుబెట్టాయని, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని వివరించింది. కాల్పుల్లో హతమైన ఉగ్రవాదుల్లో ఒకరిని విదేశీయుడిగా, ఒకరిని స్థానికుడిగా గుర్తించినట్టు అధికారులు తెలిపారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నాయనే దానిని ఇంకా నిర్ధారించాల్సి ఉందని చెప్పారు.

అనంతనాగ్‌లో ఎన్‌కౌంటర్ జరిగిన గంట తరువాత శ్రీనగర్ సిటీలోనూ అదే తరహా ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బలగాల ఉచ్చులో ఇద్దరు ఉగ్రవాదులు చిక్కుకున్నట్టు తాజా సమాచారం. శ్రీనగర్‌లో గత 30 నెలల తర్వాత ఎన్‌కౌంటర్ ఘటన చోటుచేసుకోడవం ఇదే మొదటిసారి. చివరిసారిగా 2022 ఏప్రిల్‌లో బిషంబర్ నగర్ ఏరియాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను బలగాలు మట్టుబెట్టాయి.

## ఉగ్రవాదులకు సరిగ్గా బదులిస్తాం:

# రాజ్‌నాథ్ సింగ్



లఖ్‌నవూ: జమ్మూకశ్మీర్ లో వరుస ఉగ్ర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. జమ్మూకశ్మీర్‌లో ఇలాంటి దాడులు దురదృష్టకరమని అన్నారు. ఉగ్రవాదులకు దీటైన బదులు ఇస్తామని హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

"జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు నిజంగా దురదృష్టకరం. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఈ దాడులు తగ్గుముఖం పట్టాయి. స్థానికంగా భద్రతాపరంగా ఎటువంటి లోపాలు లేవు. మన భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్ వేగంగా అభివృద్ధి చేందుతోంది. అతి త్వరలోనే అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయి. ఉగ్రవాదులకు మన సైన్యం తగిన బుద్ధి చెబుతోంది. ఇప్పటివరకు ఎందరో ఉగ్రవాదులను మట్టుపెట్టాం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

కాగా.. నేటి తెల్లవారుజామున బందిపోరా జిల్లాలో ఉగ్రవాదులు, భారత సైన్యానికి మధ్య ఎదురుకాల్పులు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అంతకుముందు.. అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనం (%ూతీఎఎ జవష్ట్రఅఎశ్రీవ%)పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇటీవల కాలంలో వరుసగా జరుగుతోన్న ఈ ఘటనలపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది.

## బీఆర్ఎస్ పరీక్షలు నిర్వహిస్తే.. 50వేల ఉద్యోగాలు

# ఇచ్చామంటూ డబ్బా కొట్టుకుంటున్నారు : హరీశ్‌రావు

రేవంత్‌రెడ్డి సర్కారుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల అమలులో రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ గత తొమ్మిదేళ్లలో 1,16,000 పోస్టులు భర్తీ చేసిందన్నారు. నియామకాలపై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. 50వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ డబ్బా కొట్టుకుంటున్నారని.. ఈ ఉద్యోగాలు గత ప్రభుత్వంలోనే నోటిఫై చేసి పరీక్షలు నిర్వహించామన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి పూర్తి చేసినవేనన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామకపత్రాలు ఇచ్చి తాము ఇచ్చినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. మొదటి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి హామీ ఇచ్చారని.. ఈ రోజుకు పదిశాతం కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు. 2023 డిసెంబర్ 9 నాటికి రుణమాఫీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా అర్హులైన రైతుల్లో సగానికిపైగా ఇంకా వేచి చూడాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు.

రూ.4వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి.. 11 నెలలయినా అమలు చేయలేదన్నారు. ప్రతి మహిళకు నెలా రూ.2500 ఇస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఆచరణలోకి రాలేదన్నారు. ప్రతి విద్యార్థికి రూ.5లక్షలతో విద్యా భరోసా కార్డు ఇస్తామన్న హామీ ఇంకా ప్రారంభం కాలేదని గుర్తు చేశారు. ప్రతి పంటకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి సన్న రకాలకు మాత్రమే పరిమితం చేశారన్నారు. కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం హామీ ఊసేలేదని.. మహిళా విద్యార్థులకు ఎలక్ట్రికల్ వాహనాల హామీ గుర్తు కూడా లేదన్నారు.

## మెట్రో రెండో దశ పనులకు గ్రీన్ సిగ్నల్..

# పరిపాలనా అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం..

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు మార్గం సుగమమైంది. రెండో దశ నిర్మాణానికి రాష్ట్రం ప్రభుత్వం పరిపాలనా అనుమతులను జారీ చేసింది. ఈ రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణ పనులు చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవోను జారీ చేసింది. మెట్రో రెండో దశకు అంచనా వ్యయం రూ. 24,269 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 7, 313 కోట్లు. హైదరాబాద్ మెట్రో మొదటి దశలో మూడు కారిడార్లలో కలుపుకుని మొత్తం 69 కిలోమీటర్ల మేర నిర్మాణం జరిగింది. మొదటి దశ ప్రాజెక్టుకు రూ. 22 వేల కోట్లు ఖర్చైంది.

హైదరాబాద్ మెట్రో ద్వారా ప్రస్తుతం రోజుకు దాదాపు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెండో దశ కూడా అందుబాటులోకి వస్తే రోజుకు మరో 8 లక్షల మంది మెట్రోలో ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రెండో దశ నిర్మాణ పనులు అయిదు కారిడార్లలో మొత్తం 76.4 కిలో మీటర్ల మేర జరగనున్నాయి. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాటు పీపీపీ విధానంలో మెట్రో రెండో దశ



పనులు జరగబోతున్నాయి. ఈ భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 శాతం అంటే రూ. 7, 313 కోట్లు. కేంద్ర ప్రభుత్వం వాటు 18 శాతం అంటే 4,230 కోట్లు. మిగిలిన 52 శాతం నిధులను రుణాలతో పాటు పీపీపీ విధానంలో సమకూర్చుతారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## ఏడాది ముందే తమిళ సినిమా...

తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ వారసుడిగా.. ఉదయనిధి స్టాలిన్ డిప్యూటీ సీఎంగా ప్రమోట్ కావడం అధికార పార్టీలో వారసత్వ రాజకీయాలను స్పష్టం చేశాయి. ఇక, తమ తాత, తండ్రిలా డీఎంకే సారథిగా.. పెరియార్ రాజకీయాలకు నిజమైన నీలి వారసుడిని అని నిరూపించుకోడానికి ఉదయనిధి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే, సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారు.ద్రవిడ ఓటర్ల పునాదిని మరింత బలంగా ఏకీకృతం చేయడానికి కూడా ప్రయత్నిస్తున్నారు. సరిగ్గా ఈ సమయంలోనే.. విజయ్ తన పొలిటికల్ అస్త్రాన్ని ఉదయనిధిపై గురిపెట్టాడు. అవినీతి, వంశపారపర్య రాజకీయాలను పెంచి పోషిస్తున్న డీఎంకే పార్టీనే తమ టివికె పార్టీకి రాజకీయ శత్రువు అని విజయ్ కచ్చితంగా చెప్పాశారు. అయితే, పెరియార్ మూలాల నుండే పుట్టిన మరో పార్టీ, ఏఐఏడీఎంకేపైన మాత్రం మౌనం వహించారు. అధికారంలో లేదనో.. ఇకపై, అధికారంలోకి రాదనో కానీ, విజయ్ దాని ఊసే ఎత్తలేదు. తాను ఎంచుకున్న రాజకీయ ఎత్తుగడలో ప్రత్యర్థి ఉదయనిధే అన్నట్లు మాట్లాడారు.ప్రస్తుతం, ఎడప్పాడి పళనిస్వామి సారథ్యంలో ఉన్న ఏఐఏడీఎంకే బలం చిన్న చిన్నగా సన్నగిల్లుతోంది. జయలలితా మరణం తర్వాత ఆ పార్టీ తమిళనాడులో శక్తిని కోల్పోయింది. ఒకప్పుడు ఎదురులేకుండా వెలిగిన పార్టీ కావడం వల్ల అక్కడక్కడా ఉనికి మిగిలుంది. 2024 లోకసభ ఎన్నికల్లో ఈ పార్టీకి వచ్చిన ఓట్లు కేవలం 23% శాతం. ఒక విధంగా, ఫర్వాలేదు అనుకునేంత ఓట్లు సంపాదించుకున్నా ప్రస్తుతం ఆ పార్టీ దాదాపు ఖాళీ అవుతున్నట్లే కనిపిస్తుంది. అయితే, ఏఐఏడీఎంకేకు కచ్చితంగా నమ్మకమైన ఓటర్లు ఉన్నారనడంలో సందేహం లేదు. అందుకే, విజయ్ ఆ పార్టీని టచ్ చేయలేదు.ఏఐఏడిఎంకె పార్టీపై దాడి చేయకపోవడం వల్ల చీలిపోయిన ఎఐఎడిఎంకె అనుకూల ఓట్లను.. అలాగే, పెరియార్‌ను వ్యతిరేకిండంతో వచ్చిన మత అనుకూల ఓటర్ల సమూహాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి విజయ్ ప్రయత్నించాడు. తమిళనాడు ఓట్ షేర్లను చూస్తే.. డిఎంకె, ఎఐఎడిఎంకెలకు సంబంధం లేకుండా ఉన్న ఓటు బ్యాంక్ 40% ఉంది. దీని కోసం చిన్నచిన్న పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఈ ఓటర్లను ఏ పార్టీ ఆకర్షించలేకపోతుంది. కాబట్టి, సరికొత్త ఎత్తుగడతో ఈ ఓట్లను విజయ్ ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.ఇక, పెరియార్ సిద్ధాంతాలకు అనుకూలమైన డిఎంకెలో? ఎక్కువగా నాస్తికవాదులు, బ్రాహ్మణిజానికి వ్యతిరేకులు ఉన్నారు. అయితే, తమిళనాడులో చెప్పుకోదగ్గ ఓట్ల శాతం ఉన్న మరే ఇతర పార్టీ అలా లేదు. ఒక విధంగా, డిఎంకెలో కూడా బయటకి చెప్పకుండా పెరియార్ సిద్ధాంతాలను వ్యతిరేకించేవారు కూడా లేకపోలేదు. సరిగ్గా, ఈ పరిస్థితినే విజయ్ క్యాష్ చేసుకోడానికి ప్రయత్నిస్తున్నారు. అలాగని విజయ్ పెరియార్‌కు పూర్తి వ్యతిరేకి కాదు. విజయ్ పెరియార్‌ను ఆదర్శంగా తీసుకున్నట్లు తన మొదటి రాజకీయ గర్జన సభ ఎంట్రీ కటౌట్‌లోనే స్పష్టం చేశారు.అయినప్పటికీ, నాస్తికత్వం, బ్రాహ్మణ వ్యతిరేకత నుండి దూరంగా ఉన్నట్లు కూడా విజయ్ సంకేతాలు పంపారు. పార్టీ సిద్ధాంతానికి అనుగుణంగా ఉదయనిధి, మత వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తుంటే.. విజయ్ సంఘ సంస్కర్తగా ఉన్న పెరియార్‌ను మాత్రమే స్వీకరిస్తానని చెబుతున్నారు. దీనితో తన రాజకీయాల పరిధిని పెంచుకుంటున్నారు. తమిళ స్టార్ హీరోగా విజయ్‌కి ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌లో ఈ ప్రభావం ఉండకుండా కూడా జాగ్రత్త పడుతున్నారు. అందుకే, ద్రావిడ రాజకీయాల గమనాన్ని నిర్వచించడంలో కొత్త వైఖరిని చూపిస్తున్నాడు.అయితే, ఉదయనిధి తమిళనాడు ఉప ముఖ్యమంత్రి అయిన సమయంలోనే.. తన మొదటి రాజకీయ సినిమాను విజయ్ రిలీజ్ చేశారు. తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించి, సంచలనం రేపాడు. రజనీకాంత్, కమల్ హాసన్‌లా కాకుండా.. ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి, విజయకాంత్ లాగా.. విజయ్ తమిళ రాజకీయాల్లో ఒక ఒరవడిలా బలమైన పునాదితో వచ్చారు. 'విజయ్‌మక్కల్ ఇయక్కమ్' అనే తన అభిమానుల పార్టీ ఇప్పటికే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి సంచలన విజయం సాధించింది.అందుకే, తమిళనాడు రాజకీయాల్లో విజయ్‌కి డీఎంకే అతిపెద్ద ప్రత్యర్థిగా మారింది. అయితే, అట్టడుగు స్థాయిలో ప్రజలతో మమేకమయ్యేలా ఉదయనిధి స్టాలిన్‌కి అట్టడుగున సంస్థాగత నిర్మాణం ఉంది. కానీ, విజయ్ ఆ స్థాయిలో వ్యవస్థను రూపొందించుకోవడం అంత సులువు కాదు. సినిమా డైలాగులకు ఏ మాత్రం తగ్గని మాస్ స్పీచ్ ఇచ్చినప్పటికీ.. తమిళనాడు నిర్మించుకున్న ద్రవిడ పునాదులపై నిలబడిన జనాన్ని గెలిపించడంలో విజయ్ ఇంతగా రాణించలేదన్నది కొందరు నిపుణులు అంటున్న మాట. విజయ్ పొలిటికల్ డైలాగుల ప్రభావం కన్నా.. విజయ్ వేసిన పొలిటికల్ ప్లాన్ చాలా సమర్థవంతంగా ఉందనడంలో సందేహం లేదు. రాజకీయాల్లోకి అడుగు పెట్టకముందే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో గ్రౌండ్‌వర్క్‌ను పూర్తి చేసిన 'విజయ్‌మక్కల్ ఇయక్కమ్' బలం కావాల్సినంత కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఇక, తమిళనాడులో సినిమాలకు, రాజకీయాలకు మధ్య విడదీయరాని సంబంధం గట్టిగా పెనవేసుకోని ఉంది. అందుకే, విజయ్ ఇచ్చిన సూచనలు, ప్లాన్ చేసిన నేపథ్యం, ప్రస్తుత ఒరవడి ఈసారి తళపతి విజయ్‌కి సీఎం ట్యాగ్ ఇస్తాయేమో చూడాలి. అయితే, అసెంబ్లీ ఎన్నికలకు మరో ఏడాదికి పైగా సమయం ఉంది కాబట్టి, విజయ్ తన పార్టీని ఎలా రెడీ చేస్తాడన్నది తెలియాలి. ఏది ఏమైనప్పటికీ? తమిళనాడులో మరోసారి ఇద్దరి కథానాయకులతో నడిచే మాస్ మ్యాట్నీ షో తప్పదు.

# ఫ్రీ బస్సుపై పునరాలోచన

తిరుపతి, నవంబర్ 2, ఉచిత బస్సు ప్రయాణంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరాలోచనలో పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్ లో ఉండే ఏ మహిళకైనా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తామని




చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ఎన్నికల హామీని ఇప్పటి వరకూ అమలు చేయలేదు. అందుకు కారణాలు కూడా అనేకం ఉన్నాయి. ఎన్నికల సమయంలో చెప్పారు కానీ, తర్వాత ఆ పథకం అమలులో అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్న రెండు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలో అధ్యయనం చేసి వచ్చిన అధికారులు అందులో లోటుపాట్లను కూడా చంద్రబాబుకు వివరించినట్లు తెలిసింది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా కనిపిస్తుందని అధ్యయనంలో వెల్లడయిందని తెలిసింది. అందువల్లనే ఈ పథకం అమలు చేయకుండా చంద్రబాబు ఎప్పటికప్పుడు వాయిదా వేస్తున్నట్లు పార్టీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ఆటో డ్రైవర్ల నుంచి నిరసనలు వస్తాయని భావించడంతో పాటు సరిపడా ఆర్టీసీ బస్సులు లేకుండా ఈ ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందుబాటులోకి తెస్తే నగుబాటుకు గురవుతామని ఆయన పునరాలోచనలో పడినట్లు తెలిసింది. ఇప్పుడున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో కొత్త ఆర్టీసీ బస్సులను కొనలేని స్థితి. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాల్సి ఉంటుంది. ఇక విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి నగరాల్లో కూడా సిటీ బస్సుల సంఖ్యను కూడా పెంచాల్సి ఉంటుందిఇప్పటికే తెలంగాణలో ఉచిత బస్సు ప్రయాణంతో పురుషుల్లో ఒకింత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. వారికి ఆర్టీసీ బస్సుల్లో చోటు కూడా దక్కడం లేదు. మహిళలు ఉచితం కావడంతో రాష్ట్రమంతటా ప్రయాణిస్తుండటంతో పురుషులు సీట్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం నెలకు నాలుగు వందల కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. నెలకు ఈ నాలుగు వందల కోట్ల రూపాయలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి వస్తుంది. అదనపు బస్సులు కొనుగోలు చేసినా ఫలితం ఉండటం లేదు. పురుషులు ఆర్డినరీ సర్వీసుల్లో వెళ్లడం మానుకుని ఇక ఉచితం లేని బస్సుల్లో మాత్రమే కొంత అదనంగా డబ్బు చెల్లించి ప్రయాణం చేయాల్సి వస్తుంది.మరోవైపు కర్ణాటక రాష్ట్రంలోనూ మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై అక్కడి ప్రభుత్వం పునరాలోచనలో పడింది. అయితే ఈ పథకాన్ని కొనసాగిస్తామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పినప్పటికీ ఖజానాకు భారంగా మారిందని ఎక్కువ మంది కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చే అవకాశం ఇప్పట్లో కనిపించడం లేదు. అంతా సెట్ అయిన తర్వాత, ఖజానా కొంత కుదురుపడిన తర్వాత ఈ పథకం గ్రౌండ్ చేయాలని చంద్రబాబు ఆలోచిస్తున్నారని సమాచారం. అప్పటి వరకూ హోల్డాన్ లో ఈ ప్రతిపాదనను పెట్టారన్న టాక్ బలంగా వినిపిస్తుంది. సో.. ఏపీ మహిళలకు ఇది బ్యాడ్ న్యూస్ అని చెప్పాలి.

==============================

# ఎన్వీ రమణకు కీలక పదవి....

విజయవాడ, నవంబర్ 2, (న

టీటీడీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి అనూహ్య వ్యక్తికి ఇస్తారని ప్రచారం జరిగింది. తెరపైకి రకరకాల వ్యక్తుల పేర్లు వచ్చాయి. టీటీడీ లడ్డు వివాదం నేపథ్యంలో.. రాజకీయ ముద్ర లేనటువంటి వ్యక్తికి ఆ పదవి ఇస్తారని తెగ ప్రచారం నడిచింది. ముఖ్యంగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ పేరు జోరుగా వినిపించింది.రాష్ట్రం నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎంపికయ్యారు ఎన్వి రమణ. కొద్ది రోజుల కిందటే ఆయన పదవీ విరమణ చేశారు. ఏపీ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టితో ఉండేవారు. పైగా చంద్రబాబు కు అత్యంత సన్నిహితుడు కూడా. చంద్రబాబు విజన్ అంటే ఎన్వి రమణకు ఎంతో ఇష్టం. తిరుమల లడ్డు వివాదం నేపథ్యంలో మాజీ న్యాయ కోవిదుడు అయిన.. ఎన్వి రమణకు టీటీడీ అధ్యక్ష పీఠం ఇస్తే మంచి సంప్రదాయానికి తెర తీసినట్టు అవుతుందని విశ్లేషణలు వచ్చాయి.ఆయన తప్పకుండా పదవి తీసుకుంటారని ప్రచారం కూడా జరిగింది. కూటమి ప్రభుత్వం ఆయనను సంప్రదించినట్లు కూడా టాక్ నడిచింది. కానీ అనూహ్యంగా 24 మంది సభ్యులతో కూడిన టిటిడి ట్రస్ట్ బోర్డును ప్రకటించింది కూటమి ప్రభుత్వం. చైర్మన్ గా టీవీ5 అధినేత బిఆర్ నాయుడు పేరును ఖరారు చేసింది. ఎక్కడ ఎన్వి రమణ పేరు వినిపించలేదు. అయితే టీటీడీ కంటే ప్రతిష్టాత్మకమైన ఓ పదవి ఎన్వి రమణకు వరించబోతుందని కొత్త టాక్ ప్రారంభం అయ్యింది.పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీని అగ్రభాగంలో నిలపాలన్నది చంద్రబాబు లక్ష్యం. దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టాలని చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలిని కీలకంగా భావిస్తున్నారు. దానికి చైర్మన్ గా ఎన్వి రమణను ప్రకటిస్తారని తెలుస్తోంది. ఏపీ ఈ ఆర్ సి చైర్మన్ హోదా అంటే క్యాబినెట్ తో సమానం. అటువంటి పదవిని ఎన్వి రమణకు ఇవ్వాలని చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. వైసీపీ హయాంలో ఏపీ ఈ ఆర్ సి చైర్మన్ గా



జస్టిస్ నాగార్జున రెడ్డి వ్యవహరించారు. ఈయన కూడా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. ఇటీవలే నాగార్జున రెడ్డి పదవీకాలం ముగిసింది. కొత్త వ్యక్తి నియామకం అనివార్యంగా మారింది. దానికి ఎన్వి రమణ పేరు బలంగా వినిపిస్తోందిఎన్వి రమణ చంద్రబాబుతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. ఒకానొక దశలో వారి మధ్య సంబంధాలే ఇబ్బందికరంగా మారాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎన్వి రమణ పేరు ఖరారు చేస్తూ కొలీజియం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో ఏపీ సీఎం గా ఉన్న జగన్ ఏకంగా ఎన్వి రమణ నియామకంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ లేఖ రాసినట్లు వార్తలు వచ్చాయి. కేవలం చంద్రబాబుకు సన్నిహితుడు కావడంతోనే అప్పట్లో జగన్ అలా వ్యవహరించినట్లు టాక్ నడిచింది. అందుకే టీటీడీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ విషయంలో కూటమి ప్రభుత్వం ఎన్వి రమణను సంప్రదించిందని.. కానీ ఆయన సున్నితంగా తిరస్కరించినట్లు ఒక రకమైన వార్త బయటకు వచ్చింది. అయితే ఇప్పుడు ఏపీ ఈ ఆర్ సి చైర్మన్ గా ఎన్వి రమణ బాధ్యతలు తీసుకుంటారా? పదవికి సమ్మతిస్తారా? లేదా? అన్నది చూడాలి.

## తిరుపతి జిల్లాలో గజరాజుల హల్ చల్

తిరుపతి

తిరుపతి జిల్లాలో గజరాజుల సంచారంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం రాత్రి చిన్నగొట్టిగల్లు మండలంలోకి 17 ఏనుగుల గుంపు ప్రవేశించింది. ఒక్కసారి ఏనుగుల గుంపు రావడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఏనుగులను అడవిలోకి మళ్లించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు

## హోంగార్డుల చలో హైదరాబాద్

### ఇందిరాపార్కు వద్ద నిరసన

### అందోళనను అడ్డుకునేందుకు అంక్షలు

### అయినా పోరాడుతాం: యూనియన్లు

హైదరాబాద్

తమ సమస్యల పరిష్కారం కోసం హోంగార్డులు ఆందోళనలకు సిద్ధమయ్యారు. డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్లోని ఇందిరాపార్క్ వద్ద నేడు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు సన్నద్ధమయ్యారు. ప్రతిపక్షంలో ఉండగా తమకు అనేక హామీలిచ్చి ఊరించిన కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక వినతి పత్రాలు కూడా తీసుకునేందుకు ముఖం చాటేస్తున్నారని మండిపడ్డారు. ఇతర ఉద్యోగ సంఘాలతో పాటు హోంగార్డులను కూడా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పిలిచి చర్చించాలని, తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్లో ఆందోళనలపై ఆంక్షలు ఉన్నా వెనక్కి తగ్గేది లేదని, శాంతియుతంగానే నిరసన తెలుపుతామని స్పష్టంచేశారు.

# 23వేల కోట్లకు చేరిన అప్పు

విజయవాడ, నవంబర్ 2,

రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమకూర్చే ప్రక్రియలో భాగంగా.. అప్పు కోసం ఆస్తులను ఇండెంట్ పెడుతుంది. ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ బాండ్లను కూటమి ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఇప్పటివరకు ఆరుసార్లు రూ. 20,000 కోట్ల అప్పు కోసం సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. తాజాగా ఈనెల 29న నిర్వహించిన సెక్యూరిటీస్ వేలంలో మరో రూ. 3,000 కోట్ల అప్పు కోసం ఇండెంట్ పెట్టింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈ–కుబేర్) వేలం వేసింది. కాంపిటీటివ్, నాన్ కాంపిటీటివ్ బిడ్స్ రూపంలో ఆర్‌బీఐ వాటిని విక్రయించింది.

జూన్ 11న రూ. 2,000 కోట్లు..

కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే జూన్ 11న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 2,000 కోట్ల (రూ. 500 కోట్లు, రూ. 500 కోట్లు, రూ. 1,000 కోట్లు) అప్పు కోసం ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ. 500 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్ల, రూ. 1,000 కోట్ల విలువ చేసే ఒక సెక్యూరిటీ బాండ్ రాష్ట్ర ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ. 500 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ. 500 కోట్ల బాండు 19 ఏళ్లు, రూ. 1,000 కోట్ల బాండ్ 21 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

జూన్ 25న రూ. 2,000 కోట్లు..

జూన్ 25న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 2,000 కోట్ల (ఒక్కొక్కటి రూ. 1,000 కోట్లు చొప్పున రెండు బాండ్లు) అప్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ. 1,000 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ. 1,000 కోట్ల బాండు 11 ఏళ్లు, రెండో రూ. 1,000 కోట్ల బాండు 20 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

జులై 2న రూ. 5,000 కోట్లు..

జులై 2న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 5,000 కోట్ల (ఒక్కొక్కటి రూ. 1,000 కోట్లు చొప్పున ఐదు బాండ్లు) అప్పు కోసం ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ. 1,000 కోట్ల విలువ చేసే ఐదు సెక్యూరిటీ బాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ. 1,000 కోట్ల బాండు 9 ఏళ్లు, రెండో రూ. 1,000 కోట్ల బాండు 12 ఏళ్లు, మూడు రూ. 1,000 కోట్ల బాండు17 ఏళ్లు, నాలుగో రూ. 1,000 కోట్ల బాండు 21 ఏళ్లు, ఐదో రూ. 1,000 కోట్ల బాండు 24 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

జులై 16న రూ. 2,000 కోట్లు..

జులై 16న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో రూ. 2,000 కోట్ల (ఒక్కొక్కటి రూ. 1,000 కోట్లు చొప్పున రెండు బాండ్లు) అప్పునకు ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ. 1,000 కోట్ల విలువ చేసే రెండు సెక్యూరిటీ బాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వేలానికి పెట్టింది. మొదటి రూ. 1,000 కోట్ల బాండు 16 ఏళ్లు, రెండో రూ. 1,000 కోట్ల బాండు 19 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

జులై 30న రూ. 3,000 కోట్లు..

జులై 30న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ. 1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ. 1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ. 1,000 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ. 1,000 కోట్ల బాండు 20 ఏళ్లు, మూడో రూ. 1,000 కోట్ల బాండు 25 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

ఆగస్టు 27న రూ. 3,000 కోట్లు..

ఆగస్టు 27న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ. 1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పునకు ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ. 1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ. 1,000 కోట్ల బాండు 12 ఏళ్లు, రెండో రూ. 1,000 కోట్ల బాండు 17 ఏళ్లు, మూడో రూ. 1,000 కోట్ల బాండు 22 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

అక్టోబర్ 1న రూ. 3,000 కోట్లు..

అక్టోబర్ 1న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ. 1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పు కోసం ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ. 1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ. 1,000 కోట్ల బాండు 14 ఏళ్లు, రెండో రూ. 1,000 కోట్ల బాండు 20 ఏళ్లు, మూడో రూ. 1,000 కోట్ల బాండు 24 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

అక్టోబర్ 29న రూ. 3,000 కోట్లు..

అక్టోబర్ 29న నిర్వహించిన స్టేట్ గవర్నమెంట్ సెక్యూరిటీస్ వేలంలో.. రూ. 3,000 కోట్ల (ఒక్కొక్కటి రూ. 1,000 కోట్లు చొప్పున మూడు బాండ్లు) అప్పునకు ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. ఇందులో రూ. 1,000 కోట్ల విలువ చేసే మూడు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. మొదటి రూ. 1,000 కోట్ల బాండు 15 ఏళ్లు, రెండో రూ. 1,000 కోట్ల బాండు 19 ఏళ్లు, మూడో రూ. 1,000 కోట్ల బాండు 23 ఏళ్ల కాల పరిమితి ఉంటుంది.

# కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధం

మహబూబ్ నగర్, నవంబర్ 2, (

తెలంగాణలో అతి పురాతన ఆలయాల్లో ఒకటిగా పేరుగాంచిన క్షేత్రం మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపురం సమీపంలో వెలసిన కురుమూర్తి దేవస్థానం. కురుమూర్తి క్షేత్రం పేదల తిరుపతిగా? స్వామివారు పేదల శ్రీవారిగా ప్రఖ్యాతి. ఇక్కడి ప్రకృతి, ఆహ్లాదకరమైన వాతావరణం తిరుమల తలపిస్తుంది. ఇక్కడ కూడా శ్రీవారు ఏడు కొండలను తన ఆవాసంగా మలుచుకున్నాడు. దేవరగట్టుపైనున్న కాంచన గుహలో శ్రీ వేంకటేశ్వర స్వామి, లక్ష్మి సమేతంగా స్వయం భువుగా కొలువుదీరి ఉన్నాడు. తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రతీరూపమే ఇక్కడి స్వామివారని భక్తుల నమ్మకం. కురుమూర్తిలో కొలువైన వేంకటేశ్వర స్వామి విగ్రహం తిరుపతి వేంకటేశ్వర స్వామి మూర్తిని పోలి ఉండటం ఇక్కడ విశేషం. పాలమూరు ప్రజల ఇలవేల్పు దైవం కురుమూర్తిస్వామి వారు. ఏడు కొండల మధ్య లక్ష్మి సమేతంగా వెలిసిన శ్రీ వెంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. 18వ తేది వరకు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లానుంచే కాకుండా తెలంగాణ, ఆంధ్రా, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తోంది ఆలయ కమిటి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి అలంకరణ, ఉద్దాల మహోత్సవం, స్వామి వారి కళ్యాణం ప్రధాన ఘట్టాలు. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి క్షేత్ర ఆవరణ అంతా దుకాణాలు, లక్షలాది భక్తులతో ఎంతో సందడిగా మారుతుంది. ప్రధాన ఘట్టాలతో పాటు, బ్రహ్మోత్సవాలకు సుమారు 10లక్షల మంది వరకు భక్తులు హాజరవుతారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఉద్దాల(పాదుకలు) ఊరేగింపు ఉత్సవమే ప్రధాన ఘట్టం. ఈ



వేడుకలో భాగంగా మొదట పల్లమర్రి నుంచి చాటను ఊరేగింపుగా వడ్డేమాన్ గ్రామం వరకు తీసుకువస్తారు. అక్కడే నియమ నిష్ఠలతో స్వామివారి పాదుకలను తయారు చేస్తారు. అక్కడి నుంచి ఊరేగింపుగా కురుమూర్తి దేవస్థానం వరకు తీసుకువస్తారు. ఈ కార్యక్రమానికి భక్తులు లక్షల సంఖ్యలో తరలివస్తారు. శ్రీవారి ఉద్దాలను దర్శిస్తే ఎలాంటి సమస్యలు ఉన్న తొలగిపోయి? అంత మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. శ్రీ వేంకటేశ్వరస్వామి వారు ఇక్కడకు రావడా నికి రెండు రకాల పురాణగాథలు ఉన్నాయి. ఇందులో? తిరుపతి నుంచి కురుమూర్తికి రా వడానికి కారణం కుబేరుని అప్పుల బాధ నుండి తప్పించుకోవడానికి. తిరుపతి నుంచి ఇక్కడి కి ఉత్తరముఖంగా వస్తున్న సమయంలో సుగంధభరిత నానాఫల పక్షాలతో కనబడిన గుట్టపై కాసేపు విశ్రమిద్దామనే లక్ష్మీదేవి కోరిక మేరకు స్వామి ఇక్కడ ఆగినట్టు పురాణ గాథ. దాదాపు 900 సంవత్సరాల నుండి స్వామి వారు పూజలు అందుకున్నట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఇక ప్రతి ఏడు కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు అత్యంత ప్రాధాన్యం ఉంది. ఈ ఉత్సవాలకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు తరలిరానున్నారు. నెల రోజుల పాటు స్వామివారి జాతర కన్నుల పండువగా సాగుతుంది. దీంతో వచ్చే భక్తుల ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు ఆలయ కమిటీ, జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోంది. భద్రత కోసం పోలీస్ కంట్రోల్ రూం నుంచి సీసీ కెమరాలతో పర్యవేక్షించనున్నారు. 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు కాల క్షేపంతో పాటు, వారిని చైతన్య పరిచేందుకు కళాజాతాలు, నాటక ప్రదర్శనలు, సంగీత విభావరులు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. భక్తుల పాలిట కొంగుబంగారంగా కురుమూర్తి స్వామి వారు నిలుస్తున్నారు. కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల విశ్వాసం. బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో భక్తులు తరలివచ్చి స్వామివారికి దాసంగం సమర్పిస్తారు. కొత్తకుండలో తొలిపంట ధాన్యంతో నైవేద్యం పెడతారు. అనంతరం అక్కడే ఆ రాత్రి బస చేసి?ఆధ్యాత్మిక చింతనలో గడుపుతారు. పాలమూరు జిల్లాలోని కొండలలో నెలకొన్న కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు గతేడాది అసెంబ్లీ ఎన్నికలు ఆటంకం కలిగించాయి. దీంతో ఈసారి అత్యంత ఘనంగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులు, అధికారులు భావిస్తున్నారు. శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతోంది ఎఉూఖీఅ . జాతరలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం ఈ నెల 8వ తేదిన ఉండగా.. 7 నుంచి 9వ తేది వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా రోజుల్లో ప్రత్యేక బస్సులను హైదరాబాద్ నుంచి సంస్థ అందుబాటులో ఉంచుతోంది. ఎంజీబీఎస్ నుంచి ఆరాంఘర్, మహబూబ్‌నగర్ మీదుగా జాతరకు వెళ్తాయి. ఈ స్పెషల్ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉంది.

# మరో 40 ఏళ్ల కోసం బాబు ప్లాన్

విజయవాడ, నవంబర్ 2,

ప్రాంతీయ పార్టీ నాలుగు దశాబ్దాల పాటు మనగలగడం అసమాన్యం. కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం దానిని అధిగమించింది. పుష్కరకాలం ఎన్టీఆర్ ఆ బాధ్యతలు చూడగా.. మూడు దశాబ్దాలకు పైగా పార్టీని నడిపించారు చంద్రబాబు.

తెలుగుదేశం పార్టీలో సీనియర్లకు కొదువ లేదు. పార్టీ ఆవిర్భావం నుంచి అంటిపెట్టుకున్న నాయకులు కూడా ఉన్నారు. చంద్రబాబుతో సమకాలీకులు కూడా ఉన్నారు. చంద్రబాబు సర్కారులో కీలక పదవులు అనుభవించిన వారు ఉన్నారు. అయితే చాలామంది సీనియర్లు రిటైర్మెంట్ ఆలోచనలో ఉన్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో సీనియర్లు పక్కకు తప్పుకున్నారు. తమకు తాముగా స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. చాలామంది తమ వారసులను తెరపైకి తెచ్చారు. అయితే ఇక్కడే ఒక పరిణామం. ఎన్నికల్లో పోటీ చేసి చాలామంది సీనియర్లు గెలిచారు కూడా. కానీ వారికి సైతం మంత్రి పదవులు దక్కలేదు. అటు నామినేటెడ్ పదవుల్లో సైతం యువతకు ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. దాదాపు అన్ని కొత్త మొఖాలే. తెలుగుదేశం పార్టీ మరో నాలుగు దశాబ్దాల పాటు ఉనికి చాటుకోవాలంటే.. యంగ్ జనరేషన్ కు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు నారా లోకేష్ ను దృష్టిలో పెట్టుకొని సైతం యంగ్ టీంను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. అయితే చంద్రబాబు సన్నిహిత నేతలు సైతం అలా పక్కకు తప్పుకున్నారు. వారి ప్లేసులో వారసులు వచ్చారు. చంద్రబాబుకు తండ్రులు సపోర్ట్ చేస్తే.. లోకేష్ కు తనయులు ఇప్పుడు మద్దతుగా నిలవడం విశేషం. ఇదంతా పక్కా ప్లాన్ తోనే జరుగుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. విశ్లేషకులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈసారి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన పదిమందికి మంత్రి పదవులు దక్కాయి. చంద్రబాబుతో పోటీగా రాజకీయం



చేసిన హేమాహేమీలను సైతం పక్కన పడేశారు. అయితే అది పార్టీ కోసం తీసుకున్న నిర్ణయం కావడంతో సీనియర్లు ఎవరు అసంతృప్తి వ్యక్తం చేయలేదు. మరోసారి అసంతృప్తి వ్యక్తం చేసి వైసిపి కి ఛాన్స్ ఇస్తే.. తమ వారసుల రాజకీయ భవిష్యత్తు కూడా ఇబ్బంది అవుతుందని సీనియర్లకు తెలుసు. అందుకే ఈ విషయంలో సీనియర్లు మౌనంగా ఉన్నారు. పదవులు దక్కలేదన్న అసంతృప్తి ఎక్కడా కనిపించకుండా చూసుకుంటున్నారు. ఎన్నికల్లో సీనియర్ నేతలుగా ఉన్న అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, గౌతు శ్యామసుందర శివాజీ, జెసి ప్రభాకర్ రెడ్డి, పతివాడ నారాయణ స్వామి నాయుడు లాంటి నేతలు పక్కకు తప్పుకున్నారు. అవకాశం ఉన్నచోట వారి వారసులను తెరపైకి తెచ్చారు. చంద్రబాబు పిలిచి మరీ వారికి టిక్కెట్లు ఇచ్చారు. వారంతా ఎమ్మెల్యేలుగా గెలిచారు. అయితే నేతల వారసులకు సంబంధించి టీజీ వెంకటేష్ కుమారుడు టీజీ భరత్ కు మాత్రమే మంత్రి పదవి దక్కింది. అయితే చాలామందికి ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా, కొత్తగా గెలిచినా మంత్రి పదవి ఇచ్చారు చంద్రబాబు. ఇదంతా ఓ నాలుగు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీ ఉనికి కోసమేనని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పోలవరంపై వైసీపీ రాజకీయాలు

ఏలూరు, నవంబర్ 2, ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఏపీ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తోంది. అయితే ఇదే అదునుగా చాలా విషయాలను తెరపైకి తెస్తున్నారు జగన్. చంద్రబాబుకు ట్రాప్ చేసే పనిలో పడ్డారు. పోలవరం ప్రాజెక్టుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉంది. కేంద్ర ప్రభుత్వం



సైతం సానుకూలంగా స్పందించింది. అమరావతి రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. అంతవరకు ఓకే కానీ మరోసారి పోలవరం ప్రాజెక్టును రాజకీయం చేసే పనిలో పడింది వైసిపి. ఈ ఎన్నికల్లో వైసీపీ దారుణ పరాజయం చవిచూసింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ తరుణంలో ఏపీలో ఎలా పుంజుకోవాలి అని ఆలోచిస్తోంది వైసిపి. గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేకత పెంచడంలో పోలవరం ప్రాజెక్టు ఒక అస్త్రంగా మారింది అప్పటి విపక్షాలకు. ఇప్పుడు అదే పోలవరం ప్రాజెక్టును అడ్డం పెట్టుకుని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని భావిస్తోంది వైసిపి. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు ఎత్తు విషయంలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కేంద్రంలో కీలక భాగస్వామిగా ఉన్న టిడిపి ఈ విషయంలో ఏం చేస్తున్నట్టు అని జగన్ ప్రశ్నిస్తున్నారు. పోలవరం ఎత్తు తగ్గించేస్తున్నారని.. అయినా చంద్రబాబు స్పందించడం లేదని వైసీపీ అధినేత తాజాగా ప్రశ్నించారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిచే పోలవరం విషయంలో చంద్రబాబు చేస్తున్న నిర్లక్ష్యం రాష్ట్రానికి శాపంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు జగన్. పోలవరం ప్రాజెక్టు గరిష్ట ఎత్తు 45.72 మీటర్లకే సవరించిన అంచనాలకు ఒప్పించాలని ఆయన తాజాగా డిమాండ్ చేశారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా ట్వీట్ చేశారు. వాస్తవానికి పోలవరం గరిష్ట ఎత్తు 45.72 మీటర్లుగా డిజైన్ చేశారు. అయితే దానిని 41.15 మీటర్లకు తగ్గించారన్నది వైసీపీ నుంచి వస్తున్న ఆరోపణ. దీంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుందని.. 194.6 టీఎంసీలు ఉండాల్సిన నీటి నిల్వ.. 115 టీఎంసీలకే పడిపోతుందని వైసిపి కొత్త వాదనలను తెరపైకి తెచ్చింది. నిపుణులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెబుతోంది. ఎత్తు తగ్గింపు వల్ల కుడి ఎడమ ప్రధాన కాలువల పరిధిలో శివారు ఆయకట్టుకు నీరు అందదని ఆందోళన వ్యక్తం చేస్తోంది వైసిపి. 2018లో తెచ్చిన డిమాండ్లను జగన్ తెరపైకి తేవడం విశేషం. అప్పట్లో విభజన హామీల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయారని జగన్ ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న ఏపీకి ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని జగన్ చెప్పుకొచ్చేవారు. పదేపదే ఎన్డీఏ నుంచి బయటకు రావాలని సవాల్ చేసేవారు. అదే సమయంలో వైసీపీ బీజేపీతో స్నేహానికి తహతహలాడేది. ఈ తరుణంలో చంద్రబాబు జగన్ ట్రాప్ లో పడ్డారు. వన్ ఫైన్ మార్నింగ్ ఎన్డీఏ నుంచి బయటకు వచ్చేసారు. అప్పటినుంచి చంద్రబాబుకు, తెలుగుదేశం పార్టీకి కష్టాలు ప్రారంభమయ్యాయి. మరోసారి అదే వ్యూహంతో జగన్ ముందుకు కదులుతున్నట్లు తెలుస్తోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా చంద్రబాబు వెనక్కి తగ్గుతారా? జగన్ ట్రాప్ లో పడతారా? అన్నది తెలియాల్సి ఉంది.

======================

# కేవీపీ, ఉండవల్లిలు మౌనమేనా

రాజమండ్రి, నవంబర్ 2,

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం ఆస్తుల వివాదంలో రోడ్డు కెక్కింది. ఇంటా, బయటా ఆ వివాదం ప్రతి రోజూ ఏదో ఒక రూపంలో ప్రజల నోళ్లలో నానుతుంది. వారిని వీరు విమర్శించుకోవడం, వీరిపై వారు బురద చల్లుకోవడం కామన్ అయిపోయింది. ఈ పరిస్థితుల్లో వైఎస్ అభిమానుల్లో కొంత అసహనం, ఇబ్బంది కలుగుతున్నాయి. వైఎస్ కుటుంబం కూడా చీలిపోయినట్లే కనిపిస్తుంది. వైఎస్ షర్మిల, విజయమ్మ ఒకవైపు మిగిలిన కుటుంబం మరొక వైపు ఉన్నట్లు కనపడుతుంది. జగన్ కు అనుకూలంగా ఇప్పటికే బాబాయి వైవీ సుబ్బారెడ్డి రంగంలోకి దిగారు. కానీ అటు వైపు షర్మిల ఒక్కరే ఒంటరి పోరాటం చేస్తున్నారు. అయితే ఈ పరిస్థితుల్లో ఇద్దరు నోరు విప్పాలంటూ వైఎస్ అభిమానులు కోరుకుంటున్నారు. ఇద్దరి మధ్య రాజీ కూడా చేయగల శక్తి, సామర్థ్యం వారిద్దరికి మాత్రమే ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కానీ గత కొద్ది రోజులుగా ఆస్తుల వివాదం రచ్చ కెక్కుతున్నా వారు మాత్రం పెదవి విప్పడం లేదు. వారిద్దరూ వైఎస్ ఆత్మ ఒకరు. మరొకరు రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులు మరొకరు. వైఎస్ ఆత్మగా చెప్పుకునే కేవీపీ రామచంద్రరావు, వైఎస్ కు అత్యంత సన్నిహితుడైన ఉండవల్లి అరుణ్ కుమార్‌లు ఈ వివాదంలో తలదూర్చలేదు. కుటుంబ గొడవలని దూరంగా ఉన్నారా? లేక ఆస్తుల గొడవ మనకెందుకులేనన్న ధోరణితో ఉన్నారో కానీ వారిద్దరూ మాట్లాడటం లేదు. వైఎస్ ఆత్మబంధువుగా చెప్పుకునే కేవీపీ రామచంద్రరావుకు ఆయన ఆస్తుల విషయం కూడా పూసగుచ్చినట్లు తెలుసు. వైఎస్ కుటుంబంలో జరిగే అణువణువూ ఆయనకు తెలిసి జరిగిందే. చదువుకున్న నాటి నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావులు ఇద్దరూ స్నేహితులు కావడంతో ఒకరి విషయాలు మరొకరు పంచుకునే వారు. వివాహాలు అయిన తర్వాత కూడా ఆ స్నేహబంధం ఎంతగా కొనసాగిందో.. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా అదే తరహా



పరిస్థితి ఉందన్నది ప్రతి ఒక్కరికీ తెలుసు. వైఎస్ మరణం తర్వాత కేవీపీ ఒక పుస్తకం కూడా రాశారు. ఆ పుస్తకంలో వైఎస్ వ్యక్తిగత విషయాలను కూడా ప్రస్తావించారు. ఆయన బలాబలహీనతలు ఆయనకు క్షుణ్ణంగా తెలుసు. అలాంటి కేవీవీ రామచంద్రరావు ఇప్పుడు మౌనంగా ఉండటం మంచిది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆయన బయటకు వచ్చి వైఎస్ నాడు ఏమనుకునేవారో చెప్పగలగాలి. మరొకరు ఉండవల్లి అరుణ్ కుమార్. న్యాయవాది వృత్తిలో ఉన్నా రాజకీయాల్లో వైఎస్ కు అత్యంత సన్నిహితుడు. వైఎస్ గురించి పూర్తిగా అవగాహన ఉంది. అలాగే వైఎస్ జగన్, షర్మిల కూడా ఆయనను కలసి గతంలో చర్చించారు. అలాంటి సమయంలో ఉండవల్లి లీగల్ బుర్ర అయినా కాస్త పదును పెట్టి ఈ గోల సర్దుబాటు చేసే ప్రయత్నంచేయాల్సి ఉంటుంది. కానీ జగన్ వ్యక్తిగతం తెలుసు. షర్మిల మనస్తత్వం తెలుసు. అందుకే పెద్దరికం వహించి రచ్చ మరింత ముదరకముందే నోరు విప్పాలన్న డిమాండ్ వైఎస్ అభిమానుల నుంచి వినిపిస్తుంది. అప్పుడే ఆస్తుల వివాదానికి కొంత వరకూ కామా పడుతుంది. లేదంటే ఇది నడుస్తూనే ఉంటుంది. లేదు..లేదు.. నడుపుతూనే ఉంటారు.

# దండారి వేడకలకు ఆదివాసుల జిల్లాలు సిద్ధం

అదిలాబాద్, నవంబర్ 2,

ఆదివాసీ గ్రామాల్లో డప్పుల చప్పుల్లు... తుడుం మోతలు... పర్ర, వెట్టే, ఘుమ్మేళ, వాయిద్యాల నడుమ పాటలు పాడుతూ చచ్చోయ్ కోలాట నృత్యాలు.. తలపై నెమలి పింఛాల టోపీ.. భుజానికి జంతువుల చర్మం.. మెడలో అడవుల్లో లభించే వనమూలికల హారాలు.. చేతిలో గంగారాం సోటా.. శరీరానికి విభూది రాసుకుని గుస్సాడి వేషధారణ.. దీపావళి సందర్భంగా 8 రోజులపాటు దండారి వేడుకలు... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీలు నిర్వహించే దండారి వేడుకలపై ప్రత్యేక కథనం. ఆదివాసుల జిల్లాగా పేరిందిన ఈ ఆదిలాబాద్ జిల్లాలో అడవి బిడ్డల సంస్కృతి, సాంప్రదాయాలు అందరికన్నా భిన్నంగా ఉంటాయి. ప్రతి ఏటా దీపావళి సందర్భంగా గ్రామాల్లో దండారి ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దీపావళికి ముందుగా 8 రోజుల ముందు అన్ని గోండు, కొలాం గూడాల్లో దండారీ వేడుకల సందర్భంగా తమ తమ గ్రామ పటేల్ ఇంటి ఆవరణలో దండారీ వేదిలకను రంగు రంగుల విద్యుత్ కాంతుల మధ్య అందంగా అలంకరణలు చేసి ముస్తాబు చేస్తారు. అకాడి అంటే జూన్ మాసంలో వన దేవతల పూజలు చేసినప్పటి నుండి అకాడి దేవతను కొలుస్తు నాలుగు నెలల పాటు దీపావళి వరకు ఈ పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. దీపావళికి ముందుగా అందరు మంచిర్యాల జిల్లాలోని గుడిరేవు వద్దనున్న తమ ఆది దైవమైన పద్మల్ పురి కాకోబాబాయి దేవతను దర్శించుకొని గోదావరి స్నానాలు ఆచరించి అక్కడ నుండి సాంప్రదాయ దండారీ వేడుకలను ప్రారంభిస్తారు. అక్కడ నుండి తమ గ్రామాలకు చేరుకొని గ్రామాల్లో తమ ఎత్మసార్ దేవతగా భావించే గుస్సాడి వేషధారణలు వేస్తారు. మొక్కు ఉన్న వాళ్ళు తమ తాతలకాలంగా గుస్సాడి టోపి ఉన్న ప్రతి ఇంటి నుండి ఒకరు ఈ గుస్సాడి వేషధారణ వేస్తారు. నెత్తిపై నెమలిపించాల టోపి, కాళ్ళకు నడుముకు గజ్జలు, మెడలో రుద్రాక్ష మాలలు, ఒళ్ళంతా విభూది, లెదా మసి రాసుకొని భుజానికి ఓ జంతు చర్మం, చేతిలో గంగారాం సోటా (ఓ రోలు కర్ర), అచ్చం శివుడి వలే అవతరాం ఉంటుంది. 8 రోజులపాటు ఈ గుస్సాడి వేషధారణ అంటే ఒక కఠోరమైన దీక్ష లాంటిది. గుస్సాడి వేషధారణ వేసిన వారు 8 రోజులపాటు స్నానం చేయరు. అలాగే ఉంటారు. ఇక తమ గ్రామాల్లో నిర్వహించే దండారీ వేడుకల్లో ఉత్సాహంగా నృత్యాలు చేస్తారు. వారికి తోడుగా చిన్నారులు పరపోరిలుగా చచోయ్ కొలాటాలతో నృత్యాలు చేస్తారు. మహిళలు సాంప్రదాయ రెలా పాటల పాడుతూ నృత్యాలు చేస్తారు. ఈ ఉత్సవాలను ప్రారంభించే ముందు మహిళలు రెలా రెలా పాటలతో స్వాగతం పలుకుతారు. అటు పటేల్ ఇంటి వద్ద యజమాని తమ దైవం వద్ద నుండి దీపం వెలిగించి బయటకు తీసుకొని వచ్చి వారికి దండారీకి స్వాగతమని ఆహ్వానించి తమ సాంప్రదాయ ఆకాడి, ఎత్మాసార్ దేవతల సామాగ్రి గుస్సాడి వేషధారణకు సంబంధించిన వస్తువులను అందిస్తారు. అప్పుడు చిన్నారులు ఈ కొలాటాలతో పాటలు పాడుతు స్వీకరిస్తారు. అనంతరం పర్ర వెట్టే గుమ్మెల అనే సాంప్రదాయ వాయిద్యాలను పెద్దలు సమకూర్చి వాయిస్తారు. ఒక పాట అయ్యాక అందులోనుండి గుస్సాడి వేషధారణ వేసే వారు తమ ఆ గుస్సాడి సామాగ్రి తీసుకొని ఎప్పుడు యధావిధిగా ఉండే దుస్తులను తీసి గుస్సాడి వేషధారణ వేస్తారు. చిన్నారుల్లోను పరపోరిలుగా అంటే ఆడమగ లాగా వేషాదరణ వేస్తారు. ఈ వేషధారణ ఎందుకంటే తమ పూర్వికుల నుండి వస్తున్న సాంప్రదాయం ప్రకారం సృష్టి తయారైందని, పద్మల్ పురి కాకోబాయి దేవత అనుగ్రహం వల్ల, ఎత్మసార్ దేవతను మొదలుకొని లోకం పుట్టినట్లు భావిస్తు వేషధారణ వేస్తారు. దీపావళి పండుగ అంటె దేశవ్యాప్తంగా అందరు ఎవరిళ్ళలో వారు లక్ష్మి పూజలు చేసుకొని సంబరాలు జరుపుకుంటుంటే ఆదివాసీలు మాత్రం తమ గ్రామమంతా కలిసి ఒకేచోటా ఉత్సాహంగా దండారీ వేడుకలను జరుకుంటారు ఇది వారి ప్రత్యేకతా.. దండారీ వేడుకల్లో మొదటగా భోగి అనే కార్యక్రమం నిర్వహిస్తారు. అప్పటి నుండి మిగతా అన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తారు. దండారీ ప్రాంగణంలో అడుగుపెట్టి పర్ర, వెట్టే, గుమ్మెల అనే వాయిద్యాలు వాయిస్తు పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు. ఆదివాసీల్లో సోలడెమ్సా అట్రవాజ అనే రకాల వాయిద్యాలు ఉన్నాయి. ఇందులో ఏ సమయంలో ఏ వాయిద్యం వాయిస్తే ఆ రకంగా ఆదివాసీలు నడుస్తారు. దండారీ వాయిద్యం అందరికన్న భిన్నంగా ఉంటుంది. ఒకేసారి అన్ని డప్పులతో ఓక తుడుం మాత్రమే వాయిస్తు 15 నిమిషాల పాటు వాయిస్తారు. ఇది దండారీ ప్రారంభంలొ మరియు ముగింపు సమయంలో ప్రతిరోజు వాయిస్తారు. అనంతరం మిగతా వాయిద్య క్రమాలు వేరు వేరు రకాలుగా డప్పు వాయిద్యాలు వాయిస్తు దండారీ ప్రాంగణంలో అందరు నృత్యాలు చేస్తు సంబరంగా ఈ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు. పర్ర వెట్టే వాయిద్యాలతో చచ్చోయ్ అనే కొలాటమాడుతు సందడి చేస్తారు. ఇందులో పులి వేషధారణ, కోడల్, టప్పల్ వేషధారణలు ఉంటాయి. ఈ నృత్యాలు అందరిని ఆకట్టుకుంటాయి. గుస్సాడిలు నెమలి పింఛాలటోపిలు ధరించి చేసే నృత్యాలు అందరికన్న వినూత్నంగా ఉంటాయి. గుస్సాడిలను తాడో, లేదా గురు అని కూడా పిలుస్తారు. ఎత్మాసార్ దేవతను ఆదివాసీలు తమ పవిత్ర దైవంగా కొలుస్తారు. కోరిన కోరికలు, మొక్కులు చెల్లిస్తే ఖచ్చితంగా నెరవేరుతాయన్న గట్టి నమ్మకం ఆదివాసీల్లో ఉంది. ఎవరికైనా సంతానం కలగకుంటే ఎత్మాసార్ దేవతకు మొక్కితే ఖచ్చితంగా సంతాన భాగ్యం లభిస్తుందని, తమ పాడి పంటలు బాగుండాలి, కుటుంబం అందరు సుఖ సంతోషాలతో ఉండాలని, ఏటా దండారి ఉత్సవాలను పురస్కరించుకుని ఎత్మసార్ దేవతకు మొక్కులు చెల్లిస్తారని ఆదివాసీలు చెబుతున్నారు. దండారీ అనేది ఆదివాసీలకు చాలా పెద్ద పండుగా ఇది వారి పూర్వకాలం నుండి వస్తున్న ఆచారమని, నేటికి ఆదివాసీలు దీపావళి సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తమ గ్రామాల్లో దండారీ భోగి పూజలు అయిన వెంటనే ఒక గ్రామం వారు మరో గ్రామానికి అతిథిగా వెళతారు. ఇలా అతిథిగా వెళ్ళడం ఆనవాయితీగా వస్తోంది. అతిథులకు సాదర ఆహ్వానంతో పాటు ఒక రోజు ఇరువురు కలిసి ఆడిపాడి నృత్యాలు చేసి సందడి చేస్తారు. అనంతరం ఒకరికొకరు కలుసుకొని బందుత్వం పెంచుకుంటారు. ఇందులో పెళ్ళిళ్ళ కోసం బందుత్వాలు కూడా జతకడతాయి. నచ్చితే పెళ్ళి మాత్రం వేసవి సమయంలో జరుపుతారు.

భారత శక్తి



# నగరంలో ప్రపంచ ఫొటోజర్నలిజం దినోత్సవ వేడుకలు

విజయవాడ

ఫొటో గ్రాఫర్లలో ఫొటో జర్నలిస్టులు వేరయా...అన్నట్లు నగరంలో ప్రపంచ ఫొటోజర్నలిజం దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం బందరురోడ్డులోని బాలోత్సవ భవన్‌లో ప్రపంచ ఫొటోజర్నలిజం దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి వారి సౌజన్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్ ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎపి న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్స్ కార్యక్రమానికి రావడం ఇది రెండవసారి అని అన్నారు. ప్రకృతి మనిషిని ఇబ్బంది పెడితే ఎలా వుంటుందో మొన్న వచ్చిన వరదలే నిదర్శనం అటువంటి వరదలలోని ఫొటోలు చూస్తుంటే గతంలో మేము మా కుటుంబంతో వరదలలో బాధితునిగా వున్న సంఘటన గుర్తు వస్తుందన్నారు. పండుగులు, తిరునాళ్ళు, ఉత్సవాలు ఫొటోలు వలన సుమారు 30 సంవత్సరాల క్రితం జరిగిన స్మృతులను నెమరువేసుకున్నారు. విజయవాడకు ఒక ప్రత్యేకత వుంది అటువంటి ఈ ప్రాంతంలో ప్రపంచంలోనే రెండవ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఫొటోజర్నలిజం దినోత్సవ వేడుకలు పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి తన వృత్తిలోనే ఎగ్జిబిషన్ నిర్వహించిన అవార్డుల ద్వారా సత్కరించి ఫొటో గ్రాఫర్లకు మనోధైర్యాన్ని ఇచ్చి ప్రోత్సహించే విధంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. టెక్నాలజీపరంగా ముందుకు వెళ్ళిందనడానికి నిదర్శనం జరిగిన డ్రోన్ ప్రదర్శన అని అన్నారు. సేవలో వుండే ప్రాధాన్యత వేరని, సేవ అనేది ఈ సమాజానికి అవసరం వుందన్నారు. దైనందికంగా సేవా కార్యక్రమాలే కాకుండా పెద్దవాళ్ళ సంరక్షణకి ఎంతవరకు చేయగలమో అది సమాజ సేవా కార్యక్రమమని ఇక్కడ వరదల సందర్భంగా ఏర్పాటుచేసిన కొన్ని ఛాయాచిత్రాలు నిదర్శనమని కొనియాడారు. అలాంటి పెద్దవాళ్ళ సంరక్షణ అనేది విపత్కర పరిస్థితిలోనే కాకుండా సమాజంలో కూడా పెద్దవాళ్ళ పట్ల సమస్య ఏర్పడినపుడు సేవలందించి సహాయ పడాలని సూచించారు. ఎవరి వృత్తిలో వారు నైపుణ్యం సాధించి విజయం దిశగా ప్రయాణించి తమ గమ్యాన్ని సాధించాలన్నారు.

శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ దేశానికి చేస్తున్న సేవ ఇక్కడ ఏర్పాటుచేసిన ఛాయాచిత్రాలు ద్వారా అర్థమవుతుంది. భవిష్యత్తులో విపత్తులకు ఈ ఛాయాచిత్రాలు ఒక శాసనాలు అని అన్నారు. గతంలో ఉప్పెనలో కూడా ఫొటోలు ద్వారా తమవంతు బాధ్యత నిర్వహించి వెలుగెత్తి అద్భుతంగా చిత్రీకరించి జాతికి అందించారన్నారు. ఛాయా చిత్రాలకు జాతి రుణపడి వుందన్నారు. జడ్జిమెంట్‌లో కొన్ని సందర్భాలలో ఛాయిచిత్రాలు ఆధారమవుతాయన్నారు. కళను కళగా ఆరాధించాలన్నారు. విపత్తులు, ఉత్సవాలు, డ్రోన్ సమ్మిట్, పండుగలు ఫొటో తీసిన వారికి శుభాకాంక్షలు తెలిపార. కేంద్ర ప్రభుత్వం ఫొటోగ్రఫీకి సముచిత స్థానం కల్పించాలన్నారు. నిర్వాహకులు టి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రపంచ ఫొటోజర్నలిజం దినోత్సవ వేడుకలు జర్మనీలో తరువాత ఇండియాలోని ఎపిలోని విజయవాడలో రెండవది అన్నారు. ఫొటో జర్నలిస్టులందరికీ ఇది వేదిక అని ప్రతివారికి అవార్డులు ద్వారా వారికి ప్రోత్సహిస్తున్నామన్నారు. న్యాయనిర్ణేతులుగా ది హిందూ రెసిడెంట్ ఎడిటర్ అప్పాజీ రెడ్డెం, నాగార్జునా యూనివర్శిటీ డిపార్ట్‌మెంట్ హెడ్ జర్నలిజం అండ్ మాస్‌కమ్యూనికేషన్ కె.జ్యోతిర్మయ్, సోషల్ హిస్టోరియన్, డెవలప్‌మెంట్ యాక్టివిస్ట్ ఫ్రీలాన్సర్ జర్నలిస్ట్ కొంపల్లి .హెచ్.ఎన్.ఎన్.సుందర్ వ్యవహరించారు. ఈ ఎగ్జిబిషన్‌లో 100 మంది పాల్గొనగా, 38 మంది అవార్డులు గ్రహీతలుగా నిలిచారు. మొదటి, ద్వితీయ, తృతీయ అవార్డులు, మెమోరియల్ అవార్డులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు, ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు సుందర్ కొపల్లి, కౌన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ ఎన్.సుబ్బారావు, నగర ప్రముఖులు, పోలవరపు సాంస్కృతి సమితి గోళ్ళ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ పై చంద్రబాబు వైఖరి ఏంటీ బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం

వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై కూటమి విధానం సీఎం చంద్రబాబు చెప్పాలని ఎమ్మెల్సీ బోత్స సత్యనారాయణ నిలదీసారు. కేంద్ర మంత్రులు చెప్తున్నది వేరు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్నది వేరు.



స్టీల్ ప్లాంట్ లో జరుగుతున్న తాజా పరిణామాలపై చంద్రబాబు వైఖరి ఏమిటి..? కేంద్ర ప్రభుత్వ విధానాలను బాబు సమర్థిస్తున్నారా..? ఈ ప్రాంత మనోభావాలను గౌరవించాలి. స్టీల్ ప్లాంట్ కోసం రాజకీయం చెయ్యద్దని అన్నారు. ఉమ్మడి ఆంధ్రుల హక్కు ఇది. చంద్రబాబు ఖచ్చితంగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్ పై ద్వంద్వ వైఖరితో వెళ్తే ప్రజలు ఉపేక్షించరని అన్నారు.

# ట్రబుల్స్ షూట్స్ చేయలేక... ఒంటరిగా....

కడప, నవంబర్ 2, ( వైసీపీ అధినేత వైఎస్ జగన్ పక్కా బిజినెస్ మ్యాన్. అంత వరకే. ఆయన రాజకీయాలు డీల్ చేయడంలో ఎంత వీక్ అనేది మొన్నటి ఎన్నికల్లోనే అర్థమయింది. ఇక ఫ్యామిలీని డీల్ చేయడంలోనూ అదే బలహీనత ఉందని కూడా నిన్నటితో పూర్తిగా స్పష్టమయింది. కన్న తల్లి జగన్ కు అడ్డం తిరగడంతోనే



అర్థమయింది. ఇటు రాజకీయంగా సరైన నిర్ణయాలు తీసుకోలేక అధికారాన్ని మళ్లీ చేజిక్కించుకోలేదు. అలాగే ఆయన కుటుంబాన్ని కూడా సరిగా డీల్ చేయలేక నలుగురిలో నవ్వుల పాలవుతున్నారు. ఆస్తుల వివాదం ఆయన ఇమేజ్ ను చాలా వరకూ డ్యామేజీ చేసిందనే చెప్పాలి. దానిని ఇంత వరకూ ఏ రాజకీయ నేత అయినా.. అందులోనూ ముఖ్యమంత్రిగా మరోసారి బాధ్యతలను తీసుకోవాలని అనుకుంటున్న వారు చేయడం ఎంత వరకూ సబబన్న ప్రశ్నలు సహజంగానే తలెత్తుతున్నాయి. తల్లి విజయమ్మ కూడా జగన్ పక్షాన నిలవలేదంటే తప్పు జగన్ వైపు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చూసైనా రాజకీయాల్లో, కుటుంబ పరంగా ఎలా డీల్ చేయాలో తెలుసుకోలేకపోతే ఎలా? అని వైసీపీ సీనియర్ నేతలే ప్రశ్నిస్తున్నారు. మన కళ్ల ఎదుటే చంద్రబాబు కుటుంబంలో ఉన్న ఎన్ని సమస్యలు తలెత్తినా ఎంత జాగ్రత్తగా డీల్ చేయగలిగారో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఎన్టీఆర్ నుంచి ముఖ్యమంత్రి పదవిని తీసుకున్నటప్పుడు కూడా నందమూరి కుటుంబాన్ని మొత్తాన్ని ఒక తాటిపైకి తీసుకురాగలిగారు. పార్టీని తన చేతుల్లోకి తీసుకోవడంలో చంద్రబాబుకు దగ్గరుండి సహకరించింది నందమూరి, దగ్గుబాటి కుటుంబాలే. ఇక ఆ తర్వాత ఆయనకు రాజకీయంగా తిరుగులేదు. మరోవైపు తన వారసుడు లోకేష్ తో నందమూరి బాలకృష్ణ కుమార్తెతో వివాహం చేసి మరీ గట్టి పర్చేశారు. ఇక ఢోకా లేకుండా తనకు, రాజకీయాల్లో, ఆస్తుల విషయంలో తిరుగులేకుండా చేసుకోగలిగారు.కానీ జగన్ విషయంలో ఏమైంది. అన్నింటికీ పూర్తి విరుద్ధం. ఒకసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత తాడేపల్లి క్యాంప్ కార్యాలయం గడప దాటకుండా గడిపేశారు. కార్యకర్తలను దూరం చేసుకున్నారు. వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలకు పూర్తి స్థాయి అధికారాలు ఇవ్వకుండా నియంతలా వ్యవహరించారు. కేవలం సంక్షేమ పథకాలను నమ్ముకుని నట్టేట మునిగారు. ఎమ్మెల్యేలను, మంత్రులను నియోజకవర్గాలను మార్చి భంగపడ్డారు. ఎన్నికల్లో హామీలు ఇవ్వకుండా అధికారాన్ని చేజేతులా కోల్పోయారు. పింఛను కూడా పెంచనని చెప్పి ఓట్లను తనకు కాకుండా చేసుకున్నారు. ఎలాంటి హామీలు ఇవ్వకుండా కేవలం తన బటన్ నొక్కడమే తనకు మరోసారి విజయం తెచ్చిపెడుతుందని గుడ్డిగా నమ్మారు. అదే చివరకు కొంపముంచింది. ఇప్పటికీ మద్యం, ఇసుక విషయాల్లో తన స్టాండ్ మార్చుకోలేదంటే మూర్ఖత్వమని భావించాలా? డీల్ చేయడం తెలియదని అనుకోవాలా? అనేది వైసీపీ నేతలకే తెలియడం లేదు.ఇక కుటుంబంలో సమస్యను సీరియస్ గా తీసుకోవాల్సిన జగన్ లైట్ గా తీసుకున్నారు. తన చెల్లెలు వైఎస్ షర్మిలను దూరం చేసుకున్నారు. రాహుల్ గాంధీని చూశారుగా.. తన సోదరి ప్రియాంకకు వాయనాడ్ స్థానంలో అభ్యర్థిగా ప్రకటించారు. చంద్రబాబు బాలకృష్ణను ఎమ్మెల్యేగా చేశారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా తన సోదరుడు నాడు వైఎస్ వివేకానందరెడ్డిని ఎంపీగా, ఎమ్మెల్యేగా చేశారు. ఇన్నీ తెలిసినా షర్మిలను దూరం పెట్టారు. చివరకు ఆస్తుల వివాదాన్ని కూడా కొని తెచ్చుకున్నారు. కనీసం ఆస్తుల వివాదాన్ని అయినా పట్టుకుని లాగకుండా.. పట్టు విడుపులు ప్రదర్శించి ఉంటే కొంత వరకూ రాజకీయంగా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడు తనంతట తానే ప్రత్యర్థులకు అవకాశం ఇచ్చినట్లయింది. అంటే ఎంతమందిని చూసైనా జగన్ నేర్చుకోరా? జగన్ కు తెలియదని కాదు. తెలిసీ తప్పుటడుగులు వేస్తున్నారంటే.. డీల్ చేయడం రాదని అనుకోవాలా? లేక నేనింతేనంటూ మొండితనంతో ముందుకు వెళ్లాలనుకుంటున్నారా? అన్నది మాత్రం ఆయనకే తెలియాలి. జగన్ ను ఆ దేవుడే రాజకీయంగా కాపాడాలి అంటున్నారు వైసీపీ నేతలు. జగన్ ఇప్పుడు కుటుంబంలోనూ ఒంటరి వాడయ్యాడు.

# పరవాడ చేరుకున్న సీఎం చంద్రబాబు

అనకాపల్లి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం హెలికాప్టర్ ద్వారా పరవాడ చేరుకున్నారు. . హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు స్థానిక టిడిపి నేతలు ఆయనకు స్వాగతం పలికారు. తరువాత అయన వెన్నెల పాలెం లో రోడ్ల మరమ్మత్తు కార్యక్రమంలో పాల్గొన్నారు.

========================

# గురుకుల పాఠశాల దగ్గర క్షుద్రపూజలు

అన్నమయ్య

అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల వద్ద క్షుద్ర పూజలు చేశారని కలకలం రేగింది. సదరు క్షుద్ర పూజల అనుమానంపై విద్యార్థులు ఉపాధ్యాయుల్లో భయం అలుముకుంది. అసలు కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద ప్రధాన రహదారిపై పూజలు చేయవలసిన అవసరం ఏముంది అన్న అనుమానం పలువురు వ్యక్తం చేస్తున్నారు. చేసిన వ్యక్తి ఎవరు దేనికోసం చేశారు, ఏదైనా దురుద్దేశంతో సదరు పూజలు చేశారా అని భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇది క్షుద్ర పూజలేనా అని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. సదరు విషయంపై విద్యాశాఖ అధికారులు,పోలీసులు దృష్టిని కేంద్రీకరించి ఈ విధంగా భయాన్ని కలిగించే పూజలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని, విద్యార్థుల్లో,ఉపాధ్యాయుల్లో భయాన్ని పోగొట్టాలని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ తప్పుడు కార్యక్రమాలు మానుకోవాలి

విజయవాడగొల్లపూడి లోని కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. తన కుటుంబ అక్రమ ఆస్తులు, ఉత్తరాల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్మోహన్ రెడ్డి తప్పుడు కార్యక్రమాలకు పాల్పడ్డాడని రోత పత్రికలో పోలవరంపై విషం చిమ్ముతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరంపై జగన్ రెడ్డి చేసిన ట్వీట్లో అడ్డంగా దొరికిపోయాడని ఆకాశంపై ఉమ్మేయాలని తన ముఖంపై వేసుకున్నాడని ఇకనైనా బుద్ధి జ్ఞానం తెచ్చుకొని ఇటువంటి తప్పుడు కార్యక్రమాలు మానుకోమని హెచ్చరించారు

# తిరుమలలో దళారి వ్యవస్థపై నిఘా



తిరుమల, నవంబర్ 2,తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఒక్కొక్కరిది ఒక్కో ప్రయాస. ఎలాగైనా తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలన్న ఆత్రుత. సామాన్యుడి నుంచి సంపన్నుడి దాకా వెంకన్న దర్శనం కోసం చేసే ప్రయత్నం కొందరు దళారులకు వ్యాపారంగా మారింది. ఇందులో భాగంగానే సిఫారసు లేఖలకు గిరాకీ నెలకొంది. ఆన్లైన్, ఆఫ్లైన్ లో శ్రీవారి దర్శనం టికెట్లు లభించని కొందరు భక్తులు, సిఫారసు లేఖలు దక్కని మరికొందరు అవసరమే ఆసరాగా తిరుమలలో దళారీల దందా కొనసాగుతోంది. కొండపై దళారు వ్యవస్థకు మంగళం పడేలా ఎన్నో చర్యలు చేపట్టిన టిటిడి పటిష్ట నిఘా కొనసాగిస్తోంది. అయినా ఏదో ఒకలా దళారీల దందా కంటిన్యూ అవుతూనే ఉంది. ఇందులో భాగంగానే వీఐపీల సిఫారసు లేఖలు దళారీలకు ఆదాయ వనరుగా మారిపోయింది. ప్రజా ప్రతినిధులకు, ప్రముఖులకు పీఆర్వోలు, పీఏలుగా వ్యవహరిస్తున్న కొందరు దళారీలతో చేతులు కలిపి వెంకన్న దర్శనంలో చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇలా అడ్డంగా దొరికిపోతున్నారు.ఇలా శ్రీవారి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు దర్శనం టికెట్లు, వసతి గదులు అధిక ధరలకు విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక తిరుమల ప్రక్షాళన పై దృష్టి సారించడంతో తిరుమలలో దళారీల దందా కు కళ్లెం వేసేలా నిఘా పెరిగింది. టీటీడీ విజిలెన్స్ వింగ్, పోలీసు శాఖ సంయుక్తంగా దృష్టి సారించి దళారీలను ఏరి వేసే పని ప్రారంభమైంది. సి ఆర్ ఓ ఆఫీస్, జేఈవో కార్యాలయం, ఎంబీసీ 34, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ల వద్ద నిఘా పెరిగింది. అనుమానితులను అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్న విజిలెన్స్ వింగ్ దళారీ వ్యవస్థలో అసలు సూత్రధారుల పాత్రలను బయటపెడుతోంది. గత ఐదేళ్లుగా తిరుమలలో కొనసాగిన దళారీల దందాపై నమోదైన కేసులను పరిశీలిస్తోంది. 2019లో 50, 2020లో 34, 2021లో 46, 2022 లో 72, 2023లో 57, 2024లో ఇప్పటిదాకా 38 కేసులు నమోదయినట్లు టీటీడీ విజిలెన్స్ విభాగం లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4నెలల్లో 18 కేసులు నమోదు కాగా దళారులు, ఇతర మోసగాళ్ళ మోసాలపై 64 వరకు ఫిర్యాదులు విజిలెన్స్ కు వచ్చాయి. ఈ మధ్యనే వైసీపీ ఎమ్మెల్సీ పిఏ వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లను రూ. 65 వేలకు విక్రయించినట్లు తిరుమల వన్ టౌన్ పిఎస్ లో కేసు నమోదు అయింది. పుదుచ్చేరి సీఎం కార్యాలయం నుంచి సిఫారసు లేఖను పొందిన దళారీ విఐపి బ్రేక్ దర్శనం టికెట్లను విక్రయించి అడ్డంగా దొరికిపోయాడు. ఇక తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం అతిథి గృహాల్లోనూ దళారీల దందా కొనసాగుతున్నట్లు విజినెస్ గుర్తించింది. లాకర్లు తీసుకునే భక్తులను బురిడీ కొట్టించిన ఆన్ లైన్ మోసగాడి వ్యవహారం కూడా వెలుగు చూసింది. ఆదార్ తో శ్రీవారి దర్శనం గదులను తరచూ తీసుకునే వారిని గుర్తించేందుకు టీటీడీ ఆధార్ సీడింగ్ ను కూడా ప్రారంభించబోతుంది. ఈ మేరకు అనుమతులు తీసుకున్న టిటిడి, రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయగానే పూర్తిస్థాయిలో ఆధార్ డేటాతో దళారులను గుర్తించే పని చేపట్టనుంది. దళారీలను ఏరివేసేందుకు టెక్నాలజీని కూడా అందుబాటులోకి టీటీడీ తీసుకురాబోతోంది. దళారులను గుర్తించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 18004254141 ను కూడా అందుబాటులోకి తెచ్చింది టీటీడీ విజిలెన్స్.ఇక విఐపి సిఫారసు లేఖలే దళారీల దందా కు ఆదాయ వనరుగా మారిపోగా మరోవైపు సిఫారసు లేఖలపై ఒక్కొక్కరిది ఒక్కో వాదనగా మారిపోయింది. తెలంగాణ నుంచి వచ్చే విఐపి సిఫారసు లేఖలను అనుమతించని టీటీడీ వైఖరి పై ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల డిమాండ్ ఇప్పుడు చర్చగా మారింది. తెలంగాణ ప్రజా ప్రతినిధులు స్వయంగా వస్తే దర్శనం అవకాశం కల్పిస్తున్న టీటీడీ సిఫారసు చేస్తే అనుమతించని పరిస్థితి ఉంది. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నేతలందరూ టీటీడీ తమ సిఫారసులను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి ఒత్తిడి వస్తోందిఇలా సిఫారసు లేఖల వ్యవహారంపై తెలంగాణ ప్రజా ప్రతినిధుల వార్నింగ్ ను పట్టించుకోని టీటీడీ ఇప్పటిదాకా దీనిపై ఏ నిర్ణయము తీసుకోలేదు. అయితే సిఫారసు లేఖలపై కొందరు స్వామీజీల వాదన మరోలా ఉంది. అసలు విఐపి సిఫారసు లేఖలనే రద్దు చేయాలని డిమాండ్ వినిపిస్తున్నారు.. శ్రీవారి దర్శనంలో అందరూ సమానులే అని ఏపీ సాధు పరిషత్ స్వామీజీలు పేర్కొంటున్నారు.ఇలా సిఫారసు లేఖల పై ఎవరి వాదన ఎవరిది కాగా, తిరుమలలో సిఫారసు లేఖలే కొందరు దళారీలకు పెట్టుబడిగా మారిపోయింది. దీంతో సిఫారసు లేఖల వ్యవహారం పై ఏపీ సర్కార్ నిర్ణయం ఏంటి, కొత్త పాలక మండలి ఈ సమస్యను ఎలా ఎదుర్కోబోతోందన్నదే సవాలుగా మారబోతోంది.

# మహిళలు విద్యార్థినులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం ని సంప్రదించండి..

రాజన్న సిరిసిల్ల: జిల్లా షీ టీం సిబ్బందికి ప్రశంశ పత్రాలు రివార్డులు అందజేతమహిళల రక్షణ కొరకే జిల్లా షీ టీం. గడిచిన సంవత్సర కాలంలో షీ టీం కి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి 42 కేసులు, 54 పెట్టి కేసులు నమోదు చేసి జిల్లా మహిళలకు, విద్యార్థినుల భరోసా కల్పిస్తున్న జిల్లా షీ టీం సిబ్బందిని అభినందించి రివార్డులు, ప్రశంశ పత్రాలు అందించిన జిల్లా ఎస్పీ.

జిల్లాలో మహిళల రక్షణ కొరకే షీ టీం ఉన్నదని, విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదన్నారు.

జిల్లాలో విద్యార్థినులపై వేధింపులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను గుర్తించి 42 కేసులు నమోదు చేయడం జరిగిందని, కొంత మందిపై 52 పెట్టి కేసులు నమోదు చేస్తూ, మరికొందరికి వారి కుటుంబీకుల సమక్షంలో కోన్సిలింగ్ నిర్వహించామన్నారు.మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.షీ టీమ్స్ బృందాలు ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో మహిళ రక్షణ, సైబర్ నెరలపై అవగాహన కల్పిస్తునే ఆకతాయిల పై నిరంతరం షి టీమ్ బృందాలు మఫ్టీలో పర్యవేక్షణ చేస్తున్నాయని, మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 87126 56425 సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది ప్రమీల, వీరయ్య, ప్రియాంక, రవలి, పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

కోహెడతంగళ్ళపల్లి గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్ లు, లోడ్ తో అక్రమంగా ఇసుకను తీసుకువెళ్తున్నారని సమాచారం రాగా ఎస్సై అభిలాష్ , పోలీస్ సిబ్బందితో వెంటనే తంగళ్ళపల్లి గ్రామ శివారులోనికి వెళ్ళగానే ఎదురుగా ట్రాక్టర్ లు వస్తున్నవి టీఎస్-36-7165 , చొప్పరి లింగం, తంగళ్ళపల్లి టీఎస్-36-2374, రాయవేని కుమార్, తంగళ్ళపల్లి, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి అట్టి ట్రాక్టర్లని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్టు, ఎస్సై తెలిపారు.

## ఇండియాలో బ్రిటన్ కింగ్ ట్రీట్మెంట్...

న్యూఢిల్లీ, నవంబర్ 2,

బ్రిటన్.. భారత్‌ను 200 ఏళ్లు పరిపాలించిన దేశం. మన సంపదను కొల్లగొట్టిన సామ్రాజ్యవాద రాజ్యం. ప్రపంచంలో ఎంతో అభివృద్ధి చెందిన దేశం. కానీ, రాజు వైద్యం కోసం మళ్లీ భారత్‌కు వచ్చారు. బ్రిటిష్ పాలనలో భారతీయులు సుమారు 200 ఏళ్లు కట్టు బానిసల్లా బతికారు. మనల్ని పాలిస్తూ.. మన సంపదను తరలించుకుపోయారు. వ్యాపారాన్ని విస్తరించారు. 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం ఇచ్చారు. మనకన్నా ఎంతో అభింద్ధి చెందిన దేశం బ్రిటన్. ఆదేశ అభివృద్ధిలో భారతీయుల శ్రమ, కష్టం ఉన్నాయి. ఇంత అభివృద్ధి చెందిన దేశం.. నేటికీ కొన్ని విషయాల్లో భారత్‌పై ఆధారపడుతోంది. తాజాగా బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్?3 ఆయన భార్య క్వీన్ కెమిల్లా.. భారత్‌లో రహస్యంగా పర్యటించారు. అక్టోబర్ 27 నుంచి దంపతులు బెంగళూరులో ఉన్నట్లు సమాచారం. అక్కడి ఓ వెల్నెస్ కేంద్రంలో చికిత్స తీసుకుంటున్నట్లు మీడియా వర్గాలు తెలిపాయి. ఈ సెంటర్‌లో యోగా, మెడిటేషన్ సాధనలో సమయం గడుపుతున్నట్లు తెలుస్తోంది. మీడియా కథనాల ప్రకారం.. కింగ్ చార్లెస్?3 దంపతులు అక్టోబర్ 21 నుంచి 26 వరకు కామన్‌వెల్త్ ప్రభుత్వానినేతల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కింగ్ దపంతులు సమోవా నుంచి నేరుగా భారత్‌కు వచ్చారు. ఈ పర్యటనను భారత్ కూడా రహస్యంగా ఉంచింది. వ్యక్తిగత పర్యటన కావడంతో భారత్ కూడా ఎలాంటి అధికారిక ఏర్పాట్లు చేయలేదు. చికిత్స కోసం వారు బెంగళూరులోని వెల్‌నెస్ సెంటర్‌కు వచ్చిటనుల సమాచారం. అక్కడ వారు వివిధ థెరపీలు చేయించుకున్నారట.బ్రిటన్ రాజుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కింగ్ చార్లెస్?3 భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన వేల్స్ యువరాజుగా ఉన్న సమయంలో పలుమార్లు బెంగళూరులోని వెల్‌నెస్ సెంటర్‌కు వచ్చేవారు. తన 71వ పుట్టిన రోజు కూడా ఇక్కడే జరుపుకున్నారు. 2022లో క్వీన్ ఎలిజిబెత్ మరణం తర్వాత చార్లెస్ రాజుగా బాధ్యతలు చేపట్టారు. ఇక రాజు దంపతులు చికిత్స పొందుతున్న ఆస్పత్రి సమేథనహళ్లి ఉంది. దీనిని డాక్టర్ ఇస్సాక్ మథాయ్, డాక్టర్ సుజా ఇస్సాక్ ఏర్పాటు చేశారు. ఇందులో ఆయుర్వేదం, నేచురోపతి, ఆక్యుప్రెషర్, యోగా, హోమియోపతి, ఇతర సంప్రదాయ చికిత్సలు చేస్తారు. కింగ్ చార్లెస్?3 ఇక్కడికి ఇప్పటి వరకు తొమ్మిదిసార్లు వచ్చారని సమాచారం.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో కమ్మేసిన పొగ మంచు

జగిత్యాల నవంబర్ 2,

జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం పొగ మంచు కమ్మేసింది. జగిత్యాల పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో దట్టమైన పొగ మంచు కమ్ముకుంది . పొగమంచు కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. జిల్లా కేంద్రంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది

=====================

## అకాల వర్షానికి పంట నీటపాలు

వరంగల్ నవంబర్ 2,

వరంగల్ ఉమ్మడి జిల్లాలో అకాల వర్షం అన్నదాతలను నిండా ముంచింది. శుక్రవారం రాత్రి ఈదురు గాలులు, అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగింది. జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో పలు ప్రాంతాల్లో వరి వానపాలయింది. నెక్కొండ మండలంలో నీటి పాలైన వరి ధాన్యం చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికందిన పంట నీటి పాలవడంతో లబోదిబోమంటున్నారు.

=====================

## ఆ రెండు పార్టీల మధ్య శిలాఫలకాల వార్

హనుమకొండ నవంబర్ 2,

పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ శిలాఫలకాల వార్ నడుస్తోంది. బీఆర్ఎస్ ా హయాంలో వేసిన శిలాఫలకాలను తొలగించి కాంగ్రెస్ నేతలు మళ్లీ కొత్త శిలాఫలకాలు వేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు అందో?ళనకు దిగారు. కాంగ్రెస్ నేతలు కొత్త సంస్కృతికి తెరలేపారని ఆరోపించారు. దామెర మండలంలోని సింగరాజుపల్లి, వెంకటాపూర్, ల్యాదేళ్ల, హరిచంద్రనాయక్ తండా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం మారితే శంకుస్థాపన శిలాఫలకాలు మార్చుతారా అని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికార – ప్రతిపక్ష నాయకుల మధ్య శిలాఫలకాల పంచాయితీ ముదురుతోంది

=====================

## ఆలం సొల్స్ డే లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్

ఆల్ సోల్స్ డే (ఆత్మల దినాన్ని) పురస్కరించుకొని సికింద్రాబాద్ బోయిగూడ క్యాథలిక్ గ్రేవ్ యార్డ్ (సిమెంటరీ) లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో మాజీమంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని శీతల పానీయాలు, బిస్కెట్స్ క్రైస్తవ సోదరీ సోదరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మంచి ఏర్పాట్లు చేయించారని తలసానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రేవ్ యార్డులోని ఛాపెల్ చర్చిలో మేరీ మాతకు ప్రార్ధనలు చేసి ఆశీస్సులు అందచేశారు.

# మహారాష్ట్రలో గులాబీ గుడ్ బై...



ముంబై, నవంబర్ 2, రాజకీయాల్లో ఎవరైనా, ఎన్నైనా కలలు కనొచ్చు. కానీ అవన్నీ నిజమవుతాయా? అంటే కానే కాదన్నది కేసీఆర్ చేసిన ఓ విఫల ప్రయోగం చూస్తే అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. 2014లో తెలంగాణ వచ్చింది. రెండుసార్లు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు కూడా చేసింది. అయితే రెండోసారి గెలవగానే కేసీఆర్ చాలా ఊహించుకున్నారు. దేశ రాజకీయాలను మార్చేస్తాననుకున్నారు. ఎన్డీఏ, ఇండియా కూటములు కాదు.. ఫెడరల్ ఫ్రంట్ రావాలన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్నారు. మహారాష్ట్ర, ఏపీలో పోటీకి సై అన్నారు. మధ్యప్రదేశ్, ఒడిశాలోనూ పార్టీ విస్తరించాలనుకున్నారు. నేతల్ని చేర్చుకున్నారు. ఒక్కటేమిటి ఎన్నెన్నో ఊహించుకున్నారు. ఎంతో అనుకున్నారు. ఇవన్నీ జరగాలంటే పార్టీ పేరు మార్చాలనుకున్నారు. 2022 అక్టోబర్ 5న తెలంగాణ రాష్ట్రసమితిగా ఉన్న పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి గా మార్చేశారు.భారత రాష్ట్ర సమితిగా పేరు మార్పు కేసీఆర్ కు అస్సలు అచ్చి రాలేదు. ఎందుకంటే తెలంగాణతో పేగు బంధం తెంపేసుకున్నారని తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడించారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో అయితే గుండు సున్నా సీట్లు కట్టబెట్టారు. లెక్కలన్నీ మారిపోయాయి. రాజకీయ చాణక్యం అంటే కేసీఆర్ దే అన్న ప్రచారం గులాబీ దళంలో ఉండేది. కానీ పరిస్థితులు అన్నీ ఒకేలా ఉండవు కదా.. కథ మొత్తం మారిపోయి సొంత రాష్ట్రంలోనే పార్టీ అడ్రస్ గల్లంతు అయ్యే పరిస్థితి వచ్చింది. గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిపోయారు. సో ఇప్పుడు కేసీఆర్ టాపిక్ ఎందుకంటే ? తాను ఎంతగానో ఊహించుకున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కూడా ముగిసింది. అక్కడ షెడ్యూల్ వెలువడ్డా అసలు ఉలుకూ పలుకూ లేకుండా పోయింది. ఎందుకంటే మహారాష్ట్రపై గతంలో చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ అసలైన టైంలో చేతులెత్తేశారు. బ్యాడ్ టైంలో ప్రయోగాలు ఎందుకని సైలెంట్ గా ఉన్నారా లేక, మరేమైనా జరిగిందా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది.మరఠ్వాడ, విదర్భ ప్రాంతాలు తెలంగాణతో సరిహద్దుగా ఉన్నాయి. సో ఎలాగైనా తమ ఎఫెక్ట్ చూపొచ్చు అనుకున్నారు. సరిహద్దులోని మహారాష్ట్ర గ్రామాలను టార్గెట్ చేశారు. సభలు సమావేశాలు నిర్వహించారు. సరిహద్దు సెగ్మెంట్ల ఎమ్మెల్యేలను నాడు ఇంఛార్జ్ లుగా కూడా పెట్టారు. తెలంగాణలో అమలైన రైతుబంధు, రైతుబీమాతో అక్కడి రైతులు ఆకర్షితులైనట్లు, తమ ఊళ్లను తెలంగాణలో కలపాలని డిమాండ్లు కూడా చేసినట్లు అప్పట్లో ప్రచారాలు చేసుకున్నారు. అయితే మహారాష్ట్రలో ఎంట్రీ కోసం గతంలో చాలా పెద్ద కథే నడిచింది. మరఠ్వాడా, విదర్భ ప్రాంతాల్లో సమావేశాలను నిర్వహించారు గులాబీ బాస్. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ను ఆదరిస్తే.. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మహారాష్ట్ర రైతులకూ వర్తింపజేస్తామన్నారు.జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, బిహార్ లో కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. అయితే అన్నిటికంటే ఆయన మహారాష్ట్రపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయాలు కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేనల నుంచి నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు వందలాది కార్ల కాన్వాయ్ తో సోలాపూర్ జిల్లాలోని పండరీపూర్ విఠలేశ్వర్ మందిరాన్ని దర్శించుకున్నారు. అలాగే ఉస్మానాబాద్ జిల్లాలోని తుల్జా భవానీ టెంపుల్ దర్శించుకున్నారు. తీర్థయాత్రలు చేశారు. బహిరంగ సభలు నిర్వహించుకున్నారు. మహారాష్ట్ర రైతుల పరిస్థితి ఇలా ఎందుకుందని ప్రశ్నించారు. తాము వస్తే కథ మారుస్తామన్నారు. కానీ అసలు టైం వచ్చే సరికి అడ్రస్ లేకుండా పోయారు. ఒకదశలో మహారాష్ట్ర నేతలు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో వారంతా తమదారి తాము చూసుకున్నారు.

## ఆ పది రాష్ట్రాల్లోనే సౌండ్ పార్టీలు

ముంబై, నవంబర్ 2,

దేశంలో సంపన్నులు పెరుగుతున్నారు. 2023 ఐటీఆర్ లెక్కల ప్రకారం.. భారత్‌లో కోటీశ్వరులు పెరిగారు. గడిచిప పదేళ్లలో కోటీశ్వరులు బాగా పెరిగారు. అయితే ఈ సంపన్నులు కూడా కొన్ని రాష్ట్రాల్లోనే ఎక్కువగా ఉన్నారు. భారతదేశంలో గడిచిన పదేళు ్లగా కోటీశ్వరులు పెరుగుతున్నారు. 2014కు ముందు మన దేశంలో ఉన్న కోటీశ్వరలుతో పోలిస్తే.. 2023లో కోటీశ్వరులు భారీగా పెరిగారు. గతంలో కూడా వీరు ఉన్నారు. కానీ, ఐటీ చెల్లించేవారు కాదు. పదేళ్లుగా కేంద్రం తీసుకుంటున్న చర్యలతో పన్ను చెల్లించేవారు పెరుగుతున్నారు. దీంతో వీరి వివరాల ఆధారంగానే కేంద్రం దేశంలో కోటీశ్వరులు పెరుగుతున్నట్లు ప్రకటిస్తోంది. గడిచిన ఐదేళ్లలో అయితే కోటీశ్వరులు చెపుపకోదగిన స్థాయిలో పెరిగారు. అయితే సంసన్నులు కొన్ని రాష్ట్రాలకే పరిమితమవుతున్నారు. సంపద కొన్ని రాష్ట్రాల్లోనే పెరుగుతోంది. 2024లో ఎక్కువ మంది ధనవంతులు ఉన్న రాష్ట్రాల జాబితాను హురున్ ఇండియా రిచ్ లిస్టు విడుదల చేసింది. ఏ రాష్ట్రంలో ఎంత మంది ధనవంతులు ఉన్నారనే విషయాన్ని కూడా ఇందులో తెలిపింది. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో 2020తో పోలిస్తే ధనవంతులు పెరగగా, తమిళనాడు, కర్ణాటకలో తగ్గారు. ఇది ఆ రాష్ట్రాల ఆర్థిక కార్యకలాపాల పెరుగుదలను, సంపద సృష్టిని ప్రతిబింబిస్తుంది.

అగ్రస్థానంలో మహారాష్ట్ర..

దేశంలో ధనవంతులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో మొదటి స్థానంలో ఉంది మహారాష్ట్ర. ఈ రాష్ట్రంలో మొత్తం 470 మంది సంపన్నులు ఉన్నారు. 2020లో 247 మంది ఉండగా, గడిచిన నాలుగేళ్లలో వీరి సంఖ్య 222 పెరిగింది. ఇక తర్వాతి స్థానంలో ఢిల్లీ నిలిచింది. ఈ రాష్ట్రంలో 2020లో 128 మంది ఉండగా, ఇపుపడు 213కు చేరింది. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ రాష్ట్రంలో 129 మంది, దక్షిణాది రాష్ట్రం తమిళనాడులో 119 మంది ధనవంతులు ఉన్నట్లు హురున్ ఇండియా రిచ్‌లిస్ట్ వెల్లడించింది. రాష్ట్రాల్లో 2020లో వరుసగా 60, 65, మంది ధనవంతులు మాత్రమే ఉండేవారు. గుజరాత్, తమిళనాడులోనూ ధనవంతుల గణనీయంగా పెరిగారు.ఇక తెలంగాణలో 109 మంది ధనవంతులు ఉన్నారు. 2020లో తెలంగాణలో కేవలం 54 మంది సంపన్నులు ఉండగా, ప్రస్తుతం రెట్టింపు అయింది. ఇక ఐటీ రాజధాని కర్ణాటకలో సంపన్నులు తెలంగాణ కన్నా తక్కువ. ఈ రాష్ట్రంలో 108 మంది ఉన్నారు. 2020లో కర్నాటకలో 72 మంది ఉన్నారు. నాలుగేళ్లలో పెరిగినా, తెలంగాతో పోలిస్తే పెరుగుదల తక్కువగా ఉంది.?పశ్చిమబెంగాల్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కూడా సంపన్నులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లో వరుసగా 70, 40, 36, 28 మంది సంపన్నులు ఉన్నారు. 2020లో ఈ రాష్ట్రాల్లో ధనవంతుల సంఖ్య వరుసగా 32, 16, 9, 9గా మాత్రమే ఉండేది. గడిచిన నాలుగేళ్లలో కుబేరుల సంఖ్య భారీగా పెరిగింది.

వెనుకబడిన తమిళనాడు, కర్ణాటక..

2020లో ధనవంతుల జాబితాలో ముందు వరుసలో ఉన్న తమిళనాడు, కర్ణాటక ఈసారి వెనుకబడ్డాయి. ఆ రాష్ట్రాల్లో సంపన్నులు పెరిగినా, వృద్ధిరేటు తక్కువగా ఉంది. మొత్తంగా 2024లో మనదేశంలో ఉన్న ధనవంతుల సంఖ్య 1,322. 2020లో ఈ సంఖ్య కేవలం 693 మాత్రమే. నాలుగేళ్లలో ధనవంతులు రెట్టింపు అయ్యారు.

## ఏటీఎంలో చోరీకి యత్నం.. పోలీసుల అదుపులో నిందితుడు

నిర్మల్ నిర్మల్ జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ లేస్ లో గల కెనరా బ్యాంక్ ఎటిఎం లో చోరీకి ఓ వ్యక్తి ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్ననల బ్యాంకు మేనేజర్ 100 కు డయల్ చేసాడు. దాంతో పెట్రోలింగ్ పోలీసులు వచ్చి న్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన కొంచెం గంగాధర్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.

## మూడున్నర ఏళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం.. హత్య

తిరుపతితిరుపతి జిల్లా వలమాడపేట మండలం ఎఏం పురంలో దారుణం జరిగింది. మూడున్నర ఏళ్ల బాలికకు ఒక యువకుడు చాక్లెట్లు ఆశ చూపి అత్యాచారయత్నం చేసాడు. బాలిక గట్టిగా కేకలు వేయడంతో హత్య చేసి పాతిపెట్టాడు. పాప కనిపించడం లేదని పోలీసులకు కుటుంబ సభ్యులు పిర్యాదు చేసారు. అనుమనాంతో పోలీసులు నిందితుడు సుశాంత్ ను అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఘటనపై సీఏం చంద్రబాబుగ్ర్భాంతి వ్యక్తం చేసారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలని కలెక్టర్కు సీఎం చంద్రబాబు ఆదేశం ఇచ్చారు.మరోవైపు, బాధిత కుటుంబాన్ని వైకాపా నేతలు రోజా, భూమన కరుణాకర్ రెడ్డి పరామర్శించారు. రోజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఇది సిగ్గుచేటు. ఇలాంటి ఘటనలు జరిగితే పవన్ తొక్కి నార తీస్తానన్నారు. తమందిని తొక్కి నార తీశారో పవన్ చెప్పాలి.

==========

# అమెరికా ఎన్నికలు..

## కీ రోల్ లో నేటివ్ ఇండియన్స్

న్యూఢిల్లీ, నవంబర్ 2, (న

అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మరో 3 రోజులే గడువు ఉంది. నంవంబర్‌లోకి ఎంటర్ అయ్యాం. దీంతో అగ్రరాజ్యం ఓటర్లు ఎన్నికల మూడ్‌లోకి వెళ్లారు. ఎవరికి ఓటేయాలో డిసైడ్ అవుతున్నారు. తమ అధినేత ఎవరు కావాలో నిర్ణయం తీసుకుంటున్నారు.అమెరికా ఓటర్లు తమ అధినేతను నిర్ణయం తీసుకునే పనిలో నిమగ్నం అయ్యారు. నవంబర్ 5న నిర్వహించే పోలింగ్‌లో తమ తీర్పును వెల్లడించేందుకు సిద్ధమవుతున్నారు. ఇకప్రపంచ దేశాలు కూడా అగ్రరాజ్యాధినేత ఎవవుతారు.. తమకు ఎవరు అయితే లాభం.. ఎవరు అయితే నష్టం అని లెక్కలు వేసుకుంటున్నాయి. యావత్ ప్రపంచ మంతా ఇప్పుడు అమెరికా వైపే చూస్తోంది. ఇందుకు కారణం లేకపోలేదు. ప్రపంచంలో ఉన్న మెజారిటీ దేశాలు అమెరికాపై ఆధారపడినవే. అందుకే అమెరికాకు జలుబు చేస్తే.. ప్రపంచానికి జ్వరం వస్తుందని చాలా మంది చెబుతుంటారు. ఈ ప్రభావం నుంచి బయటపడాలని ప్రయత్నాలు చేస్తున్నా.. బయటపడలేకపోతున్నాయి. అందుకే అధ్యక్ష ఎన్నిల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎ దురు చూస్తున్నాయి. ఇక భారతీయులు ఈసారి అమెరికా ఎన్నికల్లో ఎక్కువగా ఇన్‌వాల్వ్ అవుతున్నారు. ఎందుకంటే.. భారతీయుల భవితవ్యం నూతన అధినేతపైనే ఆధారపడి ఉంటుంది. ఎన్నికల్లో భారతీయుల ఓట్లు కీలకం కానున్నాయి. అందుకే తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. భారత వ్యతిరేకి ఎగిలిస్తే భారతీయుల అమెరికా కల చెదురుతుంది. అనుకూలమైన నేత గెలిస్తే అవకాశాలు పెరుగతాయి. ఎన్నికల రేసులో ఉన్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునర్న వ్యూహాలు పూర్తిగా భారతీయ రాజకీయాలను తలపిస్తున్నాయి.రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఈసారి ఎన్నికల్లో ఎక్కువగా భారత ప్రధాని నరేంద్ర మోదీని ఫాలో అవుతున్నారు. ఇటీవల ట్రంప్ పూర్తి గార్బేజ్ కలెక్షన్స్ చేసేవారి యూనిఫాంలో ప్రచారం చేశారు. కమలా హారిస్‌కు ఓటు వేస్తే చెత్త తప్ప ఏమీ ఉండదని ఇలా ప్రచారం చేశారు. దీనిని చూస్తే.. చాలా మందికి మోదీ గుర్తుకువచ్చారు. భారత్‌లో మోదీ కాంగ్రెస్‌ను ఇలాగే కార్నర్ చేశారు. మొదట చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. చాయ్ అమ్ముకునేవారితో మాట్లాడారు. తర్వాత పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగారు. సత్కారాలుచేశారు. ఇలా అనేక స్ట్రాటజీలు మోదీకి కలిసి వచ్చాయి. ఇప్పుడు ట్రంప్ కూడా ఇదే ఫాలో అవుతున్నారు.ఇక అమెరికా ఎన్నికల్లోనూ ట్రంప్ ఓటుకు నోటును పరిచయం చేస్తున్నారు. ఓటుకు నోటు అనేది దశాబ్దకాలంగా భారత్‌లో బాగా పెరిగింది. ఓటర్లు నేరుగా ఓటేస్తే ఎంత ఇస్తావని అడుగుతున్నారు. తమకు డబ్బులు ఇవ్వలేదని ఆందోళనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా తెలంగాణలో ఈ సంస్కృతి బాగా పెరిగింది. ఎన్నిక ఏదైనా డబ్బులే నడిపిస్తున్నాయి. ఇప్పుడు అమెరికాలో కూడా ఓటుకు నోటు సంస్కృతి వస్తోంది. ట్రంప్‌కు మద్దతు ఇస్తున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారు. నేరుగా డబ్బులు ఇవ్వకుండా ఓటు వేసేలా మోటివేట్ చేసేందుకు ఓ పిటిషన్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రోజుకు ఒకరు చొప్పున మిలియన్ డాలర్లు ఆఫర్ చేశారు. ఇస్తున్నారు కూడా. ఇది రాజ్యాంగ విరుద్ధమని అమెరిక ప్రభుత్వం విచారణ చేపట్టింది. మస్క్ ఓటుకు నోటు మాత్రమే కాదు.. ట్విట్టర్‌ను ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేస్తున్నారు. ఇండియా తరహాలో ఓటరు జాబితాలో తేడాలు.. బ్యాలెట్ బాక్సులు అంటూ ఆరోపణలు చేస్తున్నారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ మూలాలున్న ఓటర్లు తక్కువేం కాదు. మొత్తం ఓటర్లలో 6 శాతం భారతీయ అమెరికన్ ఓటర్లు ఉన్నారు. అందుకే ప్రచారంలో అభ్యర్థులు భారతీయులను విస్మరించలేని పరిస్థితి. ప్రధానంగా స్వింగ్ స్టేట్స్‌లో భారతీయుల ప్రభావం ఎక్కువ. ఇక్కడ గెలిచిన నేతలే అమెరికా అధ్యక్షులు అవుతారన్న సెంటిమెంట్ ఉంది. దీంతో భారతీయులకు అభ్యర్థులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇక పోటీలో ఉన్న కమలా హారిస్ భారతీయ మూలాలు ఉన్న నేత. ట్రంప్ భారత్‌తో బలమైన బంధం కోరుకుంటున్న నేత. ఈ నేపథ్యంలో భారతీయులు ఎటు మొగ్గుచూపుతారన్నది కీలకంగా మారనుంది. భారతీయ మూలాలు ఉన్న నేత అధ్యక్షురాలు కావాలని చాలా మంది భారతీయులు కోరుకుంటున్నారు. ఇక కొందరు ట్రంప్‌వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి మహిళగా ప్రమీలా జయపాల్ కేరళ నుంచి వెళ్లారు. 2016లో హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికలయ్యారు. అమెరికా సెనెటర్‌గా ఎన్నికైన తొలి భారత సంతతి అమెరికన్‌గా కమలా హారిస్ రికార్డుకు ఎక్కారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే.. ఆమె భారత సంతతి తొలి అధ్యక్షురాలు, అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్రకెక్కుతారు.ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిస్తే భారతీయులకు ఏంటి అన్న లెక్కలు వేస్తున్నారు. ట్రంప్ మొదటిసారి అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు అమెరికా భావజాలం విస్తృతం చేశారు. ఆయనది బీజేపీ తరహా రాజకీయం. మెజారిటీ ప్రజలను మైనారిటీలపైకి రెచ్చగొట్టి విజయం సాధించారు. ఇప్పుడు కూడా అదే తరహా ప్రచారం చేస్తున్నారు. అమెరికా ఫస్ట్.. అదర్స్ నెక్ట్స్ అన్నట్లు ప్రచారం చేస్తున్నారు. ఇక కమలా ప్రచారం హుందాగా ఉంది. భారతీయ వాసనలు ఉండడంతో సగటు అమెరికన్ కోరుకునే హుందాతనం ఆమెలో కనిపిస్తోంది. అగ్రరాజ్య గౌరవం నిలబెట్టాలన్న తీరు ఆమెలో కనిపిస్తోంది.ఇదిలా ఉంటే.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓట్లు ఎక్కువ వచ్చినా ఓడిపోయే అవకాశం ఉంటుంది. జార్జిబుష్ జూనియర్ మొదటిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు ఆయన కంటె డెమొక్రటిక్ పార్టీ అబ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. కానీ జార్జిబుష్ జూనియర్ గెలిచాడు. ఎందుకంటే.. అమెరికా ఎన్నికల ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. 50 రాష్ట్రాల్లో ఆధిక్యత సాధించడమే కీలకం. ఎక్కువ రాష్ట్రాల్లో మెజారిటీ సాధించడం కీలకం. మొదటి నుంచిర రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య రాష్ట్రాల వారీగా పోరు సాగుతోంది. కొన్ని రాష్ట్రాలు డెమొక్రాట్లకు, కొన్ని రాష్ట్రాలు రిపబ్లికన్లకు మద్దతు ఇస్తున్నాయి. స్వింగ్ స్టేట్స్ మాత్రం ఎటూ తేల్చడం లేదు. అందుకే ప్రతీ ఎన్నికల్లో ఏడు రాష్ట్రాలు కీలకం అవుతున్నారు

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు మదన్ మోహన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, నవంబర్ 02: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఐకెపి సదాశివనగర్ మండలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు మదన్ మోహన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, ఈ క్యాంటీన్ లో అల్పాహారం, భోజనం, పిండి వంటలు,స్నాక్స్, కేటరింగ్ తదితర ఆహారపదార్థాలతో మహిళ స్వయం సహాయ







సంఘాల ద్వారా నడపబడుతుంది అని అన్నారు. "మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శం" అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఐకెపి అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎయిడ్స్ పైన అవగాహన పెంచుకోవాలి : అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, నవంబర్ 02: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలోని,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో యూత్ ఫెస్ట్ లో భాగంగా పాఠశాల విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు హెచ్ఐవి/టిబి, రక్తదానం పైన జిల్లా స్థాయి రెడ్ రన్, క్విజ్ పోటీలు డ్రామా, రీల్స్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతివిభాగం నుండి మొదటి ప్రైజ్



(1000 రూపాయలు క్యాష్ ప్రైజ్,ద్వితీయ స్థానం (750 రూపాయలు క్యాష్ ప్రైజ్, అలాగే తృతీయ స్థానం (500క్యాష్ ప్రైజ్ లను శనివారం అదనపు జిల్లా కలెక్టర్ ఎల్ బి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీద విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డిఆర్ రాధిక డిపిఎమ్ సుధాకర్, డిఎఎ మహేష్ అలాగే సౌత్ క్యాంపస్ ప్రొఫెసర్ అంజయ్య,విద్యార్థులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు,ఎస్ ఆర్ కె డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు టీచర్లు లెక్చరర్స్ పాల్గొన్నారు.

# తిరుచానూరు పంచాయతీ శాఖ,టీటీడీ హెల్త్ డిపార్ట్మెంట్ సమీక్ష

తిరుపతి: శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను పంచాయతీ శాఖ, టిటిడి హెల్త్ డిపార్ట్మెంట్ సమన్వయంతో విజయవంతంగా సేవలను అందిస్తాం అని తిరుచానూరు ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి ఈవోపీఆర్డి మాధురి స్పష్టం చేశారు... తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 28 నుండి డిసెంబర్ 6 వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో స్థానికంగా గల తోళ్ళప్ప గార్డెన్ లో పంచాయతీ శాఖ టీటీడీ హెల్త్ డిపార్ట్మెంట్ వారు టిటిడి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి మాధురి మాట్లాడుతూ శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను పంచాయతీ శాఖ, టిటిడి హెల్త్ డిపార్ట్మెంట్ సమన్వయంతో విజయవంతంగా సేవలను అందిస్తాం అని అన్నారు. ముఖ్యంగా పంచమి తీర్థం రోజున 1,50,000 మంది యత్రికులు వస్తారని ఆశిస్తున్నామని వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని వీధి కుక్కలను ఆవులను నియంత్రిస్తామని స్పష్టం చేశారు. శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి యూనిట్ ఆఫీసర్, కులశేఖర్ పద్మావతి టెంపుల్ సానిటరీ ఇన్స్పెక్టర్, టిటిడి సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దీపావళికి పేలని పొలిటికల్ బాంబులు

హైదరాబాద్, నవంబర్ 2,

తెలంగాణలో దీపావళికి ముందే పొలిటికల్ బాంబులు పేలతాయి. తొమ్మిది నుంచి పది మంది కీలక నేతలు అరెస్టులు ఉంటాయి. వారు చేసిన తప్పులకు సంబంధించిన పక్కా ఆధారాలు సేకరించాం అని సియోల్‌లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగ ముగిసింది... కానీ బాంబులు పేలలేదు. పొలిటికల్ బాంబులు పేలతాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వారం క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. దీపావళి టాపాసుకన్నా ముందే.. ఈ బాబులు పేలతాయని పేర్కొన్నారు. సియోల్ పర్యటన ముగిసిన తర్వాత ఇండియా బయల్దేరే ముందు ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. పర్యటన ముగిసింది. మంత్రుల బృందం ఇండియాకు వచ్చింది. దీపావళి పండుగ కూడా ముగిసింది. కానీ, తెలంగాణ అంతా గురు, శుక్రవారాల్లో దీపావళి బాంబులే బాగా పేలాయి. జన్వాడ ఫామ్‌హౌస్ విషయంలో ఓ పొలిటికల్ బాంబు పేలినట్లు అనిపించినా.. అది కూడా తుస్సుమంది. దీంతో ఇప్పుడు రేవంత్ సర్కార్‌పై, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. మంత్రి పొంగులేటి తెలంగాణ ప్రజలను ఫూల్స్ చేశారని అంటున్నారు. ఇక పొలిటికల్ బాంబులు ఎలా పేల్చాలో గులాబీ బాస్ కేసీఆర్ దగ్గర సీఎం రేవంత్‌రెడ్డి ట్రైనింగ్ తీసుకోవాలని సూచిస్తున్నారుమాటల మాంత్రికుడు కేసీఆర్. ఇది ఎవరూ కాదనలేని నిజం. అంతటి మాటల మాంత్రికుడికే గత ఎన్నికల్లో చెక్ పెట్టిన ధీరుడు రేవంత్‌రెడ్డి. బీఆర్ఎస్‌ను చిత్తుచేసి గత నవంబర్‌లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. అంతేకాదు.. పార్టీని గెలిపించిన యోధుడిగా సీఎం పీటం దక్కించుకున్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం అంత ఈజీ కాదు. కానీ అది రేవంత్‌రెడ్డికే సాధ్యమైంది. ఇక ఈ విజయం కేసీఆర్‌ను బాగా కుంగదీసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఎదుట తల ఎత్తుకుని నిలబడలేని పరిస్థితి. అందుకే అసెంబ్లీకి కూడా రాలేకపోతున్నారు. అయితే ఇంతటి ధీరుడు అయిన రేవంత్‌రెడ్డి మాత్రం పాలనలో ప్రత్యర్థులను కట్టడి చేయలేకపోతున్నారు. కేసీఆర్‌ను మరిపించేలా పాలన చేయలేకపోతున్నారు. మరో నెల రోజుల్లో సీఎం పదవికి ఏడాది పూర్తి కావొస్తుంది. కానీ రేవంత్ తన మార్కు పాలన చూపించారా.. రాజకీయ పరిణతి ప్రదర్శించారా? కేసీఆర్‌లా చాజకీయ చతురత ప్రదర్శించారా.. అనే ప్రశ్నలకు రేవంత్‌కు కేవలం పాస్ మార్కులు మాత్రమే వస్తున్నాయి. హామీల అమలు పక్కన పెడితే.. రాజకీయ ప్రతిభ, చతురత అన్నది నాయకుడుకి చాలా అవసరం. ఇది రేవంత్‌రెడ్డిలో లోపించిందనే చెప్పాలితెలంగాణ ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ 67 సీట్లతో అధికారంలోకి వచ్చింది. అంటే భారీ మెజారిటీ ఏం కాదు. కానీ కేసీఆర్ తన రాజకీయ చతురత ఉపయోగించి కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ ఎమ్మెల్యేలను టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. మజ్లిస్‌ను తనకు అనుకూలంగా మార్చుకున్నారు. 2018 ఎన్నికల నాటికి పార్టీని తిరుగులేని శక్తిగా మార్చారు. కానీ రేవంత్ ఏడాది పాలన చూస్తే అలాంటి చతురత ఏమీ కనిపించడం లేదు. కేసీఆర్ పొలిటికల్ గేమ్‌కు అందరూ ఫిదా అయ్యారు. కానీ, రేవంత్ గేమ్ పేలవంగా ఉంది. దీంతో కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు కూడా ఇపుపడు ఎందుకు చేరామా అని బాధపడుతున్నారు.ఇక రేవంత్ విషయానికి వస్తే చేతలకాన్నా.. మాటలే ఎక్కువ. ఆయన ప్రభుత్వంలో కీలక మంత్రులు సైతం అదే పరిస్థితి. విపక్ష బీఆర్ఎస్‌ను ఖాళీ చేయిస్తామన్న మాట కాకున్నా.. ప్రతిపక్ష హోదా అన్నా లేకుండా చేయలేకపోయారు. మాటలు మాత్రం బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని పెద్దపెద్ద మాటలు చెప్పారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా గెలవలేదు. కనీసం ఆపరేషన్ ఆకర్ష్ ద్వారా దానం నాగేందర్, అరికెపూడి గాంధీ మినహా మరెవరినీ పార్టీలో చేర్చుకోలేకపోయారు. దీంతోఆయన ఆపరేషన్ ఆకర్ష్ ఓ ఫ్లాప్ షోగా మారింది. బీఆర్ఎస్‌ను ఖాళీ చేస్తామన్నది బిల్డప్పే అన్న అభిప్రాయం ప్రజల్లోనెలకొంది.రేవంత్‌రెడ్డి లాగానే ఆయన మంత్రుల మాటలు కూడా పేరు గొప్ప ఊరు దిప్ప అన్నట్లుగా ఉన్నాయి. తాజాగా పొంగులేటి చేసిన పొలిటికల్ బాంబుల మాటలన్నీ తుస్సుమన్నాయి. బాంబుల విషయం పక్కన పెడితే.. కనీసం సీమ టపాకాయలా కూడా పేలలేదు. దీంతో కేవలం రేవంత్‌లాగానే సంచలనాలకే మాటలు పరిమితం అవుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇది రేవంత్ సర్కార్ అసమర్థపాలనకు నిదర్శనమన్న భావన కలుగుతోంది.రాజకీయంగా ఓ నిర్ణయం తీసుకున్న తర్వాత ముందుకే వెళ్లాలి. యూటర్న్ తీసుకోకూడదు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి నిలబడలేకపోతున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పొలిటికల్ బాంబులు పేల్చడంలో ఆయన మరింత పరిణతి సాధించాలి. ఒకవేళ అంతటి నైపుణ్యం రాలేదనుకుంటే.. ప్రకటనలు చేయడం, చేయించడం మానుకోవాలి. ఆయన, ఆయన మంత్రులు చేస్తున్న మాటలు, సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు రివర్స్‌గా కాంగ్రెస్‌కే తాకుతున్నాయి.

====================

# మూసీ పునరుజ్జీవ అడుగులు..

హైదరాబాద్, నవంబర్ 2,

ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ చేస్తామని, హుస్సేన్ సాగర్‌ను శుద్ధి చేస్తామని, లండన్‌లోని థేమ్స్‌ను పోలి ఉండేలా మూసీ నదిని పునరుద్ధరిస్తామని రాజకీయ నాయకులు చాలా కాలంగా వాగ్దానం చేస్తూనే ఉన్నారు..మనం వింటూనే ఉన్నాం. కానీ ఇప్పుడు మూసీపై ప్రకటనలే కాదు.. పునరుజ్జీవం దిశగా కాంగ్రెస్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. ఒకటిన్నర లక్షల కోట్లతో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆల్రెడీ ప్రకటించారు. అందుకు తగ్గట్లుగానే అడుగులు వేస్తున్నారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్



ప్రభుత్వం మొట్టమొదట మూసీ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది. సీఎం రేవంత్ రెడ్డి వరుసగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, మూసీ నది పునరుద్ధరణ కోసం ప్రణాళికలు ఫైనల్ చేసే పనిలో ఉన్నారు. 15 రోజుల్లో గోదావరి నీటిని గండిపేటకి తరలించేందుకు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని బావిస్తోంది రాష్ట్ర సర్కార్.మూసీ ప్రాజెక్టు తొలి దశలో గండిపేట నుండి బాపూఘాట్ వరకు పనులు పూర్తి చేయుడానికి చర్యలు తీసుకుంటున్నారు. బాపూఘాట్ ప్రాంగణంలో ప్రపంచంలోనే అతి పెద్ద గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ విగ్రహం ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోంది. మూసీ పునరుజ్జీవనపై విపక్షాలు లేనిపోని రాద్ధాంతం చేశాయి.. చేస్తున్నాయి. చివరకు మెత్తబడినట్టు కనిపిస్తోంది. మొదట్లో మొండి కేసిన విపక్ష పార్టీలు, ప్రభుత్వం చేపడుతున్న చర్యలు చూసి సాధ్యమేనన్నది కొందరి నేతల్లో మొదలైంది.మూసీ పునరుజ్జీవనకు తాము అడ్డంకి కాదని, అక్కడి ప్రజలకు న్యాయం చేయాలన్నదే తమ ఆలోచనగా చెప్పుకొచ్చారు. ఓ వైపు అధికారులతో వరసగా సమీక్షలు చేస్తున్నారు సీఎం రేవంత్. గండిపేటలో గోదావరి నీళ్లు నింపేందుకు టెండర్లు పిలిచేందుకు సిద్ధమవుతున్నారు.రెండు వారాల్లో టెండర్లను పిలవనుంది తెలంగాణ ప్రభుత్వం. తొలి దశలో గండిపేట నుంచి బాపూఘాట్ వరకు పనులు చేపట్టనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా బాపుఘాట్‌ను సుందరీకణపై దృష్టి పెట్టింది. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ప్రపంచంలో అతిపెద్ద గాంధీ విగ్రహం పెట్టాలని ఆలోచన చేస్తోంది.బాపుఘాట్ దగ్గర ఎస్టీపీలతో నీటి శుద్ధి కోసం టెండర్లకు సిద్ధమవుతోంది. మూసీ నదిలో ప్రవేశించే నీటిని శుద్ధి చేయడం వల్ల నది ప్రక్షాళన చేయాలన్నది ప్రభుత్వం ప్లాన్. శుద్ధి చేసిన నీరు నదిలో కలుస్తుండడంతో కాలుష్యం తగ్గనుంది.ఇందుకోసం ఈ వారంలో దీని కోసం టెండర్లు పిలవాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇక మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్ సాగర్‌కు నీటిని తరలించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. మొత్తానికి ఫస్ట్ ఫేజ్‌ను నాలుగైదు నెలల్లో పూర్తి చేయాలని భావిస్తోంది.అంతేకాక, ఈ ప్రాంతం అభివృద్ధి చెందేలా, సుందరీకరణ పనులు చేపట్టడం ద్వారా హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.మూసీ నదిలో ప్రవేశించే నీటిని శుద్ధి చేయడం ద్వారా నది ప్రక్షాళన చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రక్రియలో ఎస్టీపీలను రూ. 7 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. శుద్ధి చేసిన నీరు మూసీలో కలుస్తుండటంతో, ఈ నది కాలుష్యం తగ్గనుంది. దీని కోసం ఈ వారం లో టెండర్లను పిలవనుంది ప్రభుత్వం. ఇందుకు మల్లన్న సాగర్ నుండి ఉస్మాన్ సాగర్‌కు నీటిని తరలించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు తొలి దశ పనులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారు. ముఖ్యంగా మూసీ పరిసర ప్రాంతాల శుభ్రత, సుందరీకరణ పనులు వేగంగా జరిగేందుకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టు ప్రారంభమవడం ద్వారా మూసీ నది పునరుద్ధరణకు కొత్త వెలుగులు తేవడమే కాకుండా, నగరంలోని ప్రజలకు పరిశుభ్ర నీటి వనరులు అందించడం కూడా సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తోంది.

# అర్ధం కానీ రేవంత్ వ్యూహం

హైదరాబాద్, నవంబర్ 2,

మరో ఏడాదిలో కేసీఆర్ పేరు ఎక్కడా వినపడకుండా చేస్తా. కేటీఆర్‌తోనే కేసీఆర్‌ను బయటకు రాకుండా చేస్తా. తర్వాత కేటీఆర్, హరీష్ పోటీలో కేటీఆర్ కనిపించకుండా పోతాడు. హరీష్ ను ఎలా డీల్ చేయాలో మాకు తెలుసు "... ఈ కామెంట్స్ అన్నీ సీఎం రేవంత్ రెడ్డివి. ఆయన ఎక్కడ అన్నారు అంటే ఆధారాలు ఉండవు. ఎందుకంటే ఆఫ్ ది రికార్డుగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇష్టాగోష్టి మాటలు. మీడియా ప్రతినిధులతో మాట్లాడితే ఆటోమేటిక్ గామీడియాలో వస్తాయి. వచ్చాయి కూడా. ఈ మాటలు విన్న తర్వాత బీఆర్ఎస్ నేతలకు బీపీ రాకుండా ఉంటుందా ?. వచ్చింది కూడా. చాలా మంది వచ్చి ..కేసీఆర్ పేరును లేకుండా ఎవరూ చేయలేరని ప్రకటించారు.రేవంత్ రెడ్డి ఇలాంటి చిట్ చాట్‌లలో చాలా సార్లు సీరియస్ కామెంట్స్ చేశారు. అన్నీ రాజకీయపరమైనవే. వాటిపై బీఆర్ఎస్ నేతలు ఆవేశపడుతూంటారు. వివాదం అయినప్పుడు అసల రేవంత్ ఎక్కడ ఆ మాటలు అన్నారని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తే బీఆర్ఎస్ వద్ద సమాధానం ఉండదు. అందుకే హరీష్ రావు చాలా సార్లు రేవంత్ రెడ్డి చిట్ చాట్‌లలో చేస్తున్న వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు. తప్పుదోవ పట్టించేందుకు రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నిజానికి రేవంత్ రెడ్డి ఇలాంటి పొలిటికల్ చిట్ చాట్‌లను తన రాజకీయ వ్యూహాల కోసం వినియోగించుకుంటారని అనుకోవచ్చు. కీలకమైన వ్యాఖ్యలు చేసి వాటి మీద వచ్చే రెస్పాన్స్ అంచనా వేసుకుంటారని..దానికి తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకుంటారని అంటున్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లోనే ఉంటున్నారు. కేటీఆర్‌కు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. ఆయనకు తోడు హరీష్ రావు ఉంటున్నారు. అయితే కేసీఆర్ బయటకు రావాలని రేవంత్ కోరుకుంటున్నారు. గతంలో అనేక సార్లు సవాళు చేశారు. అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు. ఎంత సమయం కావాలంటే అంత సమయం ఇస్తామని చెప్పారు. కేసీఆర్ బయటకు రాలేదని చాలా సార్లు సీరియస్ కామెంట్లు చేశారు. ఇప్పటికీ కేసీఆర్ బయటకు వచ్చి తనతో పోటీగా రాజకీయాలు చేయాలని రేవంత్ అనుకుంటున్నారు.అందుకే ఎప్పటికప్పుడు కేసీఆర్ ను .. బీఆర్ఎస్ ను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. తమకు సమ ఉజ్జి కేటీఆర్ ఏ మాత్రం కాదని కేసీఆర్ అనే అనుకుంటున్నారని ఆయన వస్తేనే రాజకీయంగా తన శక్తి సామర్థ్యాలను పూర్తి స్థాయిలో బయట పెట్టుకోవచ్చని రేవంత్ అనుకుంటున్నట్లుగా కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే రేవంత్ మాటలపై బీఆర్ఎస్ నేతలు ఎప్పటికప్పుడు విమర్శలు గుప్పిస్తున్నారు కానీ..కేసీఆర్ వైపు నుంచి స్పందన రావడం లేదు. కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగిసినప్పటి నుంచి ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు. కనీసం పార్టీ కార్యక్రమాల గురించి పట్టించుకోవడం లేదు. ఎవరైనా పార్టీ నేతలు పుట్టిన రోజు లేదా మరో సందర్భంగా ఆశీర్వాదం కావాలని అడిగే ఒకటి, రెండు నిమిషాలు ఆశీర్వాదం ఇచ్చి పంపిస్తున్నారు కానీ రాజకీయాలు మాట్లాడటం లేదు. కేటీఆర్, హరీష్ రావులకు అయినా దిశా నిర్దేశం చేస్తున్నారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. రేవంత్ చిట్ చాట్లలో చేస్తున్న కామెంట్స్ పూర్తిగా కేసీఆర్ ను మళ్లీ బయటకు తీసుకు వచ్చే వ్యూహామే అయితే.. బీఆర్ఎస్ ఆ ట్రాప్‌లో పడలేదని అనుకోవచ్చు.

# రియల్ పుష్ప... ఆయిల్ ట్యాంకర్ లో మత్తు పదార్థాలు

అదిలాబాద్, నవంబర్ 2, (

మీకు పుష్ప సినిమా గుర్తుండే ఉంటుంది. ఆ సినిమాలో ట్యాంకర్ల మాటున ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తుంటారు. సరిగ్గా అలాంటి ప్లాన్‌తోనే కొందరు గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడ్డారు. అనుమానంతో పోలీసులు చెక్ చేయగా.. అసలు విషయం వెలుగు చూసింది. దీన్ని చూసిన పోలీసులు షాకయ్యారు. ఈ ఘటన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. అయితే, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా మాత్రం ఆగడం లేదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఓ ట్యాంకర్ వచ్చి ఆగింది. అనుమానం వచ్చిన పోలీసులు ట్యాంకర్‌ను పక్కన ఉంచి తనిఖీలు చేపట్టగా అందులో గంజాయి లభించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అంతరాష్ట్ర సరిహద్దు అయిన వాంకిడి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు.వాంకిడి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆసిఫాబాద్ వైపు నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న ట్యాంకర్ అనుమానాస్పదంగా కనిపించింది. దీంతో పోలీసులు తనిఖీ చేయగా.. భారీగా గంజాయి లభ్యమైంది. ట్యాంకర్ మధ్య భాగంలో ప్రత్యేకంగా తయారు చేసిన అరల్లో గంజాయిని గుర్తించారు. డ్రైవర్ బల్వీర్‌సింగ్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడిగా గుర్తించారు. మహారాష్ట్రకు చెందిన అరబింద్ అనే వ్యక్తి డ్రైవర్‌ను గంజాయి సరఫరా కోసం రాజమండ్రికి పంపాడని, గంజాయిని అక్కడ లోడ్ చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో వాంకిడిలో దొరికిపోయినట్లు పోలీసులు తెలిపారు.ఇందులో మొత్తం 145 గంజాయి ప్యాకెట్స్, ఒక్కొక్కటి సుమారు 2 కేజీల చొప్పున, మొత్తం 290 కిలోల బరువు ఉందని, దీని విలువ సుమారుగా రూ.72.50 లక్షలు ఉంటుందన్నారు. ట్యాంకర్‌తో పాటు నిందితుని వద్ద నుంచి ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ట్యాంకర్ డ్రైవర్‌ను అరెస్ట్ చేశామని.. గంజాయి సరఫరాలో ముఖ్య నిందితుడు అయిన అరబింద్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందంను మధ్యప్రదేశ్‌కు పంపినట్లు ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు తెలిపారు.

====================

# మాజీమంత్రి మేరుగు నాగార్జునపై రేప్ కేసు

విజయవాడ: కాంట్రాక్టు పనులు, ఉద్యోగం ఇప్పిస్తానని తన వద్ద డబ్బు తీసుకుని తిరిగివ్వకపోగా శారీరకంగా వాడుకున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నేత మేరుగు నాగార్జునపై విజయవాడకు చెందిన మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో మేరుగు నాగార్జునపై పోలీసులు అత్యాచారం, మోసం కేసులు నమోదు చేసారు. మాజీ మంత్రికి సహకరించి, బాధితురాలిని బెదిరించిన ఆయన పీఏపై బెదిరింపుల కేసు నమోదు చేసారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో అగ్ని ప్రమాదం

హైదరాబాద్హైదరాబాద్ పాతబస్తీ సంతోష్ నగర్లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది అక్కడికక్కడే మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, కారణం తెలియాల్సి ఉంది.

# జనావాసాల్లోకి నెమలి

హైదరాబాద్అజంపురాలో జనవాసాల మధ్య జాతీయ పక్షి నెమలి వచ్చింది. ఈ విషయం గమనించిన స్థానిక వ్యాపారి మహమ్మద్ అంజద్ పట్టుకొని చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి పోలీసులకు అప్పగించారు. నెమలి ఎక్కడినుండి జనవాసాల్లోకి వచ్చిందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. జాతీయ పక్షిని అటవీ అధికారులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు

# శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు ఉద్రిక్తత

హైదరాబాద్శ్రీనగర్ ఎల్లారెడ్డిగూడెలో హై టెన్షన్ కరెంట్ వైర్లు తెగిపడ్డాయి. దాంతో అక్కడి సబ్ స్టేషన్ ముందు ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వ స్కూల్ పై కరెంటు లైన్ పడ్డాయి. విద్యార్థులకు ప్రమాదం తప్పింది. జనవాసాల మధ్య నుంచి 34 కేవి హై టెన్షన్ లైన్ తొలగించాలంటూ స్థానికులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు.

# కూతురు పుట్టిన రోజున రక్త దానం చేసిన తండ్రి సాయినాథ్ రక్త దానం చెయ్యండి ప్రాణ దాతలు కండి.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 2: నిర్మల్ జిల్లా బైంసా సాయినాథ్ పాప అయిన షెల్కే ఐశ్వర్య పుట్టిన రోజు నా తన కూతురి ఆనందం కోసం రక్త దానం చేసి మరి ఒకరికి ప్రాణ దానంగా ఉపయోగపడుతుంది అని భావించారు. అ






ఆలోచన వచ్చిన వెంటనే సంగే సాయినాథ్ కి చెప్పగా హమారా సహారా యూత్ స్టేట్ ప్రెసిడెంట్ అయ్యూబ్ అహ్మద్ కి సంచారం ఇవ్వగా వారు వచ్చి రక్త దానం చేసి తన అనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో హమారా సహారా యూత్ స్టేట్ ప్రెసిడెంట్ అయ్యుబ్ అహ్మద్. మరియు వాజీద్ అలి. మరియు భైంసా టౌన్ ప్రెసిడెంట్ తంజిద్ కషిఫ్.సంగే సాయినాథ్. మరియు సురేష్.మరియు బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు .రక్త దానం చెయ్యండి ప్రాణ దాతలు కండి.

## ఉపకులపతుల సమావేశంలో బాసర ఆర్జీయూకేటీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 2: నిర్మల్ జిల్లా బాసర త్రిబుల్ ఐటీ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో



ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉన్నత విద్యా మండలి చైర్మన్ తో పాటు అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్లు ముఖ్యమంత్రి గారితో జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విద్యామండలి, వీసీలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ ఆర్జీయూకేటీ బాసర పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసి ప్రమాణాలను పెంచే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## కీ.శే.పాశం నరసయ్య సంస్మరణ సభలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సూర్యాపేట జిల్లా బ్యూరో(భారతశక్తి) నవంబర్02:

హుజూర్ నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో శనివారంమాజీ ఎంపీటీసీ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కీ.శే పాశం నరసయ్య సంస్మరణ సభకు హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరై పాశం నరసయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి పాశం నరసయ్య చేసిన సేవలను కొనియాడారు. పాశం నరసయ్య



కుమారుడు పాశం రామరాజు మరియు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నియోజకవర్గ ప్రెసిడెంట్ షేక్ సైదా, కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు మన్సూర్ అలీ గౌడ సొసైటీ ప్రెసిడెంట్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ మరియు ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మేళ్లచెరువు మొక్కంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముషం సత్యనారాయణ, బంటు సైదులు, పోతన బోయిన రామ్మూర్తి, మాజీ గ్రంథాలయం చైర్మన్ బెంజిమెన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో చిరుత సంచారం.... స్థానికుల్లో భయాందోళన

### పశువులు నష్టపోయిన వారికి పరిహారం అందిస్తాం. బైంసా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, నవంబర్ 2: నిర్మల్ జిల్లా కుంటాల తెలంగాణ మరియు మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నటువంటి అటవీలో వన్యప్రాణాల యొక్క మూమెంట్ ఉంటది పులులు అనేవి ఎప్పుడెప్పుడు వస్తూ ఉంటాయి అటవీకి అనుకూలంగా ఉన్న గ్రామాలలో ఉన్న ప్రజలు అప్రమంతంగా ఉండాలని అటవీ శాఖ రేంజ్ అధికారి వేణుగోపాల్ అన్నారు. అదేవిధంగా అటవీ కి అర కిలోమీటర్ లోపల వెళ్లకుండా. తర్వాత పశువులు మేపే వాళ్లు కర్రకు గజ్జలు కట్టుకోవాలని అన్నారు ఆ శబ్దంతో వెంట పడకుండా అది వెళ్ళిపోతుందని తెలిపారు. మరియు అడివిలో జంతువుపై పులి దాడి చేసినట్లయితే అక్కడినుండి వెళ్లిపోవాలని అన్నారు. తర్వాత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు మరియు దాన్ని తరిమికొట్టే ప్రయత్నం చేయకూడదని మరియు జంతువు పై పులి దాడి చేసిన ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లిస్తారని అన్నారు.

అటవీ ప్రాంతంలో సూర్యపూర్ కు చెందిన కుంచేపు సాయన్న. కు చెందిన లేగ దూడను చేనులో చిరుత పులి దాడి చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఈ విషయం తెలుకున్న అటవీ శాఖ అధికారులు సందర్శించి, గ్రామస్తులతో మాట్లాడారు. చిరుత నుండి ఎలా రక్షించుకోవాలి, అలాగే చిరుత పులి అడవి లోపలే ఉండేట్లు చర్యలు చేపడుతున్నం అన్నారు. పశువులు,గొర్రెలు నష్ట పోయిన వారికి ప్రభుత్వం తరపున నష్ట పరిహారం ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్





రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్, ఎఫ్ ఎస్ కీర్తి,ఎఫ్బిఓ హరిత, లీనిన్, శంకర్, అటవీ శాఖ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మీ సేవలు మాకు స్ఫూర్తిదాయకం : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)నవంబర్2:

ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించహిన మీరూ నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం అవుతారని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు తెలిపారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి సోమవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని, పదవీవిరమణ పొందుతున్న ఆర్.ఎస్.ఐ అబ్దుల్ ఖయ్యుమ్, ఎస్.ఐ గణపతి, ఎ.ఎస్.ఐ లు సాంబయ్య, రుషేంద్రమని, నర్సింహులు, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ లు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ ఆర్.ఐలు సతీష్, స్పర్జన్ రాజ్, శ్రీధర్,ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్ తో పాటు పదవీవిరమణ పోందిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, నవంబర్ 02: జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు.



మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.

జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ద ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు.

జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలునిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.

రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు ధాన్యం కొనుగోళ్ళ ప్రారంభించడం జరుగుతున్నాయని తెలిపారు. కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అవసరమైన గోదాం లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ. గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా బారాస ప్రభుత్వం ఇవ్వలే.

గడ్డం వంశి కృష్ణ ( పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు ).

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 2, ( భారత శక్తి )కుల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తే దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ అవుతుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం.వంశీకృష్ణ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాలోని ఓ ఫంక్షన్ హాల్ లో శనివారం తెలంగాణ ప్రభుత్వ సమగ్ర ఇంటింటి సర్వే సమీక్ష సమావేశం కార్యక్రమంకు హాజరైన ఎంపీ ఈ విధంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరం. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జనాభా ప్రతిపాదికన కుల గణన చేపట్టాలి. అప్పుడే ఆయా సామాజిక వర్గాల జనాభా



ప్రతిపాదికన ప్రభుత్వం చేపట్టే సంక్షేమం అభివృద్ధి పథకాలను అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. తెలంగాణలో గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలే, చాలామంది నిరుద్యోగులు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. కుల గణన కార్యక్రమును విజయవంతం చేస్తే దేశానికి రోల్ మండలగా తెలంగాణ అవుతుందని ఎంపీ గడ్డం. వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అధ్యక్షురాలు సురేఖ, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం పక్కాగా వేయాలి, ధాన్యంలో చెత్త లేకుండా ప్యాడీ క్లీన్ చేయాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, నవంబర్ 02: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం పక్కాగా వేయాలని, ధాన్యంలో చెత్త లేకుండా ప్యాడీ క్లీన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున రామారెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్



సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యంను శుభ్ర పరచాలని(ప్యాడీ క్లీన్) మానిటరింగ్ అధికారిని ఆదేశించారు. అలాగే 40 కిలోల 600 గ్రాముల ధాన్యం బస్తాలో నింపి పక్కాగా తూకం వేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రాం మోహన్, మానిటరింగ్ అధికారి యు. సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షుడుగా భూమన ప్రమాణ స్వీకార మహొత్సవం..!

**–నవంబర్ 3న తిరుపతిలో భారీ బహిరంగ సభ**

**–ఏర్పాట్లను పర్యవేక్షించిన ముఖ్య నేతలు**

**–భూమనతో కలిసి చెవిరెడ్డి సభా స్థలి పరిశీలన**

తిరుపతి జిల్లా ప్రతినిధి, నవంబర్ 2 (భారతశక్తి): ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా భూమన కరుణాకర్ రెడ్డిని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం విధితమే. ఈ మేరకు ఆయన నవంబర్ 3వ తేదీన పదవీ బాధ్యతల స్వీకారం చేయనున్నారు. తిరుపతి సమీపంలోని 150 అడుగుల జాతీయ రహదారికి ఆనుకుని బహిరంగ స్థలంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం జిల్లా పార్టీ నూతన అధ్యక్షుడు భూమనతో పాటు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్థానిక పార్టీ నేతలతో కలసి సభాస్థలిని పరిశీలన చేశారు.

లిపార్టీ నేతలు, కార్యకర్తలు తరలి రండి..

ఈనెల 3వ తేదీన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడిగా భూమన



కరుణాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో జిల్లా నలుమూలల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పంచాయతీ నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పూతలపట్టు – నాయుడు పేట జాతీయ రహదారికి ఆనుకొని సదరన్ స్పైస్ హొటల్ సమీపంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు జరిగే భారీ బహిరంగ సభను విజయ వంతం చేయాలని చెవిరెడ్డి కోరారు.

## ఆ ముగ్గురిలో ఎవరిని తీసుకుంటారు?

# పాంటింగ్ 'వ్యూహాత్మక' వ్యాఖ్యలు

ఐపీఎల్ రిటెన్షన్ ప్రక్రియ ముగిసిన తర్వాత అన్ని ఫ్రాంచైజీల కంటే పంజాబ్ కింగ్స్ (( వద్ద మెగా వేలానికి సొమ్ము (రూ.110 కోట్లు) మిగిలిఉంది. కేవలం ఇద్దరిని మాత్రమే రిటైన్ చేసుకోవడంతో జట్టులో పెను మార్పులకు సిద్ధమైనట్లు స్పష్టమైంది. అదీనూ కేవలం ఇద్దరే అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లు కావడం గమనార్హం. శశాంక్ సింగ్(రూ.5.5 కోట్లు), ప్రభ్ సిమ్రన్ సింగ్ (రూ.4 కోట్లు)ను అట్టిపెట్టుకుంది. ఇక మెగా వేలంలో కీలక ప్లేయర్లను తీసుకోవాలనే ఉద్దేశంతో ఉంది. అందులోనుంచి ఒకరికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించనుంది. ఐపీఎల్ ఆయా జట్లకు సారథులుగా వ్యవహరించిన రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ వంటి భారత స్టార్లు ఈ రేసులో ఉన్నారు. వీరిలో ఒకరిని పంజాబ్ తీసుకుంటుందనే వార్తలు వినిపిస్తున్నాయి. వీటిపై ఇటీవల ప్రధాన కోచ్‌గా నియమితులైన రికీ పాంటింగ్ స్పందించాడు.



"కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. రిటెన్షన్ లిస్ట్‌తో నా ప్రయాణం ప్రారంభమైంది. మా వ్యూహం స్పష్టంగా ఉంది. కేవలం ఇద్దరు అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లను మాత్రమే అట్టిపెట్టుకొని వేలంలోకి వస్తున్నాం. కొత్త స్క్వాడ్‌ను తీసుకోవడానికి మా పర్సులో సొమ్ము కూడా బానే ఉంది. గత సీజన్లలో మెరుగైన ప్రదర్శన చేయలేదు. ఈసారి మాత్రం పంజాబ్‌ను ప్లేఆఫ్స్ రేసులో నిలిపేందుకు ప్రయత్నిస్తాం. అందులోభాగంగా కోచింగ్ సిబ్బందిని మార్చుకున్నాం.

ఈసారి మెగా వేలంలో స్టార్ ప్లేయర్లు రాబోతున్నారు. రిటెన్షన్ వ్యవహారంపై కాస్త ఆశ్చర్యమేసింది. కొందరు విదేశీ క్రికెటర్లను అట్టిపెట్టుకొన్న ఫ్రాంచైజీలు.. భారత స్టార్లను మాత్రం పక్కనపెట్టడం షాక్‌కు గురిచేసింది. పంత్, శ్రేయస్, కేఎల్ రాహుల్ నాణ్యమైన ఆటగాళ్లు. ఐపీఎల్ రిటెన్షన్ జాబితాను చూశాక.. ప్రతి జట్టూ కొత్తగా ప్రయాణాన్ని మొదలుపెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు అనిపించింది. వేం కూడా జట్టు సమతూకంగా ఉండేలా చూస్తాం. మెగా వేలంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. కోచింగ్ బృందంగా మాపై చాలా బాధ్యతలనే మేనేజ్‌మెంట్ పెట్టింది" అని పాంటింగ్ తెలిపాడు.

## సీఎస్కే ఆల్‌రౌండర్.. బీసీసీఐ

# రూల్స్‌తో మెగా వేలంలోకి కష్టమే

ఐపీఎల్ 2025 (%ఖ్రూా% 2025) రిటెన్షన్ ప్రక్రియ ముగిసిపోయింది. మెగా వేలంలోకి స్టార్ క్రికెటర్లు వచ్చేయడం ఖాయమైంది. నవంబర్ మూడో వారంలో ఆక్షన్ జరగనుంది. తమ పేర్లను నమోదు చేసుకోవడానికి ఇంకా సమయం ఉంది. రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, సిరాజ్‌తోపాటు విదేశీ స్టార్ క్రికెటర్లు కూడా ఈ జాబితాలో ఉంటారు. అయితే, ఇంగ్లండ్ కెప్టెన్, స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ మాత్రం ఐపీఎల్ వేలంలోకి వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. అందుకు కారణం టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యమిచ్చేందుకే అని చెబుతున్నా.. బీసీసీఐ నిబంధనల వల్లేనని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.



గత రెండు సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్‌కు బెన్ స్టోక్స్ ప్రాతినిధ్యం వహించాడు. చాలా తక్కువ మ్యాచులనే ఆడాడు. గాయం కారణంగా తుది జట్టులో అవకాశాలు దక్కలేదు. ఇక ఐపీఎల్ 2024 సీజన్ నుంచి వెనక్కి వెళ్లిపోయాడు. ఇంగ్లండ్ తరఫున పొట్టి కప్, యాషెస్ సిరీస్‌పై దృష్టిపెట్టాలనే ఉద్దేశంతో విరామం తీసుకున్నాడు. ఇప్పుడు చెన్నై రిటైన్ లిస్ట్‌లో స్టోక్స్ దక్కలేదు. దీంతో మెగా వేలంలోకి రావాల్సిఉంటుంది. కానీ, అతడు మాత్రం దేశ క్రికెట్‌కు ప్రాధాన్యమివ్వాలనే ఉద్దేశంతో వేలంలో తన పేరును నమోదు చేసుకోకపోవచ్చని క్రికెట్ వర్గాలు తెలిపాయి. అందుకు కారణం లేకపోలేదు.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సీజన్‌లో ఫైనలే లక్ష్యంగా ఇంగ్లండ్ నమాయత్తమవుతోంది. అందుకోసం బెన్‌స్టోక్స్ లీగ్‌లో ఆడకుండా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. మరోవైపు బీసీసీఐ నిబంధన ప్రకారం.. ఒక్కసారి వేలంలోకి ఏదైనా జట్టు ఆటగాడిని తీసుకుంటే కనీసం మూడేళ్లపాటు ఉండాల్సిందేనని షరతు విధించింది. దీంతో బెన్ స్టోక్స్ వెనక్కి తగ్గగా, అతడితోపాటు మరికొందరు స్టార్లూ ఇదేబాట పట్టే అవకాశం లేకపోలేదు.

# ఆధునిక టెస్ట్ క్రికెట్‌లో రిషబ్ పంత్ అత్యంత విలువైన ఆటగాడు: ఆకాశ్ చోప్రా

టీమ్‌ఇండియా యువ వికెట్‌కీపర్ రిషభ్ పంత్‌పై భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా ప్రశంసల వర్షం కురిపించాడు. పంత్ ఆధునిక టెస్టు క్రికెట్‌లో అత్యంత విలువైన ఆటగాడని పేర్కొన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో పంత్ దూకుడుగా ఆడుతూ అభిమానులను అలరిస్తున్న సంగతి తెలిసిందే. ముంబయి వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పంత్ (60బీ 59 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఆకట్టుకున్నాడు. అతడు 36 బంతుల్లోనే అర్ధ శతకం బాదడం విశేషం. ఈ క్రమంలోనే టెస్టుల్లో కివీస్‌పై తక్కువ బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో టీమ్ఇండియా 263 పరుగులకు ఆలౌటైంది.



"ఆధునిక టెస్టు క్రికెట్‌లో రిషభ్ పంత్ అత్యంత విలువైన ఆటగాడని నేను నమ్ముతున్నాను. అతను భారత్‌కే కాదు ప్రపంచ టెస్టు క్రికెట్‌కు విలువైన ఆటగాడు. బజ్‌బాల్‌ను మర్చిపోదాం. పంత్ ఆడుతున్న నిలకడను చూడండి. తన ఆటతీరుతో అభిమానులను అలరిస్తూ టెస్ట్ క్రికెట్‌కు ఎంతో విలువను జోడిస్తున్నాడు. బ్యాటింగ్ చేసేటప్పుడు పంత్ చాలా స్పష్టమైన ఆలోచనతో ఉంటాడు. అతను బంతిని చూసి పూర్తి విశ్వాసంతో బలంగా బాదుతాడు. రిషభ్ పంత్ వీరేంద్ర సెహ్వాగ్ లాంటి వాడు. సెహ్వాగ్ ఆఫ్ స్పిన్నర్ల బౌలింగ్‌లో చెలరేగి ఆడేవాడు. ఇప్పుడు పంత్ లెగ్ స్పిన్నర్ల బౌలింగ్‌లో అదే విధంగా ఆడుతున్నాడు. అతను లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌ను ఎదుర్కొనే సమయంలో మైదానం చిన్నదా? పెద్దదా అనే సంబంధం లేకుండా బంతిని స్టేడియం బయటికి పంపిస్తాడు" అని ఆకాశ్ చోప్రా వివరించాడు.

# స్వదేశంలో వైట్‌వాష్ తప్పాలంటే... రెండోరోజు ఆటే కీలకం

న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను ఇప్పటికే భారత్ చేజార్చుకుంది. కనీసం చివరి మ్యాచ్‌లోనైనా గెలిచి సిరీస్ వైట్‌వాష్ కాకుండా చూసుకోవాల్సిన తక్షణ కర్తవ్యం టీమ్ఇండియాపై ఉంది. అందుకుతగ్గట్టుగానే ముంబయి వేదికగా జరుగుతున్న చివరి టెస్టులో భారత బౌలర్లు రాణించారు. శుక్రవారం ప్రారంభమైన పోరులో మొదటిరోజు కివీస్‌ను 235 పరుగులకే ఆలౌట్ చేశారు. బ్యాటింగ్‌లో మాత్రం నాలుగు వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ప్రస్తుతం 86/4 స్కోరుతో కొనసాగుతోంది. ఇంకా 149 పరుగులు వెనకబడి ఉంది. ఈక్రమంలో ఇవాళ (రెండోరోజు) ఆట అత్యంత కీలకమని క్రికెట్ పండితుల అభిప్రాయం. తొలి ఇన్నింగ్స్‌లో మెరుగైన ఆధిక్యం సాధిస్తేనే మ్యాచ్ విజయంపై భారత్‌కు ఆశలు ఉంటాయి. అలా జరగాలంటే మొదటి సెషన్ అత్యంత కీలకం. ఈ సెషన్‌లో వికెట్లను ఇవ్వకూడదు. న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్ స్కోరుకు దగ్గరగా రావాలి.



స్పిన్‌దే ఆధిపత్యం... నాలుగో ఇన్నింగ్స్ కష్టమే!

తొలిరోజు భారత బౌలర్లు దాదాపు 66 ఓవర్లు వేశారు. 11 ఓవర్లు మాత్రమే పేసర్లు సిరాజ్, ఆకాశ్‌దీప్ సంధించారు. మిగతా 55 ఓవర్లను స్పిన్నర్లు అశ్విన్, సుందర్, రవీంద్రజడేజా వేశారు. పది వికెట్లలో 9 వికెట్లు పడగొట్టారు. ఇక కివీస్ స్పిన్నర్ అజాజ్ పటేల్ కూడా 2 వికెట్లు తీశాడు. మొత్తంగా 14 వికెట్లలో ఒకటి రనౌట్ కాగా.. 11 వికెట్లను స్పిన్నర్లే పడగొట్టారు. మొదటిరోజు నుంచే స్పిన్‌దే ఆధిపత్యం కొనసాగుతున్న వేళ.. మిగిలిన రోజులన్నింట్లోనూ మరింత సవాల్ తప్పదు. నాలుగో ఇన్నింగ్స్ ఆడటం మరింత కష్టంగా మారనుంది. 150 నుంచి 200 పరుగుల టార్గెట్‌ను కూడా ఛేదించడం తేలికైన విషయం కాదు. ఇప్పుడు భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో కనీసం 150కిపైగా ఆధిక్యం సాధించాలి. అప్పుడు కివీస్‌ను రెండో ఇన్నింగ్స్‌లో త్వరగా కట్టడి చేసేందుకు బౌలర్లకు స్వేచ్ఛ ఇచ్చినట్లు అవుతుంది. వారిని 250కే ఆలౌట్ చేస్తే టీమ్‌ఇండియాకు విజయం దక్కే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. లేకపోతే 3 టెస్టుల సిరీస్‌ను తొలిసారి వైట్‌వాష్ ప్రమాదం నుంచి బయటపడటం కష్టంగా మారనుంది.

# భారత్‌కు తొలిసారి స్వల్ప ఆధిక్యం.. కివీస్ స్పిన్నర్లదే హవా

న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో భారత్‌కు తొలిసారి స్వల్ప ఆధిక్యం దక్కింది. ముంబయి వేదికగా జరుగుతున్న చివరి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో టీమ్ఇండియా 263 పరుగులకు ఆలౌటైంది. దీంతో 28 పరుగుల లీడ్‌ను సాధించింది. శుభ్‌మన్ గిల్ (90), రిషభ్ పంత్ (60) హాఫ్ సెంచరీలు సాధించారు. వాషింగ్టన్ సుందర్ (38లి) ఆఖర్లో దూకుడు ప్రదర్శించాడు. కివీస్ స్పిన్నర్లు మరోసారి సత్తా చాటారు. మరీ ముఖ్యంగా వాంఖడే మైదానం తనకు అచ్చొచ్చిన మైదానమంటూ అజాజ్ పటేల్ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. పటేల్‌తోపాటు గ్లెన్ ఫిలిప్స్, ఐష్ సోధి, మాట్ హెన్రీ తలో వికెట్ తీశారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 235 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.



స్వీప్ షాట్లు ఆడక..

ఆఫ్ స్టంప్ ఆవల పడుతున్న బంతులకు భారత బ్యాటర్లు పెవిలియన్ బాట పట్టారు. అజాజ్ తీసిన వికెట్లలో ఇలాంటివే ఎక్కువ. స్వీప్ షాట్లకు ప్రయత్నించకుండా.. బంతిని బ్యాట్ మీదకు తెచ్చుకుని క్యాచ్‌లు ఇవ్వడం టీమ్‌ఇండియా బ్యాటర్లు చేసిన తప్పిదమని కామెంటేటర్లు వ్యాఖ్యానించారు. కీలకమైన సమయంలో విరాట్ కోహ్లీ రనౌట్ భారత్‌ను దెబ్బతీస్తే.. చివరి వికెట్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ కూడా రనౌట్‌తో పెవిలియన్‌కు చేరాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్ దూకుడుగా ఆడుతున్నవేళ ఇలా జరగడంతో మరికొంత లీడ్ సాధించే అవకాశాన్ని టీమ్‌ఇండియా చేజార్చుకుంది.

# ఢిల్లీ కెప్టెన్‌గా శ్రేయస్.. హామీ ఇచ్చిన జీఎంఆర్ గ్రూప్

ఐపీఎల్ మెగా వేలానికి ఉత్కంఠగా ఎదురుచూసిన ఆటగాళ్ల రిటెన్షన్ లిస్ట్ (%ఖ్రూా 2025 తీవ్వత్ఐశీఅం%) వచ్చేసిన సంగతి తెలిసిందే. గత సీజన్‌లో కోల్‌కతాను ఛాంపియన్‌గా నిలిపిన టీమ్‌ఇండియా స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌ను (%హ్రాష్త్రతీవఝుం ×ఎవతీ%) ఆ ఫ్రాంఛైజీ అట్టిపెట్టుకోలేదు. ఐపీఎల్ రిటెన్షన్ లిస్ట్‌లో అవకాశం రాలేదు. దీంతో అతడి ఐపీఎల్ భవిష్యత్తు కాస్త గందరగోళంగా మారింది. శ్రేయస్ ఏ జట్టు తరఫున ఆడతాడనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈక్రమంలోనే దీనిపై చిన్న అప్‌డేట్ బయటకొచ్చింది.



శ్రేయస్ కోసం భారీ మొత్తం..

శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు ఢిల్లీ కాపిటల్స్ సహ యజమాని జీఎంఆర్ గ్రూప్ అతడికి హామీ ఇచ్చినట్లు సమాచారం. వేలంలో అతడిని తీసుకుంటుందని కథనాలు వస్తున్నాయి. తమ వద్దనున్న రూ.73 కోట్లలో ఎక్కువ మొత్తం శ్రేయస్ కోసం పెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. గత సీజన్‌లో అతడు కోల్‌కతాను ఛాంపియన్‌గా నిలిపాడు. అయితే.. ఆ ఆటగాడికి, ఫ్రాంచైజీకి మధ్య పరస్పర ఒప్పందం కుదరలేదని కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ వెల్లడించారు. తొలి రిటెన్షన్‌గా తాము అనుకున్నప్పటికీ అది సాధ్యపడలేదని పేర్కొన్నారు. వేలంలోకి వెళ్లేందుకే శ్రేయస్ నిర్ణయించుకున్నట్లు వెంకీ మైసూర్ తెలిపారు.

"రోహిత్ తొలి డబుల్ సెంచరీ.. అరుదైన ఘనతకు అంకురార్పణ!"

కాగా.. ఐపీఎల్ రిటెన్షన్‌లో ముగ్గురు సారథులు మెగా వేలంలోకి రానున్నారు. వారిలో రిషభ్ పంత్ కూడా ఉన్నాడు. అతడిని పక్కనపెట్టేందుకు గల కారణాలు ఏంటో సరైన కారణాలు తెలియడం లేదు.

# పండగల్లో యూపీ'హై'.. అక్టోబరులో రూ.23.5 లక్షల కోట్ల లావాదేవీలు

%పండగ సీజనులో రికార్డు స్థాయిలో యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) లావాదేవీలు నమోదయ్యాయి. అక్టోబరులో 1,658 కోట్ల లావాదేవీలు జరగ్గా.. వీటి విలువ రూ.23.5 లక్షల కోట్లుగా ఉంది. 2016 ఏప్రిల్ లో ఈ డిజిటల్ చెల్లింపు పద్ధతి అమల్లోకి వచ్చాక, ఒక నెలలో జరిగిన అత్యధిక చెల్లింపులు ఇవే. విలువ పరంగా 2024 జులైలో రూ.20.64 లక్షల కోట్ల లావాదేవీలు జరగ్గా, పరిమాణం పరంగా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన 1,504 కోట్ల లావాదేవీలు ఇప్పటివరకు అత్యధికంగా ఉన్నాయి.



అక్టోబరులో వ్యక్తి నుంచి వ్యాపార సంస్థలకు జరిగిన (వస్తువులు, సేవల కొనుగోళ్ల కోసం) చెల్లింపుల లావాదేవీల్లో అత్యధిక వృద్ధి కనిపించింది. ఫలితంగానే తొలిసారిగా యూపీఐ లావాదేవీల పరిమాణం పరంగా 1,600 కోట్లను, విలువ పరంగా రూ.23 లక్షల కోట్లను అధిగమించాయి. సెప్టెంబరుతో పోలిస్తే అక్టోబరులో పరిమాణంలో 10%, విలువలో 14% వృద్ధి కనిపించిందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ) వెల్లడించింది.

# వాట్సప్‌లో కొత్త ఫీచర్.. ఇకపై స్టేటస్‌లో మెన్షన్స్

నరికొత్త ఫీచర్లతో యూజర్లను ఆకర్షిస్తున్న ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ లో మరో సదుపాయం వచ్చేసింది. గత కొన్ని రోజులుగా వాట్సప్‌లోనూ 'మెన్షన్' ఫీచర్‌ను జోడించాలని చూస్తోంది. తాజాగా దాన్ని యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకొచ్చింది. అసలేంటీ ఫీచర్? ఎలా ఉపయోగపడనుందంటే..

సాధారణంగా ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ అప్‌లోడ్ చేసేటప్పుడు నచ్చిన వ్యక్తులను 'ఏ' సాయంతో ట్యాగ్ చేస్తుంటాం. అంటే సదరు వ్యక్తికి మనం స్టోరీ పెట్టినట్లు నోటిఫికేషన్ అందుతుంది. అలా వాళ్లు మన స్టోరీని చూస్తారు. అచ్చం అలాంటి సదుపాయాన్నే వాట్సప్ జోడించింది. దీంతో ఇకపై వాట్సప్‌లో స్టేటస్ పెట్టే సమయంలో కాంటాక్ట్‌లో నచ్చిన వ్యక్తులను ట్యాగ్ చేయొచ్చు.

నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ ?2,200 కోట్ల ఐపీఓ.. సబ్‌స్క్రిప్షన్ ఎప్పుడంటే?



వాట్సప్‌లో స్టేటస్ అప్‌లోడ్ చేసే సమయంలో 'యాడ్ క్యాప్షన్ అనే' బార్‌కు కుడివైపున 'ఏ' ఐకాన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయగానే మీ వాట్సప్‌లోని కాంటాక్ట్స్ అన్నీ దర్శనమిస్తాయి. వాటిలో మీకు నచ్చిన వ్యక్తులను మెన్షన్ చేయొచ్చు. స్టేటస్ అప్‌డేట్‌లో మెన్షన్ చేసినవారికి దానికి సంబంధించిన నోటిఫికేషన్ అందుతుంది. అయితే ఇన్‌స్టా తరహాలో ట్యాగ్ చేసిన వ్యక్తి పేరు అందరికీ కనిపించదని మెసేజింగ్ యాప్ ఇప్పటికే ప్రకటించింది. వినియోగదారుల గోప్యతకు భంగం కలగకుండా ఈ ఫీచర్‌ను రూపొందించింది. 'మెన్షన్' ఫీచర్ దాదాపు అందరి యూజర్లకు ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది.

# మొబైల్ యాప్‌ను లాంచ్ చేసిన ఎన్ఎస్ఈ.. తెలుగు సహా 11 భాషల్లో వెబ్‌సైట్

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మొబైల్ యాప్‌ను లాంచ్ చేసింది. దీంతో పాటు తన వెబ్‌సైట్ సేవల్ని మరింత మెరుగుపర్చింది. ఇప్పటివరకు కేవలం ఆంగ్లంలోనే అందుబాటులో ఉన్న వెబ్‌సైట్ సేవల్ని మరిన్ని భాషలకు విస్తరించింది. తెలుగు సహా 11 ప్రాంతీయ భాషల్లోకి అందుబాటులోకి తెచ్చింది. దీంతో మదుపరులు సులభంగా డేటాను యాక్సెస్ చేసే సదుపాయం లభించింది.

ఎన్ఎస్ఈ మొబైల్ అప్లికేషన్‌ను ఆండ్రాయిడ్, ఐఫోన్ యూజర్లు యాక్సెస్ చేయొచ్చు. పెట్టుబడి దారులు సురక్షితమైన సమాచారాన్ని యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. ఇందులోనే ఇండెక్స్ ఓవర్‌వ్యూలు, మార్కెట్ అప్‌డేట్లు, ట్రేడింగ్ వాల్యూమ్‌లు, నిఫ్టీ50 పర్‌ఫార్మెన్స్ ఇండికేటర్లు, స్టాక్ సెర్చ్ క్యాపబులిటీస్, కస్టమైజ్డ్ వాచ్‌లిస్ట్.. ఇలా అనేక విషయాలు తెలుసుకోవచ్చు. దీంతో పాటు ఆప్షన్ ట్రేడింగ్‌కు సంబంధించిన కాల్స్, పుట్స్..




లాంటి మొత్తం డేటా ఉంటుందని ఎన్ఎస్ఈ తెలిపింది.

నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ ?2,200 కోట్ల ఐపీఓ.. సబ్‌స్క్రిప్షన్ ఎప్పుడంటే?

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లో తెలుగుతో పాటు అస్సాం, బెంగాలీ, కన్నడ, మలయాళం, ఒడియా, పంజాబీ, తమిళం, హిందీ, మరాఠీ, గుజరాత్ భాషల్లో అందుబాటులోకి వచ్చింది. వివిధ ప్రాంతాల్లోని పెట్టుబడి దారులకు ఎలాంటి భాషా పరమైన సమస్యలు ఎదురవ్వకుండా ఉండేందుకు ఈ మార్పులు సహాయపడనున్నాయి.

# నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ 2,200 కోట్ల ఐపీఓ.. సబ్‌స్క్రిప్షన్ ఎప్పుడంటే?

ప్రముఖ ప్రైవేటు బీమా సంస్థ 'నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్' ఐపీఓ( త్వరలోనే మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనుంది. రూ.2,200 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఐపీఓకు రానుంది. ఈ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 7న ప్రారంభమై 11న ముగుస్తుంది.

ఐపీఓ ద్వారా రూ.800 కోట్లు విలువ చేసే తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు నివా బుపా తెలిపింది. రూ.1,400 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్‌ో భాగంగా ప్రమోటర్ బుపా సింగపూర్ హోల్డింగ్స్ లిమిటెడ్, ఇన్వెస్టర్ ఫెటిల్ టోన్ ఎల్ఎల్‌పీ తమ వాటాలను విక్రయించనున్నారు. ప్రమోటార్లకు కంపెనీలో 89.07శాతం వాటా కలిగి ఉన్నారు. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధుల్లో కొంత మొత్తాన్ని కంపెనీ నికర ఆదాయాన్ని బలోపేతం చేయడానికి, మిగిలిన డబ్బుని కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించనున్నట్లు వెల్లడించింది.




ధరల శ్రేణి వివరాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది. స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ తర్వాత దేశీయంగా ఐపీఓకు రానున్న నాలుగో ఆరోగ్య బీమా సంస్థనే నివా బుపా. 2024 ఆర్థిక సంవత్సరంలో వార్షిక ప్రాతిపదికన సంస్థ నికర లాభం రూ.12.5 కోట్ల నుంచి రూ.81.85 కోట్లకు చేరింది. జూన్ త్రైమాసికంలో కంపెనీ రూ.18.8 కోట్ల లాభాన్ని ఆర్జించింది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ, కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, యాక్సిస్ క్యాపిటల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మోతీలాల్ ఓస్వాల్ ఈ ఐపీఓకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# ఎక్స్‌లో ఇంజినీరింగ్ విభాగపు ఉద్యోగులకు లే ఆఫ్‌లు

టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. అయితే ఎక్స్( సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇంజినీరింగ్ విభాగపు ఉద్యోగులకు పెద్ద మొత్తంలో లే ఆఫ్‌లు ప్రకటించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. రెండు నెలల క్రితం కంపెనీకి సంబంధించిన విషయాలపై ఎక్స్ యాజమాన్యం ఉద్యోగులను ఓ పేజీ నివేదిక కోరింది. ఈనేపథ్యంలో తాజాగా మెయిళ్ల ద్వారా ఉద్యోగులకు సమాచారం అందించినట్లు సమాచారం. అయితే ఉద్యోగుల తొలగింపుపై యాజమాన్యం బహిరంగంగా స్పందించలేదు.

2022 అక్టోబర్‌లో ఎలాన్ మస్క్() ఎక్స్(ను కొనుగోలు చేసినప్పుడు కంపెనీ విలువ సుమారు 44 బిలియన్లు. అప్పట్లో ఈ సంస్థలో ఉన్న 6,000 మంది ఉద్యోగుల్లో దాదాపు 80 శాతం మందిని తొలగించారు. ఈ ఏడాది జనవరిలో ఆన్‌లైన్‌లో విద్వేషపూరిత కంటెంట్ రాకుండా పర్యవేక్షించే 1,000మంది సేఫ్టీ సిబ్బందిని ఎక్స్ తొలగించింది. కాగా సంస్థలో వస్తున్న వివిధ ఒడుదుడుకుల కారణంగా ప్రస్తుతం ఎక్స్ విలువ 9.4 బిలియన్ డాలర్ల (రూ.79వేల కోట్లు)కు పడిపోయింది.

ఎలాన్ మస్క్ సామాజిక మాధ్యమం ఎక్స్ కు ఉన్న విలువను అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్(%ణశీఖశ్రీుఎతీబఎజూ%)నకు సంబంధించిన సోషల్ మీడియా ట్రూత్ అధిగమించినట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. సోషల్ మీడియా ఎక్స్ కంటే ట్రంప్ ట్రూత్ మీడియా



విలువైనదిగా రికార్డ్ సృష్టించింది. ట్రంప్‌నకు సంబంధించిన ట్రూత్ సోషల్ మీడియా షేర్లు దూసుకుపోతున్నట్లుగా ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ ఫిడిలిటీ వెల్లడించింది.

ప్రస్తుతం ఎక్స్‌కు 9.4 బిలియన్ డాలర్ల (రూ.79వేల కోట్లు) విలువ ఉండగా, ట్రంప్ ట్రూత్ 10 బిలియన్ డాలర్ల (రూ.84 వేల కోట్లు)తో ముందుస్థానంలో ఉందని పేర్కొంది. కాగా ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ త్వరలో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుగా భారీఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ..పెద్ద మొత్తంలో విరాళాలు కుమ్మరిస్తున్న విషయం తెలిసిందే.

# జీవితకాల కనిష్ఠానికి చేరిన రూపాయి..

ఓ వైపు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం.. ఇంకోవైపు ఇజ్రాయెల్, హమాస్ మధ్య మొదలైన పోరాటం అంతకంతకూ విస్తరణ.. పెరుగుతున్న క్రూడాయిల్ ధరలు.. ఈక్విటీ మార్కెట్ నుంచి నిధులు తరలిస్తున్న విదేశీ మదుపరులు.. వెరసి రూపాయి పతనం. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ జీవితకాల కనిష్ఠ స్థాయి 84కి చేరింది. ఇటీవల కాలంలో రూపాయి విలువపై క్రమంగా ఒత్తిడి పెరుగుతోంది. రూపాయి క్షీణిస్తే జరిగే నష్టమేంటి? మార్కెట్లు లేదా ఆర్థిక వ్యవస్థపై దీని ప్రభావం ఎలా ఉండవచ్చు? దీన్ని అడ్డుకోవాలంటే ప్రభుత్వం చేయాల్సింది ఏంటి?

# వాహన విక్రయాలు మోస్తరుగానే



దిల్లీ: దేశీయంగా కార్ల టోకు అమ్మకాలు అక్టోబరులో అంతంతమాత్రంగానే జరిగాయి. ఏడాది క్రితంతో పోలిస్తే వాహన దిగ్గజాలు మారుతీ సుజుకీ ఇండియా, హ్యుందాయ్ గత నెలలో నిరుత్సాహకర అమ్మకాలనే నమోదుచేశాయి. డీలర్ల దగ్గర ఇప్పటికే నిల్వలున్న నేపథ్యంలో, కంపెనీల నుంచి వారికి వాహన సరఫరాలు తగ్గడమే ఇందుకు కారణం.

అగ్రగామి వాహన సంస్థ మారుతీ సుజుకీ ఇండియా దేశీయ విక్రయాలు 1,68,047 నుంచి 5% తగ్గి 1,59,591కి పరిమితమైనా, ఎగుమతులు పెరిగినందున.. మొత్తంమీద 4% వృద్ధితో 2,06,434 వాహనాలు విక్రయించినట్లు తెలిపింది. అక్టోబరులో అత్యధిక స్థాయిలో విక్రయాలను సాధించినట్లు మారుతీ సుజుకీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్, అమ్మకాలు) పార్థో బెనర్జీ పేర్కొన్నారు. రిటైల్‌గానూ తమ కార్ల విక్రయాలు బాగున్నందున, డీలర్ల దగ్గర ఉన్న నిల్వల్లో దాదాపు 40,000 వాహనాలు తగ్గినట్లు తెలిపారు.

పండగల సీజన్‌లో ఎస్‌యూవీలకు మంచి గిరాకీ లభించిందని, గత నెలలో రికార్డు స్థాయిలో 37,902 ఎస్‌యూవీలు విక్రయించామని హ్యుందాయ్ సీఓఓ తరుణ్ గార్గ్ పేర్కొన్నారు. క్రెటా మోడల్ అమ్మకాలే 17,497 గా నమోదు కావడం గమనార్హం.

అక్టోబరులో అత్యధిక స్థాయిలో 54,504 ఎస్‌యూవీలు విక్రయించామని మహీంద్రా అధ్యక్షుడు (ఆటోమోటివ్) వీజే నక్రా తెలిపారు.

అక్టోబరులో హీరో మోటోకార్ప్ మొత్తం విక్రయాలు 6,79,091 వాహనాలుగా నమోదయ్యాయి. 2023 అక్టోబరులో కంపెనీ విక్రయించిన 5,74,930 వాహనాల కంటే ఇవి 18% ఎక్కువ.

గత నెలలో వాహన రిజిస్ట్రేషన్‌లు 74% పెరిగి 41,605కు చేరాయని ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. కంపెనీ మొత్తంగా 50,000 వాహనాలు విక్రయించింది.

అక్టోబరులో రికార్డు స్థాయిలో 20,000 స్కూటర్లను డిస్పాచ్ చేశామని అథర్ ఎనర్జీ ప్రకటించింది.

## మా అమ్మ కూలి పని చేసి మమ్మల్ని చదివించింది:

# కిరణ్ అబ్బవరం ఎమోషనల్ స్పీచ్



కిరణ్ అబ్బవరం, నయన్ సారిక, తన్వీరామ్ ప్రధాన పాత్రల్లో సుజిత్, సందీప్ సంయుక్తంగా తెరకెక్కించిన చిత్రం 'క'. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈమేరకు హైదరాబాద్‌లో మంగళవారం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నాగచైతన్య హాజరయ్యారు. ఈ వేడుకలో కిరణ్ అబ్బవరం ఎమోషనల్ అయ్యారు.

"మా అమ్మ కూలి పని చేసి మమ్మల్ని చదివించింది. డబ్బుల కోసం మమ్మల్ని వదిలేసి వేరే దేశం వెళ్లి కష్టపడ్డారు. నన్ను ఇంగ్లిష్ మీడియంలో చదివించింది. నాకు ఊహ తెలిసిన తర్వాత మా అమ్మతో నేను 2 సంవత్సరాలు కూడా గడపలేదు. మా అమ్మ నాకోసం అంత చేసినప్పుడు నేను ఆవిడ కంటే ఎక్కువ కష్టపడాలని అనుకొన్నాను. అందుకోసమే చేస్తున్న ఉద్యోగం మానేసి.. హైదరాబాద్ వచ్చాను. షార్ట్ ఫిల్మ్‌లు చేసి సినిమాల్లో అవకాశం సొంతం చేసుకున్నాను. నేను అవకాశం కోసం ఎవరినీ అడగలేదు. 'రాజా వారు రాణి గారు' చేశాను. తర్వాత 'ఎస్ఆర్ కల్యాణమండపం'లో అవకాశం వచ్చింది. ఆ సినిమా తరువాత నుంచి నాపై ఎన్నో ట్రోల్స్ వచ్చాయి. నాకు రాజకీయ నేపథ్యం ఉందని ఒకరు అంటారు.. మరొకరు మరో మాట అంటున్నారు. ఏంటి మీ ప్రాబ్లమ్?. నేను కూలి పని చేసుకొనే కుటుంబం నుంచి ఈ స్థాయికి వచ్చాను. తెరపై మీకు సరిగ్గా కనిపించలేదంటే అందంగా లేక కాదు.. నిద్ర లేక అలా కనిపించాను. నా గురించి ఒక సినిమాలో ట్రోల్స్ వేశారు. కనీసం నాకు చెప్పను కూడా లేదు. అలా ఎందుకు చేశారు. మీకు నేనేం అపకారం చేశాను. 4 సంవత్సరాల నుంచి 8 సినిమాలు చేశాను. నేనేం ఫెయిల్యూర్ యాక్టర్‌ని కాదు. 'క' సినిమా కోసం ఎంతోమంది కష్టపడ్డారు. దయచేసి ఒకరిని ట్రోల్ చేసే ముందు ఆలోచించండి. మీకు కుటుంబాలు ఉంటాయి. 'క' సినిమా మీకు నచ్చకపోతే నేనే సినిమాలు మానేసి ఇంటికి వెళ్లిపోతా. నేనేం చేసినా అభిమానుల కోసమే. మీ అందరూ గర్వపడే సినిమా ఇది" అని చెప్పారు.

నాగచైతన్య మాట్లాడుతూ.. కిరణ్ అబ్బవరం అంటే తనకు ఇష్టమన్నారు. 'నాకు కొత్త వాళ్లతో మాట్లాడటం రాదు. కిరణ్‌ను మొదటిసారి కలిసినప్పుడే చాలా క్లోజ్ అనిపించాడు. ఎంతో అంకితభావం కలిగిన నటుడు. ఇలాంటి సినిమా ఈవెంట్‌కు నన్ను అతిథిగా పిలవడం ఆనందంగా ఉంది. నేను ఇండస్ట్రీకి సపోర్ట్‌తో వచ్చాను. కానీ కిరణ్ ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చాడు. అతడి సినీ ప్రయాణానికి కూడా నేను అభిమానిని. 'క'లాంటి సినిమాలు సినీ నేపథ్యం లేని వాళ్లకు కూడా లైఫ్‌నిస్తాయి. ట్రోల్ చేసేవారికి భయపడాల్సిన అవసరం లేదు. ప్రతి సక్సెస్ వెనకాల ఒక మహిళ ఉంటుంది. కిరణ్‌కు వాళ్ల అమ్మ, భార్య ఇద్దరూ ఉన్నారు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు.

# భాస్కర్‌కు కనెక్ట్ అవుతారు..

## అతడు గెలవాలనుకుంటారు: నాగవంశీ



దుల్కర్ సల్మాన్ ( మీనాక్షి చౌదరి జంటగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీ భాస్కర్' సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మించారు. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈనేపథ్యంలో తాజాగా ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్ జరిగింది. ఇందులో పాల్గొన్న నాగవంశీ సినిమా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందని తాము విశ్వసిస్తున్నామన్నారు.

"కొన్ని సినిమాలు తెరకెక్కించిన తర్వాత ఆనందకరమైన ఫీలింగ్ వస్తుంది. అలాంటి ఓ సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత బాగా తీశామనే ఫీలింగ్ వచ్చింది. అందుకే దీనిపై గట్టి నమ్మకంతో ఉన్నాం. ఈరోజు ప్రీమియర్ వేస్తున్నాం. దర్శకుడు వెంకీ అట్లూరితో మాకు మంచి అనుబంధం ఉంది. ఒక దర్శకుడితో రిలేషన్ సెట్ అయితే హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తాం కదా. అదేవిధంగా వెంకీతో నాకు మంచి ఫ్రెండ్‌షిప్ ఉంది. హిట్ లేదా ఫ్లాప్ ఏదైనా మా జర్నీ అలాగే కంటిన్యూ అవుతుంది. థ్రిల్లర్ జానర్‌లో ఉండే ఫ్యామిలీ సినిమా ఇది. బ్యాంకింగ్ సెక్టార్‌లో ఉండే లోపాలు వాడుకొని హీరో ఎదిగే క్రమాన్ని దీనిలో చూపించాం. 1980-90లో ముంబయి ఎలా ఉంది? అప్పటి రోజుల్లో బ్యాంక్స్ ఎలా వర్క్ చేశాయి? స్టాక్ మార్కెట్ ఎలా ఉంది? ఇలాంటి విషయాలతో కొత్త ప్రపంచాన్ని సృష్టించాం. సినిమా మొదలైన 15 నిమిషాల్లోనే ప్రేక్షకులు భాస్కర్‌తో కనెక్ట్ అవుతారు. అతడు గెలవాలని కోరుకుంటారు. ఆ విషయంలో నేను గ్యారెంటీ ఇవ్వగలను. డబ్బు సంపాదించాలనిపించినప్పుడు మనిషి ఎంత దూరమైనా వెళ్తాడు అనేది ఈ సినిమా. కంటెంట్‌ను బాగా నమ్మాం. విభిన్నమైన కంటెంట్‌కు కమర్షియల్ హంగులు జోడించాం. ఈ మధ్యకాలంలో ఇలాంటి సినిమా చూడలేదు. ప్రేక్షకులకు ఎక్కడా బోర్ కొట్టదు. థియేటర్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఒక ఫీల్‌తో వస్తారు" అని నాగవంశీ చెప్పారు.

థియేటర్ల సమస్య గురించి మాట్లాడుతూ.. "ఈ పండుగకు చాలా సినిమాలు విడుదలవుతున్నాయి. దానివల్ల మల్టీప్లెక్సులు దొరకడం కష్టంగా ఉంది. అన్నిచోట్లా ఇదే పరిస్థితి ఉంది. పరిస్థితులకు అనుగుణంగా సెట్ చేసుకొని ముందుకుసాగాలి'' అన్నారు. కిరణ్ అబ్బవరం 'క', 'అమరన్' కూడా విజయం అందుకోవాలని కోరుకున్నారు. తమ బ్యానర్‌లో బాలకృష్ణ హీరోగా చేయనున్న సినిమా అప్‌డేట్ గురించి మాట్లాడారు. "దీపావళికి అప్‌డేట్ ఇద్దామనుకున్నాం. కాకపోతే సీజీ వర్క్ వల్ల కాస్త లేటు అవుతుంది. పండక్కి అప్‌డేట్ ఇవ్వలేకపోతున్నాం'' అని నాగవంశీ తెలిపారు.

## బాలీవుడ్‌లో రష్మిక హవా..

## కొత్త చిత్రాన్ని ప్రకటించిన నటి

ముంబయి: దక్షిణాదితోపాటు ఉత్తరాదిలోనూ వరుస చిత్రాలు చేస్తూ కెరీర్‌లో దూసుకెళ్తున్నారు నటి రష్మిక . గతేడాది 'యానిమల్'తో విజయాన్ని అందుకున్న ఆమె



ప్రస్తుతం చేతినిండా చిత్రాలతో వరుస షూటింగ్స్‌తో గ్యాప్ లేకుండా గడుపుతున్నారు. తాజాగా బాలీవుడ్‌లో మరో ప్రాజెక్ట్ ఓకే చేశారు. 'స్త్రీ', 'బేడియా', 'ముంజ్య' క్రియేటర్స్ దీనిని తెరకెక్కించనున్నారు. విభిన్న కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రానికి 'థమా' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక తాజాగా ఓ పోస్ట్ పెట్టారు.

"ఈ యూనివర్స్ ఒక ప్రేమ కథ కోరుకుంటుంది. దురదృష్టవశాత్తూ అది చాలా ఉద్వేగంతో కూడుకున్నది" అని టీమ్ పేర్కొంది. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేశ్ రావల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ముంజ్య' దర్శకుడు ఆదిత్య సర్పోత్దార్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. 'బేడియా', 'స్త్రీ' నిర్మాత దినేష్ విజన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది దీపావళి కానుకగా ఇది విడుదల కానుంది.

# మది నిండా కొత్త పాత్రలే



మహేశ్‌బాబు



రామ్‌చరణ్



అఖిల్

కథలకు తుది మెరుగులు దిద్దే పనుల్లో దర్శకులు... తాము పోషించే పాత్రలకి తగ్గట్టుగా ఆహార్యాన్ని మార్చుకునే ప్రయత్నంలో కథానాయకులు. తారలు సరికొత్తగా తెరపై సందడి చేయనున్నారని చెప్పడానికి సంకేతాలివీ. మహేశ్‌బాబు, రామ్ చరణ్, అఖిల్.. వీళ్ల మదినిండా ఇప్పుడు కొత్త పాత్రలే!

కొత్త పాత్రంటే కొత్త జీవితంతో సమానం. కథ వినగానే తారలు ఆ ప్రపంచంలోకి, ఆ పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేసేందుకు సిద్ధమైపోతుంటారు. చిత్రీకరణ జరిగినన్ని రోజులూ ఆ పాత్రల్లోనే జీవించే నటులు ఎంతోమంది. నేపథ్యం, ఆహార్యం, భాష, భావోద్వేగాలు... ఇలా అన్నీ ఆయా పాత్రలకి తగ్గట్టుగా మారిపోతుంటాయి. 'నా వ్యక్తిత్వాన్ని మార్చింది ఈ సినిమా' అనే మాటలు తారల నోటి నుంచి వస్తుంటాయంటే కారణం పాత్రల ప్రభావమే. నటులు చాలా మంది కొత్త సినిమా మొదలు పెట్టడానికి ముందు.. పాత్రల్ని, భావోద్వేగాల్ని అర్థం చేసుకోవడానికి ప్రత్యేకంగా సమయం తీసుకుని అందుకు తగ్గట్టుగా సన్నద్ధమవుతుంటారు. 'లక్కీ భాస్కర్' కోసం అదే ప్రయత్నం చేశారు నాయకానాయికలు. త్వరలోనే పట్టాలెక్కనున్న చిత్రాల కోసం మహేశ్, రామ్‌చరణ్, అఖిల్ ఇప్పుడు ఆ తరహా ప్రయత్నాల్లోనే ఉన్నారు. ఇప్పుడు వీళ్లంతా కొత్త లుక్‌లో దర్శనమిస్తున్నారు. ఇక కెమెరా ముందుకు వెళ్లడమే ఆలస్యం.

రూపం మారింది

అగ్ర దర్శకుడు రాజమౌళి తెరకెక్కించనున్న సినిమాలో మునుపెన్నడూ చూడని ఓ కొత్త అవతారంలో సందడి చేయనున్నారు మహేశ్‌బాబు. అందుకోసం జుట్టు ఒత్తుగా, గడ్డం గుబురుగా పెంచేశారు. శారీరకంగానూ ఇదివరకంటే ధృడంగా మారే ప్రయత్నంలో ఉన్నారు. మహేశ్ కొత్త లుక్‌తోనే ఇప్పుడు బయట కనిపిస్తున్నారు. ఆ లుక్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటోంది. అయితే సినిమాలో ఇలాగే కనిపిస్తారా? లేక మారిపోతుందా? అనే విషయంలో స్పష్టత లేదు. దర్శకుడు రాజమౌళి ప్రస్తుతం లొకేషన్ల వేటలో ఉన్నారు. కెన్యా అడవుల్లో ఆయన పర్యటిస్తున్నారు. గ్లోబ్ ట్రాటింగ్ నేపథ్యంతో కూడిన కథ కావడంతో, అందుకు తగ్గట్టుగా లొకేషన్లని కనుక్కునే ప్రయత్నంలో ఉన్నారు. అడవుల నేపథ్యం ఈ కథకి కీలకమని తెలుస్తోంది. అన్నీ కొలిక్కి వచ్చాక కథానాయకుడి లుక్‌లోనూ మార్పులు చేర్పులు చేసి, ఆ తర్వాత చిత్రీకరణ కోసం రంగంలోకి దిగనున్నట్టు తెలుస్తోంది. జనవరి నుంచి ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానున్నట్టు సమాచారం.

పీరియాడిక్ కథ కోసం..

తెలుగులో ఈ మధ్య పీరియాడిక్ కథలు విరివిగా తెరకెక్కుతున్నాయి. యువ హీరోలు దాదాపు ఆ నేపథ్యంలో సాగే సినిమాలే చేస్తున్నారు. అఖిల్ అక్కినేని కోసం అలాంటి కథలే సిద్ధమవుతున్నాయి. కొత్త దర్శకుడు అనిల్... 'ధీర' పేరుతో ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఫాంటసీ అంశాలతో ఆ చిత్రం రూపొందుతున్నట్టు సమాచారం. మురళీకిశోర్ అనే దర్శకుడితోనూ అఖిల్ అక్కినేని త్వరలోనే జట్టు కట్టబోతున్నట్టు తెలుస్తోంది. అది కూడా పీరియాడిక్ కథ అని సమాచారం. ఈ రెండు చిత్రాల్లోనూ అఖిల్ సరికొత్త లుక్‌లో దర్శనమిస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఆయన భారీగా జుట్టు పెంచారు. నాగ చైతన్య 'తండేల్' కోసం సరికొత్త అవతారంలోకి మారిపోయిన విషయం తెలిసిందే. మరో యువ కథానాయకుడు సాయి దుర్గా తేజ్... స్వాతంత్ర్యానికి పూర్వం సాగే కథలో నటిస్తున్న సంగతి తెలిసిందే. కె.పి.రోహిత్ దర్శకత్వం వహిస్తుండగా, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది. యాక్షన్ డ్రామాతో సాగే ఈ చిత్రం కోసం సాయిదుర్గా తేజ్ కండలు పెంచారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకు పరిచయం కానున్న నందమూరి కథానాయకుడు మోక్షజ్ఞ కూడా ప్రస్తుతం పాత్రకి తగ్గట్టుగా తనని తాను సన్నద్ధం చేసుకుంటున్నారు. కొత్త కథలు, కొత్త ప్రపంచాలు, కొత్త లుక్‌లతో ప్రేక్షకులకు సరికొత్త అనుభవాన్ని పంచే ప్రయత్నం చేస్తోంది సినీ ప్రపంచం.

రామ్‌చరణ్ కూడా...

బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించనున్న సినిమా కోసం రామ్‌చరణ్ కూడా ఇప్పటికే రంగంలోకి దిగారు. కొన్ని రోజులుగా ఆయన ప్రత్యేకంగా ఫిజికల్ ట్రైనింగ్ తీసుకుంటూ పాత్రకోసం సన్నద్ధం అవుతున్నారు. ఆయన కూడా కాస్త ధృడంగా మారిపోయారు. అలాగే జుట్టు, గడ్డం కూడా పెంచారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఓ పీరియాడిక్ కథతో ఈ చిత్రం రూపొందనున్నట్టు సమాచారం. క్రీడా నేపథ్యం ఈ సినిమాకి కీలకమని సమాచారం. 'మగధీర' మొదలుకొని చాలా సినిమాల్లో తన లుక్‌తో ప్రేక్షకుల్ని ఆశ్చర్యానికి గురి చేశారు రామ్‌చరణ్. అన్ని సినిమాలు ఒకెత్తు, 'రంగస్థలం' మరో ఎత్తు. ఈసారి ఆయన పోషిస్తున్న పాత్ర కొత్త లుక్‌ని డిమాండ్ చేసిందన్నమాట. నవంబరులోనే ఈ సినిమా చిత్రీకరణ మొదలు కానున్నట్టు తెలుస్తోంది.

# నయనతార డాక్యుమెంటరీ..

అగ్ర కథానాయిక నయనతారజీవితంపై డాక్యుమెంటరీ ఫిల్మ్ సిద్ధమైన విషయం తెలిసిందే. ఆమె వృత్తి, వ్యక్తిగత జీవితంపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దీనిని రూపొందించింది. ఇప్పటికే విడుదలైన ప్రోమో సినీప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈనేపథ్యంలో తాజాగా ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన పలు విశేషాలను ఓటీటీ సంస్థ ప్రకటించింది. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. నవంబర్ 18 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది.



అనుకోకుండా సినిమాల్లోకి అడుగుపెట్టారు నయనతార. కాలేజీ రోజుల్లో ఆమె పార్ట్‌టైమ్ మోడల్‌గా వర్క్ చేశారు. ఓ సందర్భంలో ఆమెను చూసిన దర్శకుడు సత్యన్ అంతికాడ్.. 'మనస్సిక్కరే'లో నటిగా అవకాశం ఇచ్చారు. తొలుత దానిని తిరస్కరించిన ఆమె చివరకు ఓకే చెప్పారు. 2003లో ఇండస్ట్రీలోకి వచ్చిన నయన్.. మలయాళం, తమిళం, తెలుగులో వరుస చిత్రాల్లో యాక్ట్ చేశారు. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. కెరీర్ పరంగా ఎన్నో అవమానాలు, ఎత్తుపల్లాలు చూశారు. 'నేను రౌడినే' సమయంలో దర్శకుడు విఘ్నేశ్ శివన్‌తో పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి వీరి మధ్య ప్రేమ మొదలైంది. కొన్నేళ్లపాటు ప్రేమించుకున్న నయన్ - విఘ్నేశ్ పెద్దల అంగీకారంతో 2022లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. నయనతార చిన్నప్పటినుంచి పెళ్లివరకూ సాగే ప్రయాణాన్ని ఈ డాక్యుమెంటరీలో చూపించనున్నారు. పెళ్లి వేడుక డిజిటల్ రైట్స్ కోసం నెట్‌ఫ్లిక్స్ రూ.25 కోట్లు చెల్లించినట్లు సమాచారం. రెండేళ్ల క్రితం దీని ప్రోమో విడుదల చేశారు. నయన గొప్ప నటి మాత్రమే కాదని.. మంచి మనసున్న వ్యక్తి అందులో విఘ్నేశ్ తెలిపారు.

# యవ్వనం పదిలం!



వయసు పెరిగేకొద్దీ అనుభవం ఇనుమడిస్తుంది. కానీ, శారీరకంగా కొన్ని మార్పులు జరుగుతుంటాయి. కండ్ల కింద క్యారీ బ్యాగులు వస్తాయని కొందరికి భయం. బుగ్గలు జారిపోతాయని ఇంకొందరిలో అనుమానం! జుట్టు నెరిసిపోతుందని కంగారు పడుతుంటారు మరికొందరు. పెరిగిన వయసు కనిపించకుండా మేకప్‌ను నమ్ముకుంటుంటారు. అయితే, సరైన డైట్ ఫాలో అయితే%ా% వయసుతో వచ్చే శారీరక మార్పులను కొంతవరకు నియంత్రించవచ్చు. యవ్వనాన్ని మరికొంత కాలం కాపాడుకోవచ్చు.

బ్లూబెర్రీలు యాంటీ ఏజింగ్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మం నిగారించేలా చేస్తాయి. శారీక మార్పులను అధిగమించేందుకు దోహదపడతాయి.

చిలగడదుంప, క్యారెట్, గుమ్మడికాయల్లో బీటా- కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇవి వయసు కారణంగా శరీరంలో వచ్చే మార్పులను నియంత్రించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. చర్మాన్ని పట్టులా ఉంచుతాయి. కండ్లలో కాంతి తగ్గకుండా చూస్తాయి.

ఆకుకూరలు రెగ్యులర్‌గా తినడం వల్ల ముఖవర్చస్సు తగ్గకుండా ఉంటుంది.

కీరదోస కూడా యాంటీ ఏజింగ్ ఫుడ్. ఇందులో నీరు ఎక్కువగా ఉండటం వల్ల చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది.

ప్రతిరోజూ పాలలో గుప్పెడు బాదం నానబెట్టుకొని తింటే%ా% యవ్వనం నిత్య నూతనంగా మారుతుంది.

విటమిన్ -సి అధికంగా ఉండే బ్రకోలీ తింటే చర్మంపై ముడతలు మాయమవుతాయి. చర్మం పొడిబారే సమస్య దరిచేరదు.

యాంటీ-ఏజింగ్‌కు సాల్మన్ చేపలు బాగా పనిచేస్తాయి. వీటిని తినడం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.

# పిల్లలను కాపాడే నిద్ర టూల్



ఆరోగ్యంగానే ఉంటారు. ఎలాంటి సమస్యలూ ఉండవు. అయినా పిల్లల్లో కొందరు హఠాత్తుగా చనిపోతుంటారు. దీన్ని సడెన్ ఇన్‌ఫాంట్ డెత్ సిండ్రోమ్ (సిడ్స్) అంటారు. చాలావరకు ఏడాదిలోపు పిల్లల్లో, అదీ నిద్రలోనే ఎక్కువగా తలెత్తుతుంటుంది. దీనికి కారణమేంటనేది తెలియదు. కానీ శ్వాస తీసుకోవటాన్ని, నిద్రలోంచి మేల్కొనటాన్ని నియంత్రించే మెదడు భాగంలో సమస్యలు కారణం కావొచ్చని భావిస్తున్నారు. ఇలాంటి మరణాల నుంచి పిల్లలను కాపాడుకోవటానికి యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టల్ పరిశోధకులు వెబ్ ఆధారిత నిద్ర నియమ (స్లీప్ ప్లానర్) టూల్ రూపొందించారు. సిడ్స్ ముప్పు గల పిల్లలను గుర్తించటానికి, నిద్రలో ఆపద తలెత్తకుండా చూసుకోవటానికిది కొత్త సాధనం కాగలదని భావిస్తున్నారు. యునిసెఫ్, నైస్‌కు చెందిన లల్లబీ ట్రస్ట్ సలహా సాయంతో పనిచేసే ఇది కాన్పు సమయంలోనే సిడ్స్ ముప్పును అంచనా వేసి చెబుతుంది. ఒకవేళ ముప్పు పొంచి ఉంటే పిల్లల భద్రత కోసం నిద్ర తీరుతెన్నులను వివరించే నియమాలను సూచిస్తుంది. వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ స్లీప్ ప్లానర్ టూల్‌ను డాక్టర్లు, నర్సులు, కుటుంబసభ్యులతోనూ పరీక్షించారు. సిడ్స్ ముప్పు గల పిల్లల కుటుంబాలకు ఇది ఎంతగానో తోడ్పడుతోందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీనిలోని సమాచారం విశ్వసనీయంగా, సముచితంగా ఉందని కుటుంబాలు పేర్కొంటున్నాయి. దీంతో ఇప్పుడు దీనిపై పెద్దఎత్తున అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఇది విజయవంతమైతే సిడ్స్ ముప్పు గల పిల్లల కుటుంబాలకు అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు.

# సమ్మర్‌లో బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉండాలంటే..!



వేసవిలో బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవాలంటే జీవనశైలి మార్పులతో పాటు షుగర్ లెవెల్స్‌ను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తుండాలని నిపుణులు సూచిస్తున్నారు. మధుమేహ బాధితులు వేసవిలో అధికంగా నీరు తాగుతూ డీహైడ్రేషన్ బారినపడకుండా చూసుకోవాలి.

తగినంత నీరు తీసుకుంటే అధిక షుగర్‌ను శరీరం యూరిన్ ద్వారా బయటకు పంపడంతో సరైన బ్లడ్ షుగర్ లెవెల్స్ ఉండే వెసులుబాటు కలుగుతుంది. ఇక పండ్లు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్స్ వంటి గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే ఆహార పదార్ధాలను తీసుకోవాలి.

ఇవి నిదానంగా జీర్ణమవుతూ బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను క్రమబద్ధీకరిస్తాయి. కార్బోహైడ్రేట్లను అధికంగా తీసుకోకుండా మానిటర్ చేస్తుండటం కీలకం. బ్లడ్ షుగర్ లెవెల్స్ అమాంతం పెరగకుండానే తగినంత శక్తిని అందించే తృణ ధాన్యాలు, బీన్స్ వంటి ఆహార పదార్ధాలు తీసుకోవాలి. ఇక సమ్మర్‌లో బ్లడ్ షుగర్ లెవెల్స్ కోసం ఈ టిప్స్ పాటించాలి..

# ఐరన్, క్యాల్షియం విడిగా..



శరీరం సజావుగా పనిచేయటానికి ఐరన్, క్యాల్షియం రెండూ తప్పనిసరి. హిమోగ్లోబిన్ తయారీలో ఐరన్, ఎముకలు బలంగా ఉండటానికి క్యాల్షియం తోడ్పడతాయి. అందుకే గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు, నెలసరి నిలిచిన మహిళలకు డాక్టర్లు వీటి మాత్రలు, సిరప్‌లు సూచిస్తుంటారు. అయితే చాలామంది ఈ రెండింటినీ ఒకేసారి తీసుకుంటుంటారు. ఇది తప్పు. క్యాల్షియం, ఐరన్ రెండింటికీ దగ్గరి సంబంధముంది. ఇవి ఒకదాంతో మరోటి అతుక్కొని, ఒకే గ్రాహకాల వద్ద పోటీ పడతాయి. శరీరం ఐరన్‌ను గ్రహించుకోకుండా క్యాల్షియం తీవ్రంగా అడ్డుపడుతుంది. కాబట్టి క్యాల్షియం మాత్రలను.. క్యాల్షియంతో కూడిన పాలు, పెరుగు, మజ్జిగ, పాలకూర వంటి పదార్ధాలను ఐరన్‌తో కలిపి తీసుకోకుండా ఉండటం మంచిది. కనీసం రెండు గంటల ఎడం ఉండేలా చూసుకోవాలి. ఐరన్ పరగడుపున బాగా ఒంట పడుతుంది కాబట్టి భోజనానికి ముందు తీసుకుంటే మంచిది. క్యాల్షియాన్ని భోజనంతో పాటు తీసుకోవచ్చు. తింటున్నప్పుడు విడుదలయ్యే జీర్ణాశయ ఆమ్లం దీన్ని శరీరం మరింత బాగా సంగ్రహించుకునేలా చేస్తుంది.

# రోజూ సోంపును ఇలా తీసుకుంటే మధుమేహం సులువుగా అదుపులోకి..!



మధుమేహం, అధిక రక్తపోటు సమస్యలు ఈ మధ్య కాలంలో బాగా పెరిగిపోయాయి. ఒకప్పుడు వయసు పైబడిన వారికి మాత్రమే దీర్ఘకాలిక వ్యాధులు వచ్చేవి. కానీ ఇప్పుడు వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారికి మధుమేహం, బీపీ సమస్యలు వస్తున్నాయి. పది మందిలో నలుగురికి మధుమేహం వస్తోంది. ఈ మధుమేహం ఎక్కువైతే ప్రాణాంతకంగా మారుతుంది. మన శరీరంలోని అవయవాలను ఒక్కొక్కటిగా దెబ్బతీసి చివరకు ప్రాణాలను హరిస్తుంది.

అయితే ఒకసారి షుగర్ వచ్చిందంటే ఇక తగ్గించుకోవడం చాలా కష్టమని అనుకుంటారు. కానీ అది తప్పు. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆహార నియమాలు పాటిస్తే పూర్తిగా తగ్గించులేకోయినా అదుపులో మాత్రం ఉంచుకోవచ్చు. మధుమేహాన్ని సోంపు బాగా కంట్రోల్ చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి సోంపును ఎలా తీసుకోవాలో చూద్దాం..

సోంపు నీళ్లు

సోంపు వాటర్‌తో డయాబెటిక్‌ను అదుపులో పెట్టుకోవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో పెట్టడానికి క్రమం తప్పకుండా సోంపు వాటర్ తాగాలి. ఒక టేబుల్ స్పూన్ సోంపును ఒక గ్లాస్ నీటిలో కలుపుకుని తీసుకోవాలి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు సోంపు వాటర్ రెడీ చేసి పెట్టుకుని, ఉదయాన్నే పరిగడుపున తాగాలి. నీళ్లలో నానిన సోంపును కూడా నమిలి మింగేయాలి. ఇలా నిత్యం చేస్తే కచ్చితంగా షుగర్ కంట్రోల్ అవుతుంది.

సోంపు టీ

సోంపును నీటిలో కలిపి తాగడం ఇష్టంలేని వాళ్లు దాన్ని టీ రూపంలో కూడా తీసుకోవచ్చు. ఒక గ్లాస్ నీటిని వేడిచేసి అందులో ఒక చెంచా సోంపు వేయాలి. అనంతరం దాన్ని ఫిల్టర్ చేసుకుని వేడివేడిగా ఉన్నప్పుడే తాగేయాలి. రోజు ఇలా చేస్తే మధుమేహం అదుపులోకి రావడం ఖాయం.

సోంపును నేరుగా తినడం

చాలా మందికి సోంపు తినడం అలవాటే. షుగర్ ఉన్న వాళ్లు సోంపు తింటే త్వరగా అదుపులోకి వస్తుంది. రోజులో నాలుగు సార్లు ఏదైనా తిన్న తర్వాత సోంపును నమిలి మింగాలి. ఇలా తరచూ చేస్తే కచ్చితంగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దాంతో పాటే రక్తంలో షుగర్ స్థాయిలు కూడా కంట్రోల్ అవుతాయి.

# శిశువు మెదడుకు తల్లిపాల బలం



బిడ్డకు తల్లిపాలు ఎంతో మేలు చేస్తాయి. ఆరు నెలలు వచ్చేవరకు శిశువుకు తల్లిపాలు తప్ప మరోటి ఇవ్వాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతుంటారు కూడా. వీటి గొప్పతనం గురించి మరో సంగతి బయటపడింది. చనుబాలలోని మేయో-ఇనాసిటోల్ అనే చక్కెర శిశువుల మెదడు ఎదుగుదలకు గణనీయంగా తోడ్పడుతున్నట్టు టఫ్ట్స్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గుర్తించారు. పుట్టినప్పటి నుంచీ మెదడులో అనుసంధానాలు ఏర్పడుతూ, మెరుగవుతూ వస్తుంటాయి. ఇందుకు జన్యు, పర్యావరణ పరమైన అంశాలతో పాటు జీవితంలో ఎదురయ్యే అనుభవాలూ దారి చూపుతుంటాయి. సూక్ష్మ పోషకాల పాత్రా తక్కువేమీ కాదు. ముఖ్యంగా శిశువుల్లో చనుబాలు ముఖ్యభూమిక పోషిస్తాయి. శిశువుల వివిధ దశల్లో మెదడు ఎదుగుదలకు అనుగుణంగా చనుబాలలోని పోషకాల మోతాదులు మారిపోతుండటం ఆశ్చర్యకరం. తొలినెలల్లో తల్లిపాలలో మేయో-ఇనాసిటోల్ పెద్దమొత్తంలో ఉంటున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ సమయంలోనే శిశువుల మెదడులో నాడీ అనుసంధానాలు (సినాప్సెస్) చాలా వేగంగా ఏర్పడుతుంటాయి కూడా. నాడుల మధ్య ఈ అనుసంధానాల పరిమాణం, సంఖ్య పెరగటానికి మేయో-ఇనాసిటోల్ తోడ్పడుతున్నట్టు తేలింది. రక్తంలోని హానికారకాలు మెదడులోకి చేరకుండా అడ్డుకునే బ్యారియర్ బిడ్డ పుట్టిన తొలినాళ్లలో అంత సమర్థంగా పనిచేయదు. అందువల్ల ఆహారానికి శిశువు మెదడు చాలా ఎక్కువగా స్పందిస్తుండొచ్చని భావిస్తున్నారు. మెదడు సంపూర్ణ ఆరోగ్యానికి ఏయే దశల్లో ఎంత మేయో-ఇనాసిటోల్ అవసరమనేది తేలలేదు గానీ మొత్తానికిది మంచి ఫలితం చూపిస్తుండటం గమనార్హం.

# పర్పుల్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం మీ సొంతం



పర్పుల్ కలర్ మీకు ఇష్టమైతే మీ ప్లేట్‌లోనూ అది ఉండేలా చూసుకునే సమయం వచ్చేసింది. సహజంగా పర్పుల్ రంగులో ఉండే పండ్లు, కూరగాయల్లో చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. పర్పుల్ వర్ణంలో ఉండే ఆహర పదార్ధాల్లో మొక్కల ఆధారిత యాంటీఆక్సిడెంట్స్ పాలీపెనాల్స్ అధికంగా ఉంటాయని జర్నల్ ఆప్ న్యూట్రిషన్ అండ్ మెటబాలిజంలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది.

పాలీపెనాల్స్ చర్మ క్యాన్సర్ ముప్పును తగ్గించడమే కాకుండా చర్మం కాంతులీనేలా చేస్తాయి. ఇక ద్రాక్ష, కిస్‌మిస్‌లు అధికంగా తీసుకోవడం ద్వారా చర్మాన్ని అల్ట్రావయలెట్ రేడియేషన్‌కు గురికాకుండా నిలువరిస్తాయని పలు అధ్యయనాలు వెల్లడించాయి. ఇక బీట్రూట్ జ్యూస్ తరచూ తీసుకోవడం ద్వారా ఇన్‌ఫ్లమేషన్ తగ్గడంతో పాటు శరీరంలో రక్త సరఫరా మెరుగవుతుందని ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని వెబ్ఎండీ తెలిపింది.

ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కణాలను కాపాడటంలో బీట్రూట్ కీలకంగా పనిచేస్తుందని జర్నల్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీసి క్యాన్సర్ సహా చర్మ వ్యాధులకు దారితీస్తుంది. ఇంకా చర్మ సంరక్షణకు, నునుపైన చర్మం కోసం ప్యాషన్ ఫ్రూట్, పర్పుల్ క్యాబేజ్, వంకాయలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని పరిశోధకలు సూచిస్తున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy